కొప్పరపు సోదరకవుల చరిత్ర



...శర్మ   వేంకటరమణశర్మ


...ప్రకాశకులు

... వేంకట జానకిరామశర్మ

...పాడు - తెనాలి తాలూకా.

ప్రమాదీచ సంవత్సరాది 4-4-1973

739



PJSA 115B126

దరకవుల చరిత్ర

PRESENTED BY
ABBURIS

రచయిత

పరిశోధనాపరమేశ్వర, విద్యారత్న

సిడదవోలు వేంకటరావు M. A

ప్రకాశకులు

ముక్కల వేంకట జానకీరామశర్మ

పెనుగుదురుపాడు - తెనాలి తాలూకా.

ప్రథమ ముద్రణము
1000 ప్రతులు.

వెల : 4-00

ప్రాప్తిస్థానము :

1. సిడదవోలు వేంకటరావు
లక్ష్మీకాంతనిలయము
2-2-1137/5 న్యూనల్లకుంట
హైదరాబాదు-44

2. మేనేజరు స్వధర్మప్రకాశిని
2-2-1136/1 న్యూనల్లకుంట
హైదరాబాదు-44

3. వెంకట్రామా అండ్ కో అన్నిబ్రాంచీలు

4. కుంటముక్కల వేంకటజానకీరామశర్మ
పెనుగుదురుపాడు (పోస్టు)
తెనాలి తా|| గుంటూరు జిల్లా

ముద్రణ :
జూపిటర్ ప్రింటింగ్ ప్రెస్
7వ లైను, అరండల్ పేట,
గుంటూరు-2.
ఫోన్ : 21907

Acc. No. 815
Acc. No. 739

ఈనాడు సాహిత్య ప్రపంచమున విస్మృతములైన కొప్పరపు సోదరకవుల కృతులను కాలగర్భము నుండి వెలికి దీసి ప్రకాశింప జేసిన కీర్తి శ్రీ కుటుముక్కుల వేంకట జానకీరామశర్మ గారిది. శర్మగారు క్రీ శ. 1908 లో వడ్లమూడిలో కొప్పరపు సోదరకవు లవధానము చేసి నపుడు వృచ్ఛకులుగా నున్నవారిలో నొకరు సోదరకవులు గతించిన వెనుక శ్రీ జానకీరామశర్మ గారప్పటికి డెబ్బ దేండ్ల వృద్ధులైనను, నేత్రానరోధము కలిగినను దానిని లెక్కసేయక, తమకు లభించిన యవధానములను పద్య ములను సేకరించి,

"కొప్పరపు సోదరకవుల శతావధానములు"

అనుపేర ప్రథమ ద్వితీయ భాగములుగా 1963లో పునర్ముద్రణ మొనరించి, ప్రకటించి నవ్యసాహిత్యమున, ఆశుకవితావధాన చరిత్ర కెంతయో దోహదము గావించి నారు. కొప్పరపు సోదరకవుల యెడ శ్రీ జానకీరామశర్మ గారికి గల భక్తి ప్రపత్తులు వర్ణనాతీతములైనవి.

కొప్పరపు సోదర కవుల శాశ్వత చిహ్నముగా 1965 డిసెంబరు 30 తేదిని, ఒక ట్రస్టు నేర్పాటుచేసి, ఒక నిధిని సేకరించి, తెనాలి సంస్కృత కళాశాలలో ప్రథమ గణ్యుడైన వానికి సోదరకవుల పేర ప్రతి సంవత్సరము నిచ్చు నేర్పాటు చేసిరి. అది నేటికిని జరుగుచునేయున్నది.

కొప్పరపుసోదర కవుల చరిత్ర సర్వాంధ్రలోకమున వ్యాప్తమై, ఆధునికాంధ్ర సాహిత్య జగత్తులో వారి స్థానము నిరూపితమై అశుకవి చక్రవర్తుల యశస్సా చంద్రార్కము వెలయవలెనన్న (శ్రీ కుంటముక్కలవారి ఆకాంక్ష సఫలమగుగాక !

సంస్కృతాంధ్ర భాగవతములను తులనాత్మకముగా నిశితపరిశీలన చేసిన విద్వత్తములు గురుభాగవతాది బహు గ్రంథరచయితలు, విద్వన్మహా కవీంద్రులునగు (శ్రీ మిన్ని కంటి గురునాథశర్మ గారీ చరిత్రను సావధానముగా నవలోకించి సవరణలుచేసి అనేక నూతనాంశములను వ్రాసి నాకు దెలిపినందులకు వారికి నా మనఃపూర్వక కృతజ్ఞతల నిందు మూలముగా దెలుపు కొనుచున్నాను.

(శ్రీ వేంకట జానకీరామశర్మగారి వలెనే, ఇచ్చట నిదొూగి మహాజనసభా సమావేశకర్తలు (శ్రీ బోడపాటి సీతారామాంజనేయులుగారు కొప్పరపు సోదర కవుల

యందమంకిత భక్తి భావములు గలవారు. వారును నీవిష
యమై తదేకతానులై పనిచేయుచున్నారు - వారిపరిశ్రమ
ఫలవంతమగుగాత !

ప్రస్తుతము లభ్యమైన సాధన సంపత్తితో దీనిని
వ్రాసితిని. కొత్త విషయములు తెలిసిన తోడనే-సోదర
కవుల రచనలను గూర్చి మున్ముందు, విపుల సమీక్ష
వ్రాకటింపనున్నాను.

ఈ గ్రంథమూలమున అద్యతనాంధ్ర సాహితీ
చరిత్రలో కొప్పరపు సోదరకవుల అగ్రస్థానము నిరూ
పితమైన యెడల నావరిశ్రమ సార్థకమగునని విన్నవించు
చున్నాను.

ఇట్లు
నిడదవోలు వేంకటరావు.

2-2-1187/5.
లక్ష్మీకాంతనిలయము,
కొత్తపల్లకుంట,
హైదరాబాదు - 44
15-8-1972
భారత స్వాతంత్ర్య రజతోత్సవ దినము.

ఒకటి రెండుమాటలు

గంటకు నూఱు పద్యములు గట్టిగఁ జెప్పగఁ జాలినట్టి వా
రుంటకె యబ్బురంబు పడుచుంటిమి యద్దిర ! యాశుధారగా
గంటకు నాల్గువందలను గ్రాలఁగఁ జెప్పుచు మెప్పొఁబొందు మీ
వంటి కవీంద్రచంద్రములఁ బ్రస్తుతి సేయఁగ నెవ్వఁడోపెడిన్.

కొప్పరపు సోదరకవులను గూర్చినేటి యువక విమర్శక లోకమునకున్న జ్ఞానము కేవలము శ్రావణమే. చాక్షుషము కాదు. ఈ యాశుకవీంద్ర సింహములను గూర్చి తెలిసినది తక్కువైనను, వారిని తక్కువచేసి మాటలాడుటలో మాత్రము నేటి వారు తక్కువకాదు. ఈ సోదరకవులు ఆగర్భ విద్వాంసులు. సమకాలిక ప్రముఖ పండితులందఱి చేతను ప్రశంసలందుకొన్న వారు ఈ యాశుకవి చక్రవర్తులు. విశదల శతావధానానంతరము వీరిపై పాటిబండ సూర్యనారాయణరావుగారు జెప్పిన పద్యమును జూడుఁడు.

ఒజ్జల కడ నెన్నియో మొట్టికాయలు
తిని నేర్చినట్టి విద్దెయును గాదు
గ్రహణశక్తి యొకింత గల్గిన లేకున్న
శాస్త్రముల్ పిడివేయు సరణిగాదు
పెరవధానులై పిట్టపీఁగుటకునై
పరుని సాయము గోరు పటిమగాదు

అబ్బబ్బ ? తొడుగీడ్చినట్లు జెప్పఁగఁ దోఁచు
నాశు కవిత్వ మియ్యదియుఁగాదు.

భళిభళీ! యౌర! దైవాంశ వలన వీసు
పుట్టినప్పుడె కవులౌచు బుధులు నగుచు
వఱలి నారన్య మెంచుట వట్టి వెఱ్ఱి
ధర ననన్య ధీ జవ్వలు కొప్పరపుఁ గవ్వలు.

శ్రీ వావిలికొలను సుబ్బారావు, దేవరాజ సుధీమణి, వేదము వేంకటరాయశాస్త్రి, వేటూరి ప్రభాకరశాస్త్రి, జయంతి రామయ్య పంతులు, చెన్నాప్రెగ్గడ భానుమూర్తి, శతఘంటము వేంకటరంగ శాస్త్రి మొదలగు పండితులందఱు ఈసోదర కవుల ఆశుకవితా సరస్వతికి నారతు లెత్తినట్టివారే. పరవశము చెంది వారి ఆశుకవితను బద్యములతోఁ బ్రశంసించి నట్టివారే. ఈ పండితుల పరీక్షా శక్తిని శంకించు అధికారము ఈజన్మమున మనము సాధింపలేము గదా!

కొప్పరపు సోదర కవులతోఁ బ్రత్యక్ష పరిచయమున్న పండితులు నేటికిని కొందఱు కలరు. వారు ముడివిచే వరుగులై యిల్లే ఎల్లలోకముగాఁ గాలక్షేపము చేయుచున్నారు. అట్టి వారిలో శ్రీ వల్లెపూర్ణ ప్రజ్ఞాచార్యులుగారు, శ్రీ మిన్నికంటి గురునాథ శర్మగారుఁ, శ్రీ కుఁటముక్కల వేంకట జానకీ రామ శర్మగారు మొదలగువారు గుంటూరు ప్రాంతీయులలోఁ బ్రముఖులు. వీరికడ సోదర కవుల ప్రసక్తి తెచ్చితిమా, ఇఁక వీరు

ఆనందోత్సాహములతో జేయు ప్రశంసల కవధియే యుండదు. వీరందఱు "కవిత పుట్టిల్లు సోదర కవుల యిల్లు" అని అన్నవారే.

నేటి వారికి ఈ సోదర కవులను గూర్చి తెలిసికొనవలె నన్న వీరితో వివాద పడిన తిరుపతి వేంకట కవులు వ్రాసిన గుంటూరు సీమ గ్రంథమే ముఖ్యాధారమగు చున్నది. గుంటూరుసీమ స్వపక్ష స్థాపనకై వ్రాయఁబడిన గ్రంథము. ఎదుటి వారి గుణగణములను లెక్కగట్టుటకు ఈ గ్రంథ ముపయోగిం పదుగదా! గ్రంథ కర్తకు సంయమనము, పరగుణ గ్రహణము, సత్యనిష్ఠ యున్నచో ఆగ్రంథము పనికివచ్చును. చెళ్లపిళ్ల వేంకటశాస్త్రి గారిలో ఈ లక్షణములు శూన్యములు. వేంకట శాస్త్రిగారు ఎవఁటివారి గొప్పను గ్రహింపలేని దుర్బలులు. వేంకట శాస్త్రిగారికి ఎవఁటివారి గొప్పను జూడలేని వ్యాధి మానసికముగా మాత్రమేకాదు; శారీరకముగాఁ గూడ నంటియే యుని వారి నేత్రవ్యాధి బాల్యమునుండి బహిరంగము చేయు చుండెడిది. ఈ కారణము చేతనే వారి కవితా సరస్వతి సమకాలిక పండితులపై స్పర్ధవహించి వక్రభాష్యముల కలవాటువడి వివాదములతో కాలవ్యయము చేసినది. ఈ లోపమే గురువులగు శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారిని ఎదిరించుటకైనను సిగ్గువడ నీయలేదు. శిష్యులగు వేంకట రామకృష్ణ కవులతోఁ గలహమునకుఁ బ్రేరేపించినది. రాజాస్థానములందున్న విద్వాంసులతో అకారణ వైరములకుఁ బురికొల్పినది. ఏతోటి దగ్గఱి ఆతోటి పాట పాడించినది.

1911 లోఁ బ్రకటింపఁ బడిన రామేశ్వరీయమను గ్రంథములో వేంకటశాస్త్రి గారెట్లు ఆక్షేపింపఁ బడిరో చూడుఁడు.

నిరతము జీవనంబు పరనింద సుమీ! యది యేమొ! తాను సత్పురుషుఁడె యైనచో నొకరితో మఱి యిద్దరి తోడఁగాదు తా నరగిన చోటనెల్లఁ గలహంబులె సజ్జన పాళి తోడ; నో రరయఁగ మంచిదైన జగమంతయు నప్పుడె మంచిదై చనున్.

తిరుపతి వేంకట కవుల గురువును ఖండించుచు వ్రాసిన గ్రంథము జయంతి. శిష్యులను నిందించుచు వ్రాసిన గ్రంథము గీగతము ఈ రెండును బరస్పర విరుద్ధ సారాంశ బోధకములగు వివాద గ్రంథములు. గురువు నైనను ఎదురింప వచ్చునని తెల్పు నది జయంతి. గురునింద కలలోఁ గూడఁ జేయరాదని మంద లించునది గీగతము. ఒకదాని కొకటి ఖండన గ్రంథము. ఈ రెండిటిలో నేది ప్రమాణముగా గ్రహింప వలెను.

అంతదాఁక ఎందులకు? తిరుపతి వేంకటేశ్వరుల కీర్తిలో సగభాగస్వామియైన తిరుపతిశాస్త్రి గారిని కూడ వేంకటశాస్త్రి గారు పొగడుచున్నట్లే వ్రాయుచు అక్కడక్కడ తక్కువచేసి వ్రాసిన సందర్భములు లేకపోలేదు.

ఈ వాక్యముల వలనఁ దిరుపతివేంకట కవులపై నాకు గౌరవము లేదని పాఠకులు భ్రమ చెందెదరేమొ. కవిత్వాంశ మును బట్టి నాకు వారు పరమ పూజ్యులు. ప్రతిభా పాండిత్య

ములతో౯ బెనవేసికొనిన వారి సాహిత్యజీవిత చరిత్రను "తిరుప
వేంకటేశుము" అను పేరుతో ఒక నాటకమును వ్రాసినాను.

తిరుపతి వేంకటకవులు అవధాన సరస్వతిని వీనులపై
నెక్కించి ఊరేగించిన మహనీయులే. రాజాస్థానములను శారదా
పీఠములుగా మలచిన కవితోపాసకులే. కాని వారి ప్రతిభకుఁ
దగిన పరగుణకీర్తనము లేదు. ఇది నిందకాదు. వారి జీవిత
ఘట్టములనుండి ఉబుకు సాక్ష్యములే దీనికిఁ బ్రమాణములు.

ఈ లోపమే కొప్పరపు సోదరకవులతోఁ గూడ వివాదము
కొని తెచ్చి పెట్టినది. కొప్పరపుఁ గవులకున్న ఆశుధార తిరుపతి
వేంకట కవులకు లేదు. తిరుపతి వేంకటకవులకే కాదు; పూర్వ
కవులలోఁ గూడ వీరి ఆశుకవితాశక్తి ఎవరికీ లేదన్న వాక్కునకు
అసత్యదోషము పట్టదు. గంటకు నాల్గువందల పద్యములను
జెప్ప గలుశక్తి పూర్వకవులలో మాత్ర మెవరి కున్నది ?

వీరి ఆశువునకుఁ బండితలోకము ప్రాణమిల్లినది. ఇదే
తిరుపతి వేంకటకవులకు మాత్సర్య కారణమైనది. ఈ బలహీన
తను గమనించి ఎవడో ఒక తుంటరి తిరుపతి వేంకటకవుల హృద
యములలో విషబీజము నాటినాఁడు. ఆబీజమే మహావృక్ష
మైనది. ఈ వివాద వృక్షము శాఖోపజీవులైన స్వార్థపరుల
దోహద క్రియలతో శాఖోపశాఖలై విషవాయు ప్రసారములు
కావిం చినది.

నాలుగైదు సందర్భములలో ఈ సోదరకవులతో సమానముగా బద్యములను జెప్పలేమను భయము తిరుపతి వేంకట కవులకుఁ గల్గినది. ప్రధానముగా గుంటూరులో వీరాస్వామయ్య గారి గృహమునందు, కంపెనీ హాలునందు, కాకినాడ యందు ఈ విషయు వరిస్థితి తిరుపతి వేంకట కవులకుఁ దటస్థించినది. కొంపెసాకులతో ఎదుట నిలువలేక తప్పించుకొనిరి. ఈ విషయమును ఆనాఁటి పత్రికలన్నియు వెల్లడించినవి. చాటుగా వీరి ఆశువును నీరసాశువని నిందించిరి. తప్పుల తడకల కవిత్వమని ప్రచారము చేసి తృప్తి చెందిరి. దీనికిఁ గొవ్వరపుఁ గవులు చెప్పిన ఈ సమాధానమును జూడుఁడు.

తమకు సాధ్యముగాని యద్దాని నొడలు
ఖండనము సేయు నెందును గలదు గాదె.

కొవ్వరపుఁ గవులకున్న ఆశుధార తిరుపతి వేంకటకవులకు లేక పోవచ్చును. దానికేమి ముఖేముఖే సరస్వతీ. తిరుపతి వేంకట కవులు గూడ రసదేవతకు జ్ఞాతులే. ఎవడో ఒక కలహాప్రియుని కారణముచే సోదరకవులు, తిరుపతి వేంకటకవులు వివాదపడి అవనిందల పాలయినారు. ఏకఃపాపాని కురుతే ఫలం భుంక్తే మహాజనాఃi

ఇక ఈ గ్రంథమును ప్రాసినవారు విద్యారత్న బ్రహ్మశ్రీ నిడుదవోలు వేంకటరావుగారు. వీరికి సాహిత్య పరిశ్రమ నిత్యానుష్ఠానము. సాహిత్య విమర్శ జీవనౌషధము,

వీరిపీఠికలు పీఠికలుగావు. బహుళ పరిశోధనా శ్రమలిత సాహిత్య విషయ సర్వస్వ పేటికలు. ఇట్టి పీఠికా ప్రబంధకర్త ఏ కారణము చేతనో కొప్పరపు గవులనుగూర్చి సంగ్రహముగా వ్రాసినాడు. మఱియొక గ్రంథమును విపులముగా వ్రాసి ప్రకటింతునని మనకు ఆశపెట్టుచున్నారు. మనకా యదృష్టము త్వరలో గల్గుగాక.

ఇక ఈగ్రంథ ప్రకటనకర్త పూజ్యశ్రీ కుంటముక్కల వేంకట జానకీ రామశర్మగారు. వీరు జ్ఞానవృద్ధులు, వయోవృద్ధులు. కొప్పరపు గవులను బ్రత్యక్షముగా దర్శించిన మహనీయులు. వారి యవధానములందుఁ బృచ్ఛకుఁడుగానున్న అదృష్టవంతుఁడు.

ఇదివఱకే వీరు వ్యయప్రయాసలకోర్చి కొప్పరపు గవ్రుల శతావధానములను అచ్చొత్తించినారు. ఈ గ్రంథ ప్రకటనము నకై వీరు ఆయా గ్రామముల కేగి విరాళములు సేకరించిన సాహిత్యారాధకులు. నిస్స్వార్థమైన ఈ కృషిలో దిరుగుచు 8-9-1972 తేదీన గుంటూరు బ్రాడీపేట రోడ్డుమీద రిక్షా క్రిందపడి నడువలేని స్థితిలో మంచమందుండియే వారీ కృషిని సాగించి, గ్రంథ ప్రకటన ప్రయత్నములో సఫలీకృత మనోరథులైనారు. ఇట్టి అభిమాని కవికి ఒక్కడున్నఁ జాలును.

గుంటూరు
30-1-'73.

గుండవరపు లక్ష్మీనారాయణ M. A.

కొప్పరపు సోదర కవుల చరిత్ర

ప్ర వే శి క

అద్యత నాంధ్ర వాఙ్మయ జగత్తున - తమయత్యద్భుతా శుకవితా ప్రదర్శనలచే యావదాంధ్ర దేశము నుల్లూత లూగించి, తమ కాలమునందలి విద్వన్మహాకవి మండలిచే నేక గ్రీవముగా నాశుకవితా సామ్రాజ్య పట్టాభిషిక్తులని పొగడ్తగన్న కొప్పరపు సోదర కవులనుగూర్చి యింతవఱకు, నేవాఙ్మయ చరిత్రలోగాని కవులచరిత్రలోగాని, సర్వస్వములలోగాని కానరాదు.

విఖ్యాత శతావధానులైన, తిరుపతి వేంకట కవుల 'గుంటూరుసీమ' మూలమున, కొప్పరపువారినిగూర్చి సూచనగా మాత్రమే అనగా, కొప్పరపు సోదరకవులనువారు, తిరుపతి వేంకట కవుల సమకాలికులలో నొకరని మాత్రమే, ఆంధ్రలోకము గ్రహించినది. ఆ గ్రంథమువలన, తిరుపతి వేంకట కవులకు ప్రతిద్వంద్వులైన, కొప్పరపు సోదర కవుల యఖండ ప్రతిభా విశేషములు పూర్తిగా మఱుగు పడినవి. అంతేకాదు. కొప్పరపు సోదర కవులు కేవల మాశు కవులుగా మాత్రమే పేరు వహించిరనియు, వారికి శతావధాన ప్రక్రియ యున నేమో తెలియుదనియు నొక యపోహాను సాహిత్య ప్రపంచమున నా గ్రంథము వ్యాప్తి చేసినది.

ఈ నాడు కొప్పరపు వారినిగూర్చి, వారి అశుకవిత్వావధానములను గూర్చి తెలుపు గ్రంథములు వెలువడిసవి. వాని మూలమున కొప్పరపు సోదరకవులు.

"అశుకవి చక్రవర్తులేకాదు - శతావధాన చక్రవర్తులు" అనియు, నవ్యాంధ్ర సాహిత్య చరిత్రలో శతావధాన సహితమగు అశుకవితా శాఖలో వారిది అగ్రస్థానమనియు నిర్ణీతమైనది.[1] ఈసందర్భమున చెప్పదగిన దింకొకవిశేషముకలదు అది

శతావధాన వాఙ్మయ చరిత్ర

తెలుగు సాహిత్యమున, ఉదాహరణములు. అవధానములు నను రెండును విశిష్ట సాహిత్య ప్రక్రియలు - ఇవి సంస్కృతము నందేగాక దాక్షిణాత్య భాషలైన, తమిళ, కన్నడ, మళయాళ, మహారాష్ట్రాది భాషలలో లేనేలేవు- అందు ఉదాహరణములనుగూర్చి నేను ప్రత్యేకముగా పరిశ్రమ చేసి, ఆశాఖ నాథునిక వాఙ్మయమున పునరుద్ధరించితిని[2] కాని అవధాన వాఙ్మయము - అష్టావధాన శతావధానములను గూర్చి పరిశ్రమ ప్రారంభము కాలేదు. ఎవ్వరు నింతవఱకు చేయలేదు.

శతావధాన ప్రక్రియ తెలుగున. క్రీ. శ. 1250 ప్రాంతము నుండి యున్నట్లు జక్కన (క్రీ. శ. 1400) విక్రమార్క చరిత్ర

---

1 వీనినిగూర్చి అయిదవ ప్రకరణ ప్రారంభము చూడుడు.

2. నేను ఉదాహరణ వాఙ్మయ చరిత్ర ప్రకటించిన నాటినుండి కవులు ఉదాహరణ ప్రక్రియ చేపట్టి యుదాహరణములు రచించిరి.

నుండి తెలియుచున్నది. ఆ వెనుక చరిగొండ ధర్మన్న, రామ రాజ భూషణుడు చింతలపల్లి వీరరాఘవకవి మొదలగు వారీ అవధాన విద్యను ప్రచారములోనికి దెచ్చిరి – వీరితోబాటు రంగాజమ్మ మధురవాణి అను శతావధాన కవయిత్రులుండుట విశేషము[1] – ఆధునిక యుగమున, పరవస్తు రంగాచార్యులు, శిష్టు కృష్ణమూర్తిశాస్త్రి, అభినవ పండితరాయ మాడ భూషి వేంకటాచార్యులు[2] మున్నగు వారు కలరు.

నవీన కాలమున తిరుపతి వేంకట కవులు ప్రఖ్యాత శతావధానులుగా పేరెక్కిరి. కాని వారి యవధానములు లభ్యముగాక పోవుటచేత, శతావధానమున వారి సామర్థ్యమెట్టిదో మనకు వ్యక్తముగాదు.[3] వీరుగాక, వేంకట రామకృష్ణ కవులు, గాడేపల్లి వీరరాఘవశాస్త్రి, తాడేపల్లి వేంకటప్పయ్యశాస్త్రి, వేలూరి శివరామశాస్త్రి[4] మొదలగు శతావధాన కవులు గలరు. వీరందఱికన్న మిన్నగ శతావధాన వాఙ్మయ చరిత్రకు తోడ్పడినవి–

---

1. చూడుడు నా దక్షిణ దేశీ యాంధ్ర వాఙ్మయము – మదరాసు విశ్వవిద్యాలయ ప్రకటితము.

2. వీరి క్రీ. శ. 1872 లో చేసిన శతావధానమును నేను ప్రకటించి యున్నాను.

3. తిరుపతి వేంకట కవులకుగాని, తదుపరి వారి గ్రంథ ప్రకటన కర్తలకుగాని లభింపని వారి మొదటి శతావధానమును (కాకినాడలో) నేను విరోధికృత్తు సంవత్సరాది సంచికలో ప్రకటించితిని.

4. శివరామ శాస్త్రిగారి గుంటూరి కాలేజీ శతావధానము మున్నగునవి పునర్ముద్రణ కావలెను.

మొదటి ప్రకరణము

కొప్పరపు సోదర కవుల - శతావధానములు

కొప్పరపు కవుల శతావధానములతో, ఆంధ్ర భాషా సాహిత్యమున అవధానప్రక్రియ పరిణతి చెందినది - అట్టి కొప్పరపువారి చరిత్ర నిక చదువుడు - అవకాశము ననుసరించి శతావధాన వాఙ్మయ చరిత్రను ఆంధ్రలోకమున కందింతును.

వంశము - జననము

కొప్పరపు సోదరులు జన్మించిన వంశము కవి వంశము. కొప్పరపు వారిలో కొప్పరపు కామరాజకవి, జాంబవతీ పరిణయ మను మహాప్రబంధము నిర్మించిన మనీషి - కొప్పరపు వేంకట రత్నకవి, శాంభవీ శతక రామదండకాది బహుగ్రంథములు - రచించిన కవివర్యుడు - కొప్పరపు వారింటిలో బాలురు సైతము పద్యముల నవలీల నల్లగల శక్తి గలవారు. కవిత కొప్పరపు వారికి వెన్నతో బెట్టినవిద్య - అట్టి కొప్పరపు వంశమున జన్మించినవారే - మన కొప్పరపు సోదర కవులు - వీరి మూలమునసే ఆవంశమువారికి

"కవిత పుట్టిల్లుసోదర కవులయిల్లు"

అను నానుడి యాంధ్రదేశమున వ్యాప్తమైనది.

కొప్పరపువారు గుంటూరుజిల్లా నరసారావుపేట తాలూకా కొప్పరము గ్రామ వాస్తవ్యులు - ఆర్వేల నియోగి శాఖా బ్రాహ్మణులు - ఆపస్తంబసూత్రులు - కౌండిన్యస గోత్రులు.[1] వారిలో కొప్పరపు వేంకటరాయ సుబ్బమాంబా దంపతులకు నలువురు పుత్రులు జన్మించిరి.

---

1. తెలుగున పోతనాది మహాకవులందఱు నీ కౌండిన్య గోత్రీకులే

వారిలో ప్రథముడు వేంకట సుబ్బరాయకవి - జననము పార్థివ సంవత్సర కార్తిక శు ౬ గురువారము (12-11-1885)

ద్వితీయుడు - వేంకట రమణకవి - జననము సర్వజిత్సంవత్సర పుష్య బ ౧ శుక్రవారము (30-12-1887).

వీరిరువురు "కొప్పరపు సోదర కవులు" అని నవ్యాంధ్ర సాహితీ జగత్తులో ప్రఖ్యాతి గాంచినారు.

వీరి తరువాత నా దంపతులకు బుచ్చిరామకవి, లక్ష్మీ నారాయణ అను మఱి యిద్దరు పుత్రులును, మల్లమాంబ లక్ష్మీ నరసమ్మ అను యిరువురు పుత్రికలు గలిగిరి. వీరిలో బుచ్చిరామ కవిగారి జననము నందన సంవత్సర మార్గశిర బ ౬ సామ్యవారము (9-12-1892) వీరిని గూర్చి తరువాత తెలుపబడును.

విద్యాభ్యాసము

సోదర కవు లిర్వురును సహజ కవితా సంపన్నులయ్యును గురు శుశ్రూషచేత, సాహిత్య విద్య నార్జించినవారు. వీరు పంచకావ్యములను బ్రహ్మశ్రీయుత రామడుగు రామకృష్ణ శాస్త్రిగారి వద్ద నభ్యసించిరి. వీరు కావ్యములు చదివెడి దినములలో నొక సన్నివేశమును దెలిపిన బాల్యమునుండియు గల వారి ధారణాశక్తి విశదమగును.

వేంకట సుబ్బరాయ కవి గారికి తొమ్మిదవ యేడు వచ్చు నాటికే రఘువంశ మంద్రై దుసర్గలు కంఠస్థమైనవి. తండ్రి తనను సాహుకార్ల యొద్దకు వెంటబెట్టుకొని పోయినపుడు, ఆ సాహు

కార్ల్ను జూచి రఘువంశమందలి "యథాకాలప్రబోధినామ్" మున్నగు రాఘవుల ఆచార వ్యవహారములు వర్ణించు శ్లోక ములంజదివి, వానియర్థము వివరించి, మీరుకూడ నట్లుండ వలెను - అని చెప్పెడి వాడట - తొమ్మిదేండ్ల బాలు డిట్టి విద్యను ప్రదర్శింపగానే, వారెంతో ముచ్చటపడి, ఏదో బహు మానమిచ్చి పంపుచుండెడి వారట. చిన్న తనమునుండి వీరిట్లు తమ విద్య ప్రదర్శించి, గడించిన ధనముతో వీరికి నుపనయనము జరిగినది.

వీరికాంధ్రభాషా విద్యా గురువులు పోతరాజు రామకవి.

సోదర కవులను, తెలుగు కవనమున దిద్దితీర్చిన మహా నీయుడీ పోతరాజు రామకవి - రామకవి మహాకవియేగాక చతుష్షష్టి కళలలో, చాల కళలయం దాతితేటిన జగజ్జెట్టి. వీరినిగూర్చి యాంధ్రలోక మీవఱకెఱుగదు - వీరినిగూర్చి యీ తరువాత తెలుపు చున్నాను-1

---

1 పై యిరువురను తాము గుంటూరులో శతావధానమును చేసినపుడు ప్రథమముగా స్తుతించినారు.

"క. రామడుగు రామకృష్ణ సు
ధీ మణినిన్ సంస్మరింతు దేశి వర్యున్
శ్రీ మహితుఁ బోతరాట్కుల
రామకవిన్ దలఁతు సుగుణరత్నము ననఘున్"

గురుస్తవమైన వెనుకనే తము యిష్ట దేవతయైన దేవస్త వమును జేయుట, వీరి గురుభక్తిని దెలుపుచున్నది,

పోతరాజు రామకవి (1838-1918)

రామకవి గుంటూరుజిల్లా నర్సారావుపేట తాలూకా యేర్పూచారు గ్రామవాసులు - ఆర్వేల నియోగి బ్రాహ్మణులు ఆపస్తంబ సూత్రులు, శ్రీవత్సగోత్రులు. తండ్రి వరదరాజు, తల్లి పుల్లమాంబ. వీరు సంపన్న గృహస్థు లగుటచేత వీరు శిష్యులకు నన్నవస్త్రాదికము లొసగి విద్య నేర్పేడివారు- వీరి బోధనా శక్తి యత్యద్భుతము. అనేకమంది శిష్యులను సమర్థులనుగా చేసిన కులపతులు -

వీరి కవనము ద్రాక్షా పాకమున విద్వదాకర్షణీయమై యుండెడిది - వీరి నా కాలమున నల్లసాని పెద్దనతో పోల్చెడి వారని, పెద్దలవలన వినికిడి-

గ్రంథరచన

వీరు సంస్కృతమున దేవతా స్తోత్రములనేకములు రచించిరి. తెలుగున నీక్రింది గ్రంథములు గలవు.

1. కుచేలోపాఖ్యానము 2. సావిత్రీచరిత్రము 3. కాశీక్షేత్రాభి గమనము 4. రామేశ్వరయాత్రాభివర్ణనము 5. సుకవి తోదయము అను ప్రబంధములు.

6. వీరు గర్భ, బంధ, చిత్రకవితా విశారదులు. గర్భ బంధ చిత్రకవితానియమ బంధురపద్య ప్రబంధము - అనుకృతి రచించి యందుపై వానియంచు తమకుగల నైపుణ్యము ప్రదంచిరి.

శ త క ము లు

7. నీలకంఠ శతకము 8. నృకేసరీ శతకము 9. నిరోష్ఠ్య నృసింహా శతకము – శతకములలో నిరోష్ఠ్య రచన చేసిన కవులులేరు – పద్యకావ్యములలో నేగాక శతక రచనలోను నీ నియమము చూపవచ్చునని రచించిన శతకము.

10. నరసింహా దండకము –

బ హు క ళా ప్ర తి భ

వీరికెన్ని విద్యలయందు కళలయందు ప్రావీణ్యముండెడిదో చూడుడు.

1. అగ్ని స్తంభనము 2. అశ్మక్రియ 3. అష్టావధానము 4. ఆగమము 5. ఇతిహాసము 6. కవిత్వము 7. కావ్యము 8. కృషిక్రియ 9. చిత్రక్రియ 10. జల స్తంభనము 11. దారు క్రియ 12. దేశభాషాలిపిజ్ఞానము 13. లిపికర్మము 14. లోహ క్రియ 15. వాచకము 16. శకునము 17. సంగీతము 18. సాముద్రికము 19. సూదకర్మ 20. తాళపత్రలేఖనము.

వీరు ముత్యాలకోవ వంటి వ్రాతతో, తాళపత్రములపై భారత భాగవత రామాయణములు, మను వసు చరిత్రాది ప్రబంధములు లిఖించిరి.

ఇట్టి బహుముఖ కళావిశిష్టుడగు కవివర్యుని చరిత్ర మింత వఱకు వాఙ్మయ చరిత్రమున కెక్కలేదు. ఇట్టివారు కాలగర్భమున నెంతమంది యణగిపోయినారో! ఇట్టి కవుల జీవితములు సేకరింపవలసియున్నది.

రెండవ ప్రకరణము

మదరాసు సభలు - ఆశుకవిత్వావధానములు

ఇట్లు గురుముఖతః కవన విద్యయం దు తీర్ణులై సోదర కవు లిరువురు తమ యాశుకవితా విద్యను ప్రదర్శించుటకు ప్రారంభించిరి. వారి కపుడు 18, 16 సంవత్సరముల వయస్సు. ఆశుకవితతోపాటు, వారి మనోహరాకారము వర్చస్సు, మీన కట్టు, రాజఠీవి, ప్రసన్నత. సభ్యులందఱిని, నత్యంతము నాకర్షించెడివి.

మొదటి ఆశుకవిత్వసభ హైదరాబాదు సమీపమున "ఆలవాలలక్ష్మీరు"లో ఆదిరాజు తిరుమలరావుగారి భవనమున జరిగినది. సభకు పెక్కుమంది కవులు, పండితులు వచ్చిరి. ఆసభవారు, వీరి యాశుకవితనుమిక్కిలిగా నభినందింపగా తిరుమల రావుగారు "ముంగాలిబిరుదు అందె" నిచ్చి సత్కరించిరి.

రెండవది మణికొండ సంస్థానమున తాటిరెడ్డి గోపాలరెడ్డి గారు జరిపించిన మహాసభలో, తమ యాశుకవి త్వావధాన సామర్థ్యము ప్రకటించి, అఖిలకవిపండిత సమ్మతముగా "బాల సరస్వతి"అను బిరుదమును బడసిరి.

మూడవది, నెల్లూరు మహాసభ. కొప్పరపు సోదర కవులు నెల్లూరు వెళ్లినాటికి, అచ్చట సంస్కృతాంధ్ర హూణ భాషా ప్రవీణులు, సత్కవితాధురంధరులునై, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు పదవియందున్న శ్రీ జయంతి రామయ్య

పంతులు[1]గారుండిరి. నెల్లూరున వీరియాశుకవితకు మెచ్చి పండిత కవులందఱును నేకగ్రీవముగా వీరికి "ఆశుకవి సింహ" అను బిరుదము నిచ్చిరి. ఆ సమయమున శ్రీరామయ్య పంతులుగారీ క్రింది విధమున పద్యరూపమున ప్రశంసించిరి.

ఈ. పంచశరున్ విరాళి గొలుపంగల చేడెలవాడి చూడ్కులన్
కొంచెము విచ్చు జాజిపువుగుత్తులనంటిన కమ్మతెమ్మెరన్
గాంచన గర్భరాణీ కరకంజమునందలి చిల్కపల్కులన్
మించునుగాదె వీరి కమనీయమహీయకవిత్వ సంపదల్".

రామయ్యపంతులుగారెప్పరిని వచనరూపముగానేగాని, పద్యరూపమున ప్రశంసించువారుకారు. అట్టివారే పద్యరూపమున కొప్పరపువారిని ప్రశంసించిరన్నచో, అది సోదరకవుల కవితా సామర్థ్యమును ప్రకటించుచున్నదని నిస్సంశయముగా జెప్పనొవ్వను.

మదరాసు సభలు

నెల్లూరునుండి, సోదరకవులు ప్రథమముగా తమ యత్యద్భుతా శుకవితాశక్తిని లోకమునకు వెల్లడించిన మదరాసు నగరమునకు వచ్చి, అందు సభలు గావించిరి. ఈ సందర్భమున జెన్నపురిని గూర్చి, కొంత చెప్పవలసియున్నది.

---

1. వీరు, ఆంధ్రసాహిత్య పరిషత్సంస్థాపకులై, శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాతలై, ప్రాంథిక భాషకు మూలస్తంభాయమానులై నిలిచిన విద్వద్వర్యులు. సంస్కృతాంధ్రాంగ్ల భాషా పండితులు కవులు. ఈ పద్యము రామయ్యపంతులుగారి జీవిత చరిత్రలో లేదు.

చెన్నపురి ఆంధ్ర సాహిత్యకేంద్రము

ఆకాలమున చెన్నపురి తెనుగు సాహిత్య కేంద్రముగా భాసిల్లినది. యావదాంధ్రదేశమున ప్రసిద్ధికెక్కిన కవిపండితులచ్చటనుండిరి. ప్రాచీనాంధ్ర కావ్యములను ముద్రించిన, వావిళ్ల సంస్థ నేడును నచ్చటనేయున్నది. పత్రికలు-అచ్చటనే యుండెడివి.[1] రాజధాని కళాశాలలో పండితులుగాక, ఇతర కళాశాలలలోను, ఉన్నత పాఠశాలలలోను ముద్రాక్షరశాలా సంస్థలలోను, ప్రశస్తపండితులు, కవులు నుండెడివారు. అందుచేత, ఆకాలమున చెన్నపురిలో అవధానములుచేసి మెప్పించినట్లయితే, ఆంధ్రదేశమునంతను మెప్పించి, దిగ్విజయము గావించినట్లే -

కొప్పరపు సోదరులెట్లు, చెన్నపురిలో సభలుగావించి దిగ్విజయము పొంది, తమ యష్టోడిండిమమును మ్రోయింప జేసిరో, ఆ వృత్తాంతమును సంగ్రహముగా దెలుపుచున్నాను.[2] సోదరకవు లాశుకవితావధానసభలు చేసినప్పుడాకాలమున ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావు - శతఘంటము

---

1. కొప్పరపు సోదరకవులు చెన్నపురిలో సభలుచేసిన దినములలో ఆంధ్రప్రకాశిక "కళిలేఖ" అను వారపత్రికలుండెడివి. వానిలో కళిలేఖయందు సారస్వత విషయములన్నియు ప్రకటితములగుచుండెడివి. అప్పటికింకను, ఆంధ్రపత్రిక బొంబాయిలోనున్నది. మదరాసురాలేదు. ఆ కాలమున కళిలేఖ యొక్కటియే సాహిత్యపత్రిక.

2. కొప్పరపు కవుల యష్టోడిండిమము కీ. శే. చిరుమామిళ్ల లక్ష్మీనారాయణప్రసాదుగారిచే సంకలితము,

వేంకట రంగశాస్త్రి, తంజనగరము తేవప్పెరుమాళ్లయ్య (దేవరాజసుధి) చెన్నాప్రగడ భానుమూర్తి, వేటూరి ప్రభాకర శాస్త్రి, బొద్దికూరపాటి వేంకటరంగకవి, కనుపర్తి మార్కండేయశర్మ (స్వధర్మ ప్రకాశినీ సంపాదకులు) పోకల వేంకట నరసింహారావు, కావ్యకంఠ గణపతిశాస్త్రి, మున్నగు విద్వన్మహాకవులుండిరి. వీరందఱును సభలకువచ్చి పద్యములతో సోదర కవులను బ్రస్తుతించిరి.

విజ్ఞాన చంద్రికామండలి సభ

ప్రథమమున, విజ్ఞాన చంద్రికా మండలి సంస్థాపకులును సుగృహీతనామలు, కీ. శే. కొమర్రాజు వేంకట లక్ష్మణరావు గారు తమ మండలి పక్షమున సభచేయించి. "ఆశుకవి చక్రవర్తి" అను బిరుదము నిచ్చి బహుమాన పూర్వకముగా సత్కరించిరి.

చెన్నపురి మహాజన సభ

ఈ సభయందు "ఆంధ్ర సంఘము" [1] వారు సోదర కవుల యాశు కవితాప్రదర్శనము నేర్పాటు చేసిరి. అరగంటలో ననగా ముప్పది నిమిషములలో రెండు శతకములు - రెండు వందల పద్యములు సోదరకవులు జెప్పిరి. అప్పుడు వంగులూరి

---

1. ఈ తరువాత ప్రసిద్ధమైన చెన్నపురి ఆంధ్ర మహాసభ "ఆ కాలమున లేదు. ఇది క్రీ. శ. 1918లో స్థాపితమైనది.

రామచంద్రయ్య గారను సంస్కృతాంధ్ర కవి[1] యిట్లు ప్రస్తుతించెను.

అరుదుగ చెన్నపట్టణ మహాసభ సభ్యనికేతనంబునన్
గరిమను హృద్య పద్య శతకద్వయమొక్కరగంటనిక్కవీ
శ్వరు లొనరించి యాంధ్రజన సంఘమువారినిదన్విసన్మనో
హరముగ నొందిరందు బిరుదాంకిత కాంచన మండనంబులన్.

అవధానంబులఁబెక్కుజూచితిమి మున్నందందునెందేనియున్
వివిధానల్ప సుకల్పనా నిపుణతన్ విద్వద్వరుల్ మెచ్చన
వ్య వధాన స్ఫురణోచితాశు కవితావైచిత్రితో వీరి ము
ట్లవధానం బొనరించు బాలురను విద్యాశాలురన్ గంటిమే

పచ్చయప్ప కళాశాల సభ.

ఈ సభలో శతఘంటము వేంకట రంగశాస్త్రిగారు[2] వీరంతకుముందు సోదరకవులను గూర్చి వినుటయేగాని ప్రత్యక్షముగా చూడలేదట. ఈ సభకువచ్చి వారు సావధానముగా విని యాశువున చెప్పిన పద్యములు.

ఉ. ఆశుకవీంద్ర సింహములటంచును, బాలసరస్వతీపదా
ధీశులటంచు ఘంటయొకఁడెన్నశతద్వయ పద్యకల్పనా
కౌశలవంతులంచు సుభగంకరణ ప్రపణావధాన వి
ద్యాశితబుద్ధులంచు వినితద్ధయుఁగోర్కులు గ్రేళ్లువారఁగన్

---

1. వీరు ఉత్తరరామ చరిత్రానువాదాది బహుగ్రంథకర్తలు - సంస్కృతాంధ్ర పండితులు.
2. వీరు శాస్త్రి పేరున్నను నార్వేలనియోగులు. పెద్దాపుర సంస్థానాస్థానాష్ట దిగ్గజకవులలో శతఘంటకవి వంశీయులు (చూ. నియోగి సర్వస్వము ఉపోద్ఘాత ఖండము) వీరు గొప్ప విద్వాంసులు.

క. అరుదెంచి చూడనవధా
నరచన యత్యద్భుతంబు నాకొన గూర్చెన్
సరసముగ మాటలాడెడు
కరణిన్ గవనంబుసేయఁ గా శక్యఁబే

ఆనాటి సభలో కనకాంగి "చరిత్రము" ప్రబంధముగా
జెప్పుడని కోరిరట - నారరగంటలో దానిని చెప్పిరట.

క. కనకాంగి చరిత్రముఁగృతి
పొనరింపుఁడటంచు సభ్యబుధులిట గోరం
గను వల్లెయని దానికిఁ
బనివడిరచియించి రౌ ప్రబంధము నిపుడే

క. అరగంటలోనఁజాతురి
వరఁగ మృదుపద్యముల్ జవంబున కవులం
దఱుమెచ్చ లెక్కమీఱఁగ
నొఱపుగరచియించి రిద్ది యొరులకుఁ దరమే?

వేంకటనుబ్బరాయ సుకవి ప్రభుఁడాతని తమ్ముఁడైన యీ
వేంకటనామ సత్కవియు విశ్రుతకొప్పర వంశవార్ధినే
శాంకుఁడు కౌస్తుభంబనఁగ నభ్యుదయంబును జెంది చారుని
శ్శంకతరాపధానము వెసం బచరించుట వింతగొల్పెడున్

క. ఈ యిదరియాశుకవి
త్వాయత చాతుర్య విస్మయాంభోరాశి
స్సాయత్తరంగ మాలా
వ్యాయత్తత నొండు దోపదయ్యె నెడందన్.

పై పద్యమును బట్టి సోదరకవు లాశుకవిత చెప్పు చున్నప్పు డా సభలోనున్న కవి పండితులు విస్మయాంభో నిధిలో మునిగి, మనసులో నేమియు వేఱుభావము లోచక, యుండెడి వారని స్పష్టమగుచున్నది.

శతఘంటము వారొక్కరేగాదు ఆ సభలో యాశు కవిత విన్నవారందఱకు నిదే యనుభవము – ఆశుకవి చెన్నా ప్రెగడ భానుమూర్తిగారు.[1]

గిరిశిఖరంబునుండి తలక్రిందుగఁ జెచ్చెరఁబాఱఁజొచ్చుని ర్ఝరముల వేగమున్పటు శరత్వరయున్ మఱిపించుచున్మనో హరము ప్రసన్నమున్ మధురసాంచితమున్ లలితంబునైనమీ సురుచిరవాక్సు ధారసము చొప్పడుచుండిన నెంతకాలమి ట్లరిగిన నన్నపానముల నాస జనింపదు పారతంత్ర్యత త్పరులగు మాకు నీవిధము భాగ్యము దీర్ఘముగాఁగ్రగోలినన్ దొరకునె మందభాగ్యులకుఁ దుష్టియుగా శరణంబు సత్కవీ శ్వరనుతసుబ్బరాయకవి వర్య! లసన్మతిధుర్య! ధాత్రిపై పరమ సుఖావహంబులగు భావములెన్నియొ నామనంబునన్ స్థిరముగనిల్చి నాలుకకుఁ జేరవు నీదుసమక్షమందునన్ సరసభవద్వచోమృత వశంబునఁజొక్కిన నాముఖంబునన్ బరవదువాణి దాఁదెరలిభక్తియగైకొనుమయ్య ధీమణీ!

---

1. వీరాకాలమున మదరాసు ప్రభుత్వమున నాంధ్ర భాషాంతరీకరణోద్యోగులు (Telugu Translator to the Government of Madras). వీరాళుకవులేకాక విద్వత్కవులు. వీరి భారత ధర్మదర్శనము" స్వదేశీయోద్యమము ప్రచారము చేసెడి దినములలో చాల ప్రసిద్ధివడసినది. (చూడుడు నియోగి సర్వస్వము ఉపోద్ఘాతఖండము).

పై పద్యములవలన, స్వయముగా అశుకవులైన భాను
మూర్తిగా రెట్టి యనుభవము గాంచిరో తెలియనగును.

ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావు పంతులుగారు[1]

ధోరణి నిర్ఝరాంబువని తోపగ గంటకు మూడునూ ర్లసా
ధారణవేగయుక్తి బుధతండము మెచ్చఁగ బల్కి పద్యముల్
ధారణదప్పకుండనవధాన శతంబు ఘటింపజాలునో
సూరివరేణ్యులార! మిముఁజూడ మహాద్భుతమయ్యె నాత్మలోన్

శిష్టవరేణ్యులార! బుధశేఖరులార! కవీంద్రులార! సం
దృష్టమునేఁటి యీ సభత్వదీయ మహాశుకవిత్వసంపదల్
తుష్టిని గూర్చెనేని విబుధుండొక పద్యమునిచ్చెనన్నని
ర్దిష్ట సుభాషితంబుగొని ప్రీతిమెయిన్ వచియించువాఁడ ని
ర్దుష్టపుమీకవిత్వమున, దూషినినెయ్యెడఁగానరావు సం
క్లిష్టములైన మాటలును క్లిష్టపదంబు లనర్థకోక్తులు
త్కృష్టతరంబు వేగ మనికృష్టము ధోరణి శాస్త్రపాండితీ
మృష్టము సుప్రయోగము విసృష్టము లౌర జఘన్యజల్పముల్
స్పష్టము భావమున్ సమయ చారురిభవ్యము నవ్యమెంతయుం
గష్టము శ్రోతకుం ద్వదనుగంతృత మీరువచించుచోఁబురా

---

1. ఆ కాలమునవీరు మదరాసు రాజధాని (ప్రెసిడెన్సీ) కళాశాలలో సాంధ్రభాషా పండితులుగా నుండెడివారు. మహాకవులై, మహాభక్తులై రామాయణమును మందరవ్యాఖ్యతో రచించి ఒంటిమిట్ట కోదండరామాలయమును మహావైభవముగా పునరుద్ధరించిన మహానుభావులు - (చూడుడు నియోగి సర్వస్వము ఉపోద్ఘాత ఖండము)

దృష్టము నశ్రుతంబుగద కట్టిప్రభావము గ్రామ్య భాషతా
శ్లిష్టము శైలిమీకు ప్రతిసెప్పఁగ నెవ్వరు నేర్తురోమహా
నిష్టముగూర నున్నయది యియ్యెడ భాషకు గ్రామ్యమొక్కఁడే
యిష్టమటంచు నొక్కపసయేదిన వాదముపుట్టఁగామహా
దిష్టము మిమ్మువంటి గురుధీరకవుల్ జనియించుటల్ సభా
సృష్టవిధంబుగాఁగ జనహృష్టికరంబుగ నూరిమానసా
కృష్టిగఁ బల్కనేర్చుటలు కీర్తిశీలురునేటి గోష్ఠిని
ర్దేష్టలు మిమ్ము మెచ్చి మెహిరీలు వరాలు సరాలు కానుకల్
పుష్టిగనిచ్చి తన్పుటలుపోయె భయంబెద నాంధ్రవాణికిన్
భ్రష్టమునష్టమయ్యెఁ బెరవాదము సద్గుణశాలులాంధ్రమే
విష్టపమఁదు భానిఁగ వేడ్కరహింతురు గాక పండితుల్

ఆంధ్రభాషలో రామాయణ మహాకావ్యమును రచించి, ఆంధ్రవాల్మీకియైన వావిలికొలనువారు, కొప్పరపు సోదర కవుల "మహాశుకవిత్వ సంపద" "ఉత్కృష్టతకంబు శాస్త్ర పాండితీ మృష్టము" "సుప్రయోగము" పురాదృష్టము "అశ్రుతము" అని వెల్లడించుటయేగాక ఆ కాలమున వ్యాప్తిలోనికి వచ్చుచున్న గ్రామ్యభాషవలన నాంధ్రవాణికి గలుగుచున్న భయమును పోగొట్టిన "గురుధీరకవులు" అని సభాముఖమున బాహాటముగా చాటినారు.[1]

---

1. నేటి గిడుగువారి వ్యావహారిక భాషావాదమునకు, గ్రామ్యభాషా వాదము అనియే మొదట వాడుక" - నాది గ్రామ్యభాష కాదండోయ్" అని గిడుగువారు పిడుగువలె ఘోషించిన తరువాత - వ్యావహారిక భాషయని అది ప్రచారమైనది.

ఇంతేకాదు – వారి యాశుకవితాధోరణిని మనకు కన్నులకు గట్టినట్లే క్రిందిపద్యమున జ్ఞాపించినారు.

"క. తడయరు ప్రశ్నంబడిగిన
తడవరు పల్కులకుఁ గాఁగఁదడఁబడఁ బెపుడున్
నొడువుల మిడుకరు తోఁపక
వడివడి వచియింత్రు మున్ను వల్లించినటుల్"

కొప్పరపు సోదరకవుల యాశుకవి తాతత్త్వమును మహాకవులుమాత్రమే గ్రహింప గల్గుదురు. వారు ప్రశ్న వేసినచో అనగా "దీనిని గుఱించి పద్యముచెప్పండి" అని అడిగిన వెంటనే పద్యము చెప్ప మొదలు పెట్టెదరు. ఆ వెనుక మాటలకు తడబడకుండ చెప్పెదరు. ఇక మిడుకుట అనగా చలించుట అనుసది లేనేలేదు. "మునుపువారు కంఠస్థము చేసిన పద్యములు తిరిగి చదువుచున్నారా" అనునంత శీఘ్రగతిని, ఆశుకవనమును, ప్రదర్శించువారు. ఇది వారి యాశు కవితా దోరణి

గీ అనుచు వావిలి కొలను సుబ్బాహ్వయుండు
బుధుల సుకవుల గొప్పరపుంగులాబ్ధి
విధుల వేంకటసుబ్బాఖ్యు వేంకటరమ
ణాఖ్యుదత్కవితాశక్తి కభినుతించు"

శతావధానములు

చెన్నపురిలో విద్వత్కవులు సోదరకవుల శతావధాన సామర్థ్యమును పరీక్షింపగోరి. నాల్గు శతావధానము లేర్పాటు

చేసిరి. అవి శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానమున-రెండు శతావధానములు. ఉడయవరుల దేవస్థానమున-నొక శతావధానము, శ్రీ రామానుజ కూటమందొక శతావధానము అనునవి. (1) వీని వివరములానాడు పత్రికలలో ప్రకటితములైనను, మనకు తెలియరాలేదు. ఇందొక శతావధాన సందర్భమున-ప్రశస్త విద్వాంసులు - విమర్శకులు - సంస్కృతాంధ్ర భాషా పండిత కవులునైన తంజనగరము దేవరాజ సుధీమణిగారిట్లు వీరి యీశు కవిత్వమును ప్రశంసించిరి.

చ. గుట గుట లింతకావు పటుగుంభిత గాంగఝుల్ సరస్వతీ
కటకఝుణం ఝుణుల్ శ్రుతిసుఖంబులుసేంకటసుబ్బరాయవేం
కటరమణాఖ్యస త్కవులు గాఢమనీష నొనర్చినట్టియు
త్కటరసభావభాసుర వికాస వచోరచనా విలాసముల్
మ. కలిమిన్ గొప్పరపన్వయోద్ధవులు నిర్గర్వుల్ కవీంద్రుల్ని ధీ
శులు వీరిప్పుడొనర్చినట్టి సరసాశు స్ఫారవాగ్వైఖరుల్
చెలగెం బోనవకంబులై, నవర సోత్సిక్తంబులై, నవ్యని
ర్మల మందారమరంద బిందులహరీమాధుర్యధుర్యంబులై

పై విద్వత్కవి పండితులేగాక, మఱికొందఱును పద్యరూపమున ప్రశంసించినారు. సంగ్రహముగా వానిని దెలుపుదును.

---

1. ఈనాల్గు భవనములును మదరాసులో లక్ష్మీపుత్రులగు వైశ్యులకు స్థానమైన జార్జిటవును నందున్నవి. అచ్చటి వైశ్యులందఱును శ్రీ రామానుజ మతస్థులగు వైష్ణవులు - ఆంధ్రసాహిత్య పోషకులు.

శ్రీ బి. వేంకట రామానుజాచార్యుల వారు "మీరు శతావధానమం దరుదుగ మర్త్యలోకమున నాడెడు భారతియో యటంచుఁ జూచినాడ" శ్రీ పోకల వేంకట నరసింహారావు నాయుడుగారు "కొప్పరపన్వాయుల్ గుణ కుశలులు వేఁకట సుబ్బరాడ్వేంకట రమణాహ్వాయములచే భానుశశాంకులట్ల" అని సోదరకవులను "సూర్యచంద్రుల"నుగా వర్ణించినారు. ఇది యెంతయు హృద్యము.

బ్రహ్మశ్రీ కనుపర్తి మార్కండేయశర్మగారు [2] ఆర్వేల నియోగి వంశోత్కర్షను గూర్చి చెప్పి, అట్టి యార్వేల వంశ మందవతరించి శతావధాన మొనరించినందులకు నిట్లభినందించిరి.

సీ. కవితా సతీమణి కమనీయ కేళికా
వనులై విరాజిల్లు వారలెవరో?
సంగీతసాహిత్య శాస్త్రాబ్ధి పారంబు
వాసిగా గాంచిన వారలెవరో?
అఖిలదానంబుల యాచకావళికిచ్చి
వన్నెకెక్కిన యట్టి వారలెవరో
సత్కావ్య నిర్మాణ చాకచక్యంబొప్ప
వైభవోపేతులౌ వారలవ్వ

---

2. వీరు పద్ధతి నియోగమును నిత్య కర్మానుష్ఠాన మూలమున, గ్రంథ మల్ల మూలమున ప్రచారము చేసిన మహనీయులు-బ్రహ్మశ్రీ కనుపర్తి వేంకటరామ విద్వత్కవిబంధ సాధులవారి దత్తపుత్రులు. (చూ. నియోగి పర్వస్యము ఉపోద్ఘాత ఖండము)


గీ. రట్టియా ప్వేల వంశమందవతరించి
శతవధానాదికములచే సభ్యచిత్త
ములకు హర్షంబు నొనరించి తులనలేని
యశముగన్నారు రమణ సుబ్బాఖ్య కవుసు.

పిఠాపురము మహారాజావారి సన్మానము

ఆనాడు చెన్న పుర మున నున్న శ్రీ పిఠాపురము మహారాజావారు కొప్పరపు సోదరకవుల ఆశుకవితా ప్రదర్శన మున కచ్చెరువడి వేయినూటపదార్ల నిచ్చి సత్కరించిరి. ఆవిషయము బొద్దికూరపాటి వేంకటరంగ కవీశ్వరు డిట్లు ప్రశంసించినాడు.

"పుడికొనుకాంక్ష మొన్న పదుమూడవతేదిని నావిభుండు కొ
ప్పరపు శతావధానకవివర్యులనార్యులఁ బిల్చి యెట్టియా
వుర శివగిర్నృపాలకులు మొక్కపురాంకుడు సుబ్బరాట్ను ధీ
వరుడు" గనంగగంటకును పద్యశతత్రితయంబుగా నలే
శ్వరచరితంబుఁ జెప్పుమని పల్కిన నాకవులట్టులే మహా
త్వరితగతిన్ రచింపఁగని తద్దయు సంతసమంది ప్రేమతో
నరుదగు వేయినూటపదియాయిలు రౌప్యము లిచ్చి తన్వెనీ
ధరణిపుతో సమానులగు ధార్మికులందు రనంగఁ జెల్లునే.".

పిఠాపురము రాజావారు స్వయముగా మంచి విద్వత్తు గలవారు. కావుననే కొప్పరపు సోదరకవుల [illegible] ఆశుకవితకాదని ప్రబంధరీతినుండునని గ్రహించి యట్లు సన్మా


A.C. No. 739

నించినాఁడు. ఎండఁటి రాజులవద్దనో సన్మానములు పొందిరికాని ఆంధ్రభోజుఁడని ప్రసిద్ధిజెందిన పిఠాపురము మహారాజావారివలన తిరుపతి వేంకటకవు లెన్నఁడును సత్కారములను పొందలేదు. అసలు పిఠాపుర సంస్థానమున వారికి ప్రవేశమే లేదు.

ఇట్టి విద్వన్మహా కవిశేఖరుల సమక్షమున మద్రాసులో జరిపిన అశుకవిత్వావధాన సభలలో, సోదరకవులు సమస్యలను గూడ పూరించిరి. అవి ఆకాలమున చెన్నపురమున నున్న శ్రీకాను కొలను త్రివిక్రమ రామారావుగారొసగినవి.

సమస్య "కామినిపాదనూపురము ఖంగున మ్రోగదు హేతువేమొకో". ఈ సమస్యనిచ్చి – ఇది యుత్పలమాల చరణమున నుండగూడదని నిషేధించిరి. కొప్పరపుకవులు తడుముకొనకుండ కంద పద్యమున నిట్లు పూర్తిచేసిరి.

క. తన జారకృత్య మితరులు
గనకుండఁ బటఁబుఁజుట్టెఁ గాళ్ళకిపుడు కా
మిని పాదనూపురముఖం
గునమ్రోఁగదు హేతువేమొకో యననేలా

ఈ సమస్యా పూర్తివలన గర్భకవిత్వమున-సోదర కవుల పాండిత్య మెఱుకపడును. ఇది సమస్యాపూర్తిమాత్రమే కాదు. కందమున నుత్పలమాలికా పాదమిముడ్చవచ్చునని చూపిరి. ఇది గర్భకవిత్వముగా కూడ చెప్పనొప్పను. "తిరుపతి వేంకటకవులీరీతి సమస్య నెప్పుడు పూర్తిచేయలేదు.

తిరుపతి వేంకటకవులకు వినుకొండ అవధానములో శ్రీ మి. గురునాథశర్మగారు "కుట్మలముల్ హరించి జనకుండులతాంగికిఁ బుత్రికిచ్చెడున్" అను సమస్య నీయఁగా ఆప్రాసకష్టము, పూర్తికాదు. మఱొకటి అడుగుమనిరి. అప్పుడు శర్మగారా సమస్యను ఉత్పలమాలగాకుండ పూర్తిచేయుఁడనికోర అది అసలే వీలులేదనిరి. అప్పుడు శర్మగారు నేను పూర్తిచేయనా? అని అనఁగా వెంటనే అధ్యక్షులవారందుకొని మీరవధానము చేయునప్పుడు చేయవచ్చు నిప్పుడింకొకటి యడుగుడనిరి. అప్పుడు శర్మగారటులైన డెప్యూటీ కలెక్టరుగానుండి యిపుడధ్యక్ష కార్యము నిర్వహించుచున్న బ్రహ్మశ్రీ పరబ్రహ్మశాస్త్రిగా రచిరకాలమునసే కలెక్టరగునట్లు దశావతారములెత్తిన శ్రీమహావిష్ణువనుగ్రహించుగాక అని కందమునఁజెప్పఁగా, అందు దశావతార నామములుండవలెనని యడిగిరి. ఈ విషయములన్నియు వచ్చునట్లు కందమును జెప్పవైరి.

సమస్య "సంయమివరుడౌట గుదిరె సంస్కృతిసుఖముల్" పూర్తి

సంయుక్తాగుణలోలా
సంయమినీ నాథపుత్ర సన్నిభ సర్వా
హంయు ద్వేషీ వినుమీ
సంయమివరుఁ డౌటగుదిరె సంస్కృతి సుఖముల్

ఈ సమస్యలు [1] శ్రీ త్రివిక్రమ రామారావుగారు మద్రాసులో సోదరకవులచే బూర్తిచేయఁబడిన సంగతిని బందరులో వేంకట శాస్త్రిగారికి దెలుపుచు జాబొకటి వ్రాసిరి. ఆ జాబునకు సంతోషము దెలుపుచు వెంకట శాస్త్రిగారు కృష్ణాపత్రికలో నీవిషయము బ్రకటించిరి.

అష్టావధానము

మద్రాసులో సోదరకవు లాశుకవిత్వ శతావధానము లనేగాక అష్టావధానమును చేసిరి. ఇది కన్యకాపరమేశ్వరీ ఆలయమునందే జరిగినది. ఈ యష్టావధాన విశేషములను, "ఆంధ్రప్రకాశిక"అను పత్రిక 10-12-1910 తేది ప్రకటింపగా [2] అభినవ సరస్వతి యను మాసపత్రిక దీనిని వివరములతో ప్రకటించినది.

---

1. శ్రీకాను కొలను త్రివిక్రమరామారావుగారేమో నానందస్వామివారి యనంతరము, కుర్తాళము పీఠాధిపతులై "విమలానంద భారతీ స్వాములవారు"గా ప్రసిద్ధికెక్కిన మహానుభావులు - తమిళదేశమున నున్న ఈ కుర్తాళ పీఠము నియోగులది (చూ. నియోగి సర్వస్వము, ఉపోద్ఘాత ఖండము), వీరు పూర్వాశ్రమమున-బందరు కళాశాలలో ఆంగ్లభాషా సాహిత్యాచార్యులు-సుప్రసిద్ధాంధ్ర జాతీయనాయకులైన భోగరాజు పట్టాభిసీతారామయ్య - కొండా వెంకటప్పయ్య మున్నగువారు వీరి శిష్యులే-చెళ్లపిళ్ల వేంకటశాస్త్రిగారికి వీరియెడల నపారభక్తిప్రపత్తులు గలవు.
2. అభినవ సరస్వతి మాసపత్రిక జానపాటి పట్టాభి రామశాస్త్రిగారిచే జానపాడునుండి ప్రకటితమగుచుండెడిది. ఈ పత్రిక తిరుపతి వేంకట కవుల పత్రము.

కొప్పరపు సోదరకవులు మద్రాసులో అష్టావధానము చేయుటకుముందే, పిఠాపురమున, వేంకటరామకృష్ణకవు లష్టావధానము చేసిరని శశిలేఖ వత్రిక ప్రకటించినది. అభినవసరస్వతి వత్రిక – వేంకటరామకృష్ణకవుల అష్టావధానముకంటె సోదరకవుల యష్టావధానమే ప్రతిభాసంపన్నమైన దని యభినందించినది.

ఈసభయందు సోదరకవులు శ్రీకనుపర్తి మార్కండేయశర్మగారి కోరిక ననుసరించి తిరుపతి వేంకటకవులపై యీ క్రింది పద్యము చెప్పిరి :

చ॥ అరుదుగ నిచ్చమెచ్చి విబుధావళియే తమ శ్లోకమెన్నఁగా
హరువుగ శ్రీసమన్వితులునై విజయానుచరత్వమూని యా
తిరుపతి వేంకటేశ్వరుల తీయనఁ జెప్పఁగనొప్పినా రిలన్
తిరుపతి వేంకటేశ్వర సుధీరులె శ్రీ కనుపర్తివంశజా ! [1]

ఆశువులోకూడ శ్లేషనుపయోగించి చెప్పిన యీపద్యము హృద్యమని ఆ పత్రిక ప్రశంసించినది.

సాధారణముగ అష్టావధానమున మూడు పద్యములను మాత్రమే చెప్పుదురు సోదరకవులీయష్టావధానమున–తొమ్మిది పద్యములు చెప్పిరి.

సమస్యాపూరణము

అష్టావధానమున సమస్యాపూరణ మొకయంగము —

1. ఈ పద్యము-గుంటూరిసీమ, 9వ పుటలోనున్నది. (పూర్వరంగము)

సమస్య:- గరుఁడుఁడు గణపతికిఁ దండ్రిగావలెఁ జుమ్మీ

పూర్తి క. హరుఁడు గణపతికిఁబోలెన్
సరసీజాక్షుండు నాభిజన్మునకుఁ బలెన్
గురుకీర్తిఁ గన్నయా సా
గరుఁ డుడుగణపతికిఁ దండ్రిగావలెఁజుమ్మీ.

గరుఁడుఁడు గణపతికి యనుదానిని సాగరుఁడు ఉడుగణప తికి అన్న పూరణము సోదరకవుల సమస్యాపూరణ సామర్థ్య మునకు జయపతాక - ఉడుగణపతి యనఁగా చుక్కలకు రాజు, చంద్రుఁడు. చంద్రుడు సాగరుసిస్పుత్రుడుగదా. చంద్రున కుడు గణపతియని ప్రయోగించుట సోదరకవుల శబ్దప్రయోగ చాతు ర్యము దెలుపుచున్నది. పూర్వకవులలో నన్నెచోడ మహాకవి యొక్కడే కుమార సంభవమున "ఉడుగణేశుఁడు వెండిపేరోడ వోలె" అని యిట్టిపర్యాయపదము చంద్రునకుప్రయోగించినాడు (8_56). సాధారణముగ కొందరుసిద్ధాక్షరి సంస్కృతములో జేయుదురు. కాని సోదరకవులు తెనుగునచేసిరి. ఇది కష్టతరము. "అలఁతి, వలఁతి, పొలఁతి, గలఁతి" అనుపదములు చేర్చి సత్యభామ నరకాసురునితో పోరిన విషయము వచ్చునట్లు పద్యము చెప్పుఁడని సభ్యులు కోరిరి. సోదరకవులు చెప్పిరి. ఆ పద్యమును నితర పద్యములును లభింపలేదు. [1]

ఈ అష్టావధాన మా కాలమున పండితకవుల ప్రశంసల నందుకొన్నది.

---

1. కొప్పరపు కవుల యష్టోడిండిమము - 71-72 పుటలు.

పై ప్రశంస లన్నింటికన్న ముఖ్యమైనది కీర్తిశేషులు వేటూరి ప్రభాకరశాస్త్రిగారిది.

ఉ॥ నాల్క తుదన్నిరంతరము నాట్యముసల్పుటకీసహోదరుల్
పల్క వెలందినెట్లు తొలిబామున గొల్చిరొ తేటతేనియల్
చిల్కినయట్లు విందొసగుచు జెప్పినపద్యములెల్ల వప్పరే
పల్కిన పల్కులన్నియును బద్యములయ్యెడు నేమిచెప్పుదున్

కొప్పరపువారికి "పల్కిన పల్కులెల్ల పద్యములు - పట్టిన దెల్ల బంగారమైనట్లు, ముట్టిన దెల్ల మూర్తియైనట్లు, చెప్పిన దెల్ల రసముచిప్పిలు పద్యమేయగును. ఇంతేకాక, కొప్పరపు వారిని

"ఆశుకవితోద్యద్రాజ్య పట్టాభిషేకము నందందగినట్టి దిట్టలు"

అని బాహాటముగా విద్వత్సభాముఖమున ప్రశంసించినారు. ఇట్లు చెన్నపురిలోని సభలు కొప్పరపు సోదరకవుల కవితాదిగ్విజయ పతాకలుగా వెలసినవి.

తిరుపతి వేంకటకవులకు
కొప్పరపు సోదరకవులకు పరిచయము

చెన్నపురి ప్రభాకరశాస్త్రిగారి ప్రశంసయే కొప్పరపు సోదరకవులను, తిరుపతి వేంకటకవులకు పరిచయమొనర్చినది. ప్రభాకరశాస్త్రిగారు తిరుపతి వేంకటకవుల శిష్యులు. వారు చెన్నపురిలో కొప్పరపువారి అశుకవితా శతావధానాది ప్రదర్శనములుచూచి, తిరుపతివేంకటకవుల కుత్తరమూలమున తెలి

పిరి. ఈ పరిచయము కొప్పరపు సోదరకవుల ఆశుకవితావధాన చరిత్రలో ద్వితీయఘట్టము. దాని నీ తరువాతి ప్రకరణమున తెలుపుదును. ఇచ్చట నొక్క విషయ ముట్టుంకించి దీనిని ముగింతును.

తిరుపతి వేంకటకవు లెన్నడును ఆంధ్ర సాహితీకేంద్ర మగు చెన్నపురమున నవధానములు చేయలేదు. అంతేకాదు, విద్వాంసులయెదుట అంతకంటె చేయలేదు. వారు రాజాస్థాన ముల నవధానములు చేసినను, విద్వత్కవులున్న విజయనగర సంస్థానములో వారికి శృంగభంగమే అయినది. మఱికొన్ని సంస్థానములలో నట్లే యైనది. చూడుడు [1]

---

1 "నవ్యాంధ్ర సాహిత్యంలో తిరుపతి వేంకటకవుల యుగం" అను నా వ్యాసము ఆంధ్రపత్రిక విశేషాధిక్యసంవత్సరాది సంచిక.

మా ధవ ప్రకరణము

ఒండొరుల ప్రశంసాపద్యములు

ప్రభాకరశాస్త్రిగారి యుత్తరము చూచుకొనిన వెనుక తిరుపతి వేంకటకవులు, కొప్పరపు సోదరకవులను, వారి కవితా శక్తిని ప్రశంసించుచు నీ క్రింది ప్రశంసా నవరత్నములను వారికి పంపినారు :

శ్రీ కొప్పరపుసుకవి ప్రశంసా నవరత్నములు

అయ్యా! కొప్పరపుం గవీశ్వరులు మీ యాస్యంబు మేమెప్పుడే
నొయ్యంజూడగలేదు; శిష్యుఁడొకఁ డోహోయుంచు మెచ్చెన్మిమున్
వెయ్యాఱ్ఱియ్యఁగ శక్తిలేదు కొనుఁడీ వెయ్యాఱులేయంచు మే
మియ్యంబూనిన పద్దెముల్, మనుఁడి మీరెచ్చో నిరాఘాటులై.

అరుదగు మీ కవిత్వ మని యాప్తుఁడు శిష్యుఁడనైన మా ప్రభా
కరము వచింపఁగా విని యఖండముదంబును బొందినాము బం
దరుదరి కేగుదెంచియును దామటకున్ జనుదేరకుంట మీ
దరిసెన మబ్బుదయ్యెఁ బరితాపకరంబిదిమాకు నెంతయున్.

సరిగ శతావధానములు చక్కఁగఁజేసెదివారు పూర్వమే
వరలిరి నేఁడులేరనెడి వార్తలు కల్లలు దివ్యవాక్ఝరీ
భర పరిపూరితాద్భుత సభాసదలంకరణ ప్రచార సుం
దరతర భావభావుక కనద్భవదీయవధానసంపదన్.

చనెడి శతావధానమను జాహ్నవి సంభ్రమునందు డిందఁగా
నని జగమాడు నప్పలుకులన్నియు నేటి కబద్ధమయ్యెఁ ది
న్నని కవితాప్రవాహమున నాటకవేషము లట్లుగాక మీ
రొనరుచున్న దివ్య కవితోదయమున్ ప్రథమద్భువచ్చుటన్.

ఏమొక కొంతకాలమెదియే నొకతీరు శతావధానముల్
గ్రామములందుఁ బల్లెలను రాట్సభలన్ మతి రాజధానులన్
స్వామికృపావిశేషమున సల్పినవారము సల్పుచుంటి మిం
కేమగునో, మఱేమికొదవీరవధానులు నుద్భవించుటన్.

బందరువచ్చి యచ్చటి సభాసదులన్ దనియించి వారిచేఁ
జందన మోసుమంబొ మతి శక్తికిమించని దేనిగాని మీ
రంది కృతార్థులన్సలుపుఁడయ్య మమున్ మిముఁజూచుకోర్కి మా
డెందములందు మక్కలిఁ గడిందిగ సందడిచేసెడిన్ జుఁడీ.

అనఘులు కూపకూర్మముల యట్టొకచోట నెమ్రుగ్గి మ్రుగ్గి నూ
తనమగు పాదు త్రోవ నవధానము మానముఁగంగ గల్పితా
రన్యతము నూఁతఁగాగొనెడి యుర్భకపుంగవులట్లుగాక మీ
రొనరుచు మార్గముల్మడికి హొయని మెచ్చొడఁగూర్చునే జుఁడీ

మీ నామంబులు మీ యవ
ధానమువిని మాయకవులు తలలెత్తక లో
లోన నీఁకనేని సిగ్గును
బూని యొకట నుంద్రుగాక బొమ్మల పోల్కిన్.

శశిలేఖలోనఁ జదివితి
విశదంబయ్యెన్ భవత్ప్రపీఱత మీకున్
యశమబ్బుఁగాత భగవ
ద్వ్యశమై యాయువును సిరియు వరలెడిగాతన్.

ఇటు
తిరుపతి వేంకటేశ్వరకవులు

ఈ ప్రశంసా పద్యములను జూచికొని కొప్పరపు సోదర కవులు తమ సహజసౌందర్య ధోరణితో నీ క్రిందిరీతిని ప్రశంసా పద్యములతో ప్రత్యుత్తర మొసగిరి : [1]

శ్రీ తిరుపతి వేంకటేశ్వర కవీశ్వరుల ప్రశంస

-: చంపకమాలిక :-

తిరుపతి వేంకటేశ్వర సుధీశ్వరులార ! మహేశ్వరీకృపా
భర పరిలబ్ధ భవ్యమతి వల్లభతానతసభ్యసత్కవి
శ్వర ధరణీశ్వరార్పిత లసద్రసవత్పద పద్యమండనా
దరణిగుణప్రభూత కవితావనితా మహితానురాగనుం
దరతరమూర్తులార ! రచితాద్భుతకృత్పరిధిత ప్రబంధబం
ధురతర హృద్యపద్యచయతోషిత పండితమండలీ సుధృ
క్ఝరపిజ నిస్సరన్మధురస భ్రమకారిముదశ్రువారిశీ
కరపరిషిక్తహస్తపట కల్పిత శీతలవాతపోత వి
స్ఫురిత తనూ నుభాకలిత పుణ్యాజనస్తుతి వాగ్విరావ సం

---

(1) ఈ పద్యములు గుంటూరిసీమ పూర్వరంగము 5-వ పుటలోగలవు.
1911 జనవరి 17 తేదీ మంగళవారము శశిలేఖలో ప్రకటితము.

భరిత సమస్త పట్టణనివాస జనాంచిత మానసాంతరాం
కురిత నవానుమోద రసగుంభిత పద్యకవిత్వమల్లికా
పరిమళితాష్టదిక్కుహరభాసుర కేసరులార ! భూసురో
త్కరమణులార ! మిత్రజనతామరసాకర మిత్రులార ! సు
స్థిరపరమోపకార గుణసింధువులార ! శతావధాన ధీ
పరిణతులార ! పూర్వకవిబాంధవులార ! విధేయులైన సో
దరకవులిచ్చు వందనశతంబు లివే కరుణన్ గ్రహింపుఁడీ.

ప్రవిమలభవ్య సద్గుణవిభాసురుఁడైన ప్రభాకరాఖ్య స
త్కవివరుఁడెట్టొ యస్మదవధానము గన్గొని తెల్పినంతనే
సువిలసితాఖిలార్థ పద సుందరపద్య కదంబకంబు మా
కవునని మెచ్చి పంపిన దయాళులు మిమ్ము నుతింప శక్యమే !

ఒరులన్మెచ్చినచోఁ దన
పరువుచెడు నటంచునెంచు పద్ధతి నీర్ష్యా
కరమగు నీ కలివేళన్
ఐరమామోదమిడె మీ స్వభావంబు భళీ !

యక్షప సంపదం గనినయట్టి ధనాఢ్యులొసంగు వేయినూ
ర్లాక్షణముండియే చనెడి యక్షరసంపదగన్న మిమ్ముబోల్
దక్షులు మెచ్చియిచ్చు సుకళాంచితమై తగు శ్లోకమెంతకే
నక్షరసంపద న్మిగులనంచిన శ్లోక మొసంగఁజాలెదిన్.

జననుతులార ! మీ పురముసన్నిధి పాముస కొప్రువోలిలన్
గని యవధానముం జముపుకాలమునం దటకేగుదెంచి ద
ర్శనమొనరింపఁగా మదినిఁ జాలఁగఁగోరితి మప్పుడింటఁ ద
ప్పని పనిగల్గుటన్ జనుట పాల్పడెగావున నాఁటి కొర్కె దీ
రని పెనుచింత యింతయని వ్రాయగ శక్యముగాదు లేఖినీ.

లాతింబోని రసజ్ఞశేఖరుల కుల్లాసంబు గల్పించి వి
ఖ్యాతింజెందిన మీకుఁ బద్యముల నీఁగాంక్షించినా మివ్వి మీ
చేతఃప్రీతి ఘటింపనేరవయినన్ జేకొంద్రుగాకాప్తులై
'శీతాంశోరమృతార్పణం' బను నుడింజింతించి ధీరోత్తముల్.
సత్కవితావిలాసము పొసంగఁగ నీ మదరాసులో నుధీ
రోత్కర మాదరింప నిపుడుండియు బందరుచేరి మిమ్ము సం
పత్కరులంగనుంగొనెడు భాగ్యముగోరుచునుంటి మింక వి
ద్వత్కవివర్యులార! భగవంతుఁడు మాకట సంఘటించుతన్.

క. అరనిమిసమైనఁ దీరిక
పొరయమిచే నిన్నినాళ్లుబోయెను బ్రత్యు
త్తరమున్ వ్రాయఁగఁ గావునఁ
గరుణ క్షమింపవలె నిది జగన్నుత చరితుల్.

ఇట్లు విధేయులు

కొప్పరపు వేంకటసుబ్బరాయఁడు వేంకట రమణయ్య.

ఈ పద్యములు - శశిలేఖ అను పత్రికలో 1911 సం॥ 1 ఫిబ్రవరి బుధవారమున ప్రకటితమైనవి.

నాల్గవ ప్రకరణము

వైషమ్యములు

క్రిందటి ప్రకరణమున కొప్పరపు కవులకు తిరుపతి వేంకట కవులకు పరస్పర గౌరవము లున్నట్లు వ్యక్తమైనది గదా. అది విధివశమున విచ్ఛిన్నమైనది.

తిరుపతి వేంకట కవులు గుంటూరు ఫస్టు కంపెనీ హాలులో 19-8-1911 పగలు 2 గంటలకు (శ్రీ) కాళీ కృష్ణాచార్యుల వారి అధ్యక్షత క్రింద శతావధాన మొనర్పఁబూనిరి. ఆసభలో కొప్పరపు వేంకట సుబ్బరాయ కవిగారును ఉండిరి. తి. వేం. కవులు పృచ్ఛకు లడిగిన కొన్ని ప్రశ్నలను తిరస్కరింపఁగా ఆ పృచ్ఛకులు మీరు చెప్పఁడని కొప్పరపు కవిని నిర్బంధించిరి. వారి నిర్బంధముచే కొప్పరపు కవి అప్పటి కప్పుడే పద్యరూపమున వారికి సమాధానము లిచ్చిరి. తి. వేం. కవులుగాని అధ్యక్షులు గాని దానిని వారింపరైరి. అందువలన సభలో నొక నూతన కౌతూహలము వెల్లివిరిసినది. సభ మిక్కిలి వర్ణనీయముగా నడచినది. సభ్యులెల్ల రమితానందములతో నిండ్లకేగిరి. ఆ కారణమున మఱునాఁడు 20-8-1911 తేదీ హాలు పట్టరాని జనము వచ్చిరి. ఇట్లని వారే గుంటూరి సీమ పూర్వ రంగమున వ్రాసిరి(1).

---

(1) మొదటి దినము మిక్కిలి వర్ణనీయముగా నడచుటచే వాకీర్తి పురంబు నందంతటను వ్యాపించి రెండవనాడు పురజనులు చాల హెచ్చుగా సభకు వచ్చిరి. సభా భవనము చాలినది గాదు. (గుం. పూ. 16 పేజీ)

"రచ్చను పృచ్ఛకుండడుగు ప్రశ్నకు నుత్తరమీయఁలేని మీ
టిచ్చతనమ్ము కొప్పరమెఱింగి సదుత్తర మాశుధారలో
నిచ్చి యదల్చుచుండ సభయెంతయు సంతసమంది మెచ్చుటన్
వచ్చిరికాదె రెండవ దినమ్మున వేలకొలంది చూడఁగన్"

అని వర్ణిస్తూ సూర్యనారాయణగారు తి. వేం. కవుల గ్రంథ విమర్శనమున (74 పే.) వ్రాసిరి. వారే యేమి? తిరుపతి శాస్త్రిగారే "నిన్నటి సభలో నెదో చెప్పెన్ (గుం. పూ. 16 పుట 56 పద్య) అన్నారు గదా. ఎదో చెప్పినను చెప్పినది మాత్రము సత్యమే గదా. ఆ చెప్పుట నప్పటికి వారును నంగీకరించిరనియే యనుకోవలె. అది తమ కంగీకారము కానిచో "మీరూరకుండుఁడు" అని అనవచ్చుఁగా, అధ్యక్షుని చేతనైనఁ జెప్పింప వచ్చుఁగా. అట్లు జరుగలేదే. పైఁగా నట్లు జరుగుట వర్ణనీయముగా నున్నదని సభ్యులు తలంచిరని తామే వ్రాసిరి గదా. ఇంతవఱకు బాగుగనే యున్నది గాని ఆ రాత్రి తన దోషాఖ్యను సార్థకము చేసికొన్నది.

తిరుపతి వేంకట కవులవధానానంతర మింటికి వచ్చిన యా రాత్రి వారుభయులు కలిసి మాట్లాడుకొనుటలో వారికే తోచినదో లేక బసలోఁ దమ చుట్టుఁజేరిన యాంతరంగికులే పురి యెక్కించిరో గాని కొప్పరపు కవి సభలో నాశువుగాఁ బద్యములు చెప్పుట బాగుగా లేదని యెంచిరి. మనముకాదన్న దానిని వారాశుగాఁ జెప్పినవు డాయన యాధిక్యమే సభకు తోచవచ్చును. వారిని సభకు రానిచ్చుట కూడదని నిశ్చయించు

కొనిరి. అక్కడ తన వారిపై కోపతాపములు పొడచూపినవి. బుద్ధులు మాఱినవి. తెల్లవాఱినది. ఈబుద్ధులు మాఱిన సంగతి పామరు; కొప్పరపుకవి కేమి తెలియును? పృచ్ఛకు లడిగిన వాని కెవరమో యొకరము జవాబులు చెప్పితిమి లేయని కొప్పరపు కవి తలంచెనే కాని వారు చెప్పలేని దానిని నేను చెప్పితి నని తలంచినవాఁడుకాడు. కాన ఆయన మామూలుగనే మర్యాద కొఱకు 20-8-1911 ఉదయము ప్లీడరు రంగా వర్ధుల హనుమయ్యగారింట నున్న శి. వేం. కవులఁ బరామర్శింప నేగి ముచ్చటలాడి వారిపై కొన్ని పద్యములనుగూడఁ జెప్పిరి.

అప్పుడే ఏకా రామయ్య పంతులుగారును వచ్చి మీరు మాకు రెండు వరము లీయవలయు. ఒకటి మా యింటికి విం నున కేతెంచుట. రెండు ఆశు కవిత్వము చెప్పుట అనిరి. అప్పుడు వారు "కోరిన కోర్కెలం దొఱటి గొప్పదిగాదు. మఱొక్కటో మహా భారము" (గుం. పూ. 12 వు. 35) అనిరి. అంతటితో నాగిన సరసముగనే యుండెడిది. కానీ యుల్లముడుకుచున్నదిగా ఆశు కవిత్వమును నిందించిరి. అప్పటికి నుడుకు చల్లాఱలేదు. కొప్పరపాశుధార యది గొప్పగ మీమాదినెంచితిరా (గుం.పూ. 37 ప.) అని కుండఁ బగులఁగొట్టిరి. కక్కసఁగాని కడుపునొప్పి పోదు. ఆ మాటవిని కొప్పరపు కవి యూరకుండలేదు. వెంటనే తగిన జవాబు పద్యముతోఁ జెప్పెను. దానికి శి. వేం. కవులు జవాబు చెప్పలేదు. ఎ వారు పద్యముతోఁ జెప్పిరిగాన తామును పద్యము చెప్పవలె. ఆ పద్యమును మొదలు పెట్టిన

తుదవెళ్ళదను భయము. మాటలతో జెప్పిన వెలితి కన్పించును. అందువలన నూరకున్నారు. చూడుడు గుం. పూ. 51 పద్యము.

వెడలునపుడు కొప్రంపుగవియొక యింత
తనదు మదినొచ్చిన తెఱంగు కనబడంగ
తమకు సాధ్యముగాని యద్దాని నొరులు
ఖండనము సేయుచొందును గలదె" యనియె

కం॥ అను మాటకు మార్పులు కల్పించ నిచ్చితిమి. అని వ్రాసిరి. కొప్పరపు కవి వెళ్ళిన పిదప తిరుపతిశాస్త్రిగారికి కోపము వచ్చినది.

"పురపుర నంపినందులకు బుద్ధిని జెప్పెదరింకజూడు వా
ర్పురపర జెప్పపద్ధతిని బాడ గలాడవె నీవులేనిచో
గరువమెకాని యాశుకవిగాడలి వేంకనయంద్రు సూచనా
స్ఫురణము కొప్పరంపుకవి పోవుచుగన్పడజేసె చూచితే,

(గుం పూ 16 పే)

అన్నాడు. వారు చెప్పినట్లు నీవాశువు చెప్పగలవా?అని తిరుపతి శాస్త్రిగారే అన్నారు, మఱియు "నిన్నటి సభలో నెదొచె! పెన్నారాయణ "అదియుగవిత్వమె" అని తిరుపతి శాస్త్రిగారివలకువచ్చి యిపుడనుచున్నారు. అటులేల? ఆ నిన్ననే ఆ సభలోనే ఆ సభ్యులయెదుటనే తాము చెప్పలేని వానిని వారాశువుగా జెప్పినపుడే అందులో దప్పులుచూపి సభకెఱింగించి యీ

తప్పుడు కవిత్వము మేము చెప్పమనవచ్చునే. అది యెంత మంచి పని? అటులేల చేయలేదు. మఱి యిప్పుడును దమ యెదుటనే తమకు సాధ్యముగాని దానినట్లే యాక్షేపింతురులే" అని యన్న వుడైన నేల నోరు మెదల్పలేదు? ఇరువురివాసి తేల్చుట కిది చాలదా? ఇట వర్ధ్యూ సూర్యనారాయణగారు.

అటుమీరు నోరు మిగులఁ గఁ
గటకటఁబడి సుబ్బరాయ కవివర్యుఁడు తా
నెటొ పల్కఁగాని యట వేం
కటరమణ కవీంద్రుఁడైనఁ గరము మిగులఁడే"

అని శి. వేం. కవులగ్రంథ విమర్శనమున (67పే) వ్రాసిరి.

20-8-1911 వగలు 2 గంటలకు సభా భవనమునిండి పోయెను. వారువీరు కలిసి నిన్నటివలె సభాకార్యము నిర్వహింతురని సభ్యులనుకొని యెంతో యుత్సాహముతో వచ్చి ప్లాటుఫారము మీఁద నాలుగు కుర్చీలువేసిరి. సభకు శి. వేం. కవులువచ్చి అధ్యక్షునితో బాటు కూర్చుండిరి. వేంకటశాస్త్రిగారటునిటు చూచి నాలవకుర్చీ కొప్పరపువారికని యెఱింగి వారు మా సరసను కూర్చుండఁ దగరు. "కొప్రపువారునుంగవులె" కొప్రపువారి కాసనము గూడదు నేఁడు (గుం. పూ. 96ప.) అనిరి. ఇంకేమున్నది. వాగ్వాదములు బయలుదేఱెను. పట్టుదలలు హెచ్చెను. సభలో గందఱగోళము కేగెను. సభలోని యే యుత్సాహవఁతుఁడో నిన్నటివలె నేడును కొప్పరపు కవి

పద్యము లాశువుగా చెప్పుననియు, ఆ చెప్పునప్పుడంబఱకుఁ గాన్పింపవలెననియు భావించి మంచి మనస్సుతోనే నాలవ కుర్చీనివేసి యుంచును. గాని యిట్లు రసాభాస యగునని భావించియుండడు. వేంకటశాస్త్రిగారైన సౌమ్యముగా నీనాలవ కుర్చీవలదు. అవధానము చేయువారే యిచ్చటఁ గూర్చుండ వలయు. ఇతరులు కూర్చుండరాదు. రేపువారిసభ జరిగినప్పుడును నంతే అని కొప్పరపువారి దూషణ లేకుండ తిన్నఁగాఁ జెప్పిన నింత కొంపలంటుకొని యుండవు. కొప్రపువారునుంగవులె కొప్ర పువారికి మాకు విద్దెలో సుప్రథితంబువార (4గు. వ్రా. 33పేజి) అని యీ మొదలైన ధోరణితో మాటాటవచ్చునా? అదివిని యెటువంటి వాఁడైన సహించునా? ఇఁక నేమున్నది? ఇసువక్క ములు వెలసినవి. శాఖాభిమానములు పులుముకొన్నవి. పరస్పర వైరములు ప్రబలినవి. పత్రికలకుఁ గడుపునిండ నన్నము దొరకి నది. మూలనున్న వాఁడు ముంగిటికి వచ్చిరి. క్రమముగా సాహిత్య చర్చలతో సంబంధములేని శాఖా దూషణములు మొండైనవి. గ్రంథములు పుట్టినవి. ఆవల తి. వేం. కవుల యవధానము ఎంతమాత్రము జయప్రదముగా జరుగలేదు. సమస్యల పూరణము సరిగా లేదు. 40 మందికి రెండు రోజులు చేసినను అధ్యక్షులు సహాయము చేయుచున్నను అవధాన మెట్లో ముగిసినది. ఈ విషయము వేంకట రామకృష్ణకవుల "అట్టహాసము" 22-24 పుటలు తెల్పును.

తి. వేం. కవుల సభకువచ్చిన కొప్పరపుకవి ఫస్టుకంపెనీ హాలులోనికి వెళ్లక తెరలోనుండియే వేంకటశాస్త్రిగారన్న మాటలు విని నేనాసనము కోరితినా? ఊరక నాయుబుసేల యెత్తుకొనవలె. నేను తన సరసన గూర్చుండదగనా? అని కోపము గలిగి యీ ప్రతిజ్ఞాపద్యములు వ్రాసి వారికంపెను.

తిరుపతి వేంకటేశ కవిధీరుల కియ్యదె విన్నపంబు కొ
ప్పరపు శతావధానులనువారలలో నొకరుండ నాత్మలో
నిరతము మీరుమున్నొసగు స్నేహము నిల్పఁగ గోరువాఁడ మీ
పరువును మాపుమాటకు జవాబు నొసంగినవాఁడ నమ్ముఁడీ

చెన్నపురంబునందు మతిచెప్పఁగ నొప్పెడిపట్టణంబులం
దెన్నఁడు మిమ్ముచూడకయె యేము ప్రసంగవశంబున న్మిము
న్నన్నన చేసినామనెడిమాట నెఱింగియు మమ్ముఁబూర్వమే
సన్నుతిఁజేసి నేటిసభశాంతము వీడి వచించుటేమొ కో

మీరున్మేమును మైత్రిని,
బేరుంగొనినారమంచు విమతు లు నడుమన్
జేరికుయుక్తులు పన్నిన,
యీరీతి నెఱుఁగ కట్టులాడందగునే.

అన్యుని సహాయమించుకయైన లేక,
పద్యమవధానమందుఁజెప్పంగలేని
మీమహాధారణాశక్తి మీకెగాక,
యెల్లవారికి నీసభ నెఱుకపడియె.

సీ. ఆశుకవిత్వంబునల్లఁబూనెదరేని,
అద్దానిమించి చేయంగలేమొ ?
అష్టావధానంబు నాచరించెదరేని,
అదానిమించి చేయంగలేమొ ?
శతఘంట కవనంబు నల్వఁ బూనెదరేని,
అద్దానిమించి చేయంగలేమొ ?
నేత్రావధానంబు నేర్వఁ జూపెదరేని,
అద్దాని మించి చేయంగలేమొ ?

ఆంధ్రమున నిన్ని యన్నిపద్యములటన్న,
నింతకాలంబులో నన్న నిందఱన్న
నిట్టి వర్ణోత్కరంబన్ననేమి వెఱపు ?
తెఱఁగు మీసంబు నిలుపంగఁ దివురుఁడింక.

చెప్పినవన్ని చేసెదము చింత యొకింతయులేదు వెఁటనే
చెప్పుఁడి యుత్తరంబు సభచేయుటొ చేయకమాఱు వ్రాయుటో
తప్పక వ్రాయఁగావలసె ధర్మమె గెల్చినటంచునమ్మి నా
తప్పాక యింతలేమి నిది ధార్మికులందఱొకింగి యుండుటన్.

గుంటూరు
20-8-1911

ఇట్లు,
కొప్పరపు వేంకట సుబ్బరాయశర్మ
శతావధాని.

ఆ జాబుకు "మాయేమాట మీయే పరువును మాపి నదో యీ విషయము విపులముగా వ్రాయుచినఁగాని మీకుఁ

దగిన యుత్తర మిచ్చుటకు వీలులేదు"అని 21-8-1911 దివా కర్ల తిరుపతి శాస్త్రిగారి పేరుతో కొప్పరపు కవిగారికి లేఖ వచ్చెను. అందుకు కొప్పరపు కవి 22-8-11 తేదీ నిట్లు వ్రాసిరి, కొప్పరపువారు కవులుగారనియు వారు మాసరసను గూర్చుండఁ దగరనియు మున్నగు విధముల మీరు సభలో నన్ను నిందించి తిరి. ఎవరు కవులో ఎవరు కారో తేల్చుకొందము.

"గురుతరలీలఁజూపె సభఁ గూర్పఁగనుంటిమికాని భాను వా పరమునఁ దక్కరారెవరు ... ఆశుకవిత్వశతావధానముల్ విరచనసేయరావలయు, వెంటనె మేమవియాచరించి ధీ వర సభ మీప్రతిజ్ఞ దెలుపంగల మీసముఁ దీయఁజేతుము...

అని వ్రాయఁగా 23-8-11 తేదీ తిరుపతి శాస్త్రిగారిట్లు వ్రాసిరి. మామీాసపు పదార్థము మీాకుఁ తెలియలేదు. ఎవరి నైన నడిగి తెలిసికొనుఁడు అది మిమ్ములఁగూర్చి చెప్పినదికాదు. అదిగాక "మీరు మాకుఁదెలిసిన యంశములలో నేక దేశ ప్రవి ష్టులు మాత్రమేనైనను మీ కోరికంబట్టి మీ సభకు రానుద్యో గింతుమేయనుకొనుఁడు. రేపిఁక నొక రాంధ్ర భాషైకదేశమగు గ్రామ్య భాషయందుఁగాని నిర్యతి గణప్రాససౌశబ్ద్యరసాభాస కవి మార్గమునంగాని యన్యత్రగాని మమ్ము జయింపుఁడని కాలు ద్రవ్వినచో మా గ్రహచార మందుకు నొడఁబడవలసినదేనా ? (గుం. ఉ. 19 పే.) ఇత్యాదిగా వ్రాసిరి.

సభకు రాకుండుట కీ యెత్తు నెత్తిరి. తెనుఁగున కొక మీాసము సంస్కృతమున కొక మీాసను నిట్లు రెండు బాసలకు

మేము కవులమని మీ్రసములుంచితిమి. ఎవరైన మమ్ము గెల్వ్ం డని ప్రతిజ్ఞ చేయుటచే తెలుగు మీ్రసము తీయింతుము. సభకు రండు అని కొప్పరపువా రన్నారుగాని, వారు ప్రతిజ్ఞ చేయకున్న ననలేదుగదా. నిర్వ్తిప్రాస కవిత్వమునఁగాని గ్రామ్య మునగాని అన్యత్రగాని యిట్లే వారు ప్రతిజ్ఞ చేసినచో దాని వారు దానికి రమ్మందురు. ఏమి యా సమాధానము? తిరుపతి వారు సభకు వత్తుమనకపోవుటచే కొప్పరపువాఁ సభ నేర్పఱు పక పోయిరి. అంత 27-8-1911 తేది తిరుపతి శాస్త్రిగారు అవధానాశు కవిత్వములపై కాలాత్రవ్విన వారు మీరుగాన సభ ముందు మీరే చేయవలె. మేముకాము. మా విషయమై మీరును మీ విషయమై మేమును అవధానపు టేర్పాటులు చేసికోవలసినదే కాని యయ్యవి సభ్యులేర్పఱువఁదగినవి కావు. ఉభయులచే నేర్పఱిచికొనఁబడిన సభ్యులు న్యాయాన్యాయము లును రసారసములును దారతమ్యములును విచారింపఁదగినవారు మాత్రమే. (సుం.ఉత్త. 19 పే) ఇత్యాదిగా జాబులువ్రాయుచు సభకాకుండఁ జేయసాగిరి.

కొప్పరపువారు అవధానాశుకవిత్వముఁకని వ్రాయఁగా తిరుపతిశాస్త్రి గారొక 'యవధానపు టేర్పాటులే చేసికోవలసి నది అని వ్రాసిరి గమనింపుఁడు. కొప్పరపువారు సభ మేము కూర్చెదమన్న నగ్రాసనాధిపతి విషయమై పేచీ పెట్టియు, సభ మీరు కూర్చుఁడన్న మీరే మాపై కాలు ద్రవ్వితిరి గాన మీరే సభ కూర్చవలెననియు తిరుపతివారు పాము చావకుండ

బడితె విఱుగకుండ వది రోజులు గడపిరి. పైగా వారు సభ చేయుదుమని చేయలేకపోయిరని శి. వేం. కవులు గేలిసేయ సాగిరి. ఆవల పెద్దలగు శ్రీ గోవిందరాజు వేంకట శ్రీనివాసరావు వంతులుగారు మున్నగు కొందఱు ఇట్టి పిచ్చి పోట్లాటలు గుంటూరులో జరుగుట గుంటూరున కప్రతిష్ఠయని యెంచి వనిగట్టుకొనిపోయి వివాదములు మానుకొనుడని శి వేం. కవులతో చెప్పిరి. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు జయంతి రామయ్యగారు శ్రీరాజామంత్రిప్రగడ భుజంగరావు బహద్దరు గారు మున్నగువారును ఉభయపక్షములవారికి జాబులు వ్రాసిరి. తల్లాప్రగడ సూర్యనారాయణరావుగారు కొప్పరపువారికి జాబు వ్రాయుచు.....మీకేల అనవసరపు కలహము. అవసరమే కల్గినదనుకొనుడు. ఎవరివలన లోటున్నదో ప్రపంచము గని పెట్టలేదా? ప్రాజ్ఞులెటింగినఁజాలదా? 'వ్యామూఢోధీమతామపి' అనునట్లు పెద్ద లొకవేళ మదితప్పి వర్తించినను మీరు తొందర పడరాదు....పెద్దల యెడ నెట్టి కొదవలున్ననువారు మీకు వందనీయులు..."అని వ్రాసిరి. ఈ లేఖ 27-9-1911 దేశ మాత ప్రకటించినది. గుంటూరులో పెద్దలు చెప్పిన మాటలం బురస్కరించుకొని శి. వేం. కవులు అదిగో కొప్పరపుకవు లొడి పోయి భయపడి శాంతింపుండని మాకు రాయబారమంపిరి. సభ పెట్టింతుమని పెట్టింపలేక పోయిరి. మమ్ము గెలువలేక పాతి పోయిరి. నేను వారి నోడించుటకు నాపని మానుకొని గుంటూ రులో కి మాసములుంటిని. నాకు మా బాఁతంబడక తప్పించు

కొని పాతిపోయిరి. వారిం బొఱిగొట్టిన పిదప గుంటూరు విడిచి వెళ్ళితిని వేంకట శాస్త్రిగారు ముద్దు పలుకులు పలికిరి. నిజమునకు తన భార్యకు నాసుపత్రిలో మండిప్పించుకొనుచు వేంకటశాస్త్రిగారు గుంటూరులో కి మాసములుండిరి. ఏమి మాటలో చూడుఁడు.

గన్నవరము సభ

శివరామశాస్త్రిపై పద్యములు

గుంటూరి సభలో, తమశతావధానమునకు గలిగిన భంగపాటును పురస్కరించుకొని తిరుపతి వేంకట కవులు తమ శిష్యుడును, అప్పటికి బాలుడునైన వేలూరి శివరామశాస్త్రిని కొప్పరపు సోదరకవులపై నుసికొల్పిరి. శివరామశాస్త్రియు బాల్యప్రాయమునే వారి నెదురించి ముందు సోదర కవులలో ప్రధములైన వేంకట సుబ్బరాయ కవిగారిని ధిక్కరించుచు తే 31-8-1911 లో నిట్లు ప్రాసెను.

చ. గంటలు కట్టికొంటివట గంటకు వందలు వేలు పద్యముల్
గెంటుదునంచు నేఁడు పరికించెద గెంటుటయెట్టిదో నినుం
గెంపెదనే వధానమున గెల్చెద నీరసధారయుఁదు నీ
ఘంటిక లూడఁగొట్టెదను కాచుకొనంగమకింపు మిత్తనిన్॥

ఈ యొక్క పద్యమునకు సుబ్బరాయ కవిగారు గన్న వరమున జరిగిన సభలో, ఈ క్రింది నాల్గు పద్యములతో

ప్రత్యుత్తరించి శివరామశాస్త్రి యూహాద్ధత్యము నడగగ్రొక్కిరి. ఆ సభలో శివరామశాస్త్రి తాను "గంటలు కట్టి కొంటివట" అన్న పద్యము ప్రాసిన శివరామశాస్త్రిగా తోపింపజేయక, నొకరి కొకరికి పత్రికలు ప్రాయుచు, నిటునటు దిరుగుచుండెను. అగ్రాసనాధిపతి యీ పత్రికల దెమ్మని చూడగా నది శివరామ శాస్త్రి ప్రాతలుగా కన్పట్టినవి. అది చూడగానే సుబ్బరాయ కవిగారికి కోపము వచ్చినది. వెంటనే వారు పద్యములు చెప్ప ప్రారంభించిరి. ఆ వాగ్ధాటికి తట్టుకొనలేక శివరామశాస్త్రి సభ నుండి వెళ్ళుచుండెను. అదిచూచి సుబ్బరాయ కవిగారు

"రోసమున్న నిజంబైన మీసమున్న
పాపపోవుట కూడదు పందవగుచు
ద్వైతవనమున పాండవోత్తముల చేత
సింధుపతి పడ్డపాట్లు గాంచెదవు రమ్మ ॥

అని వారు కోపారుణ నేత్రములతోనే యుండిరి. అంత సభ్యులు బాల్యప్రాదేశముగాన మన్నింపుడని కోరిరి. అంత వారి సౌజన్యమున కాభరణాయమానములైన యీ క్రింది పద్యములు చెప్పిరి.

చ. "జననుత శక్తిసంపద నసాధ్యులభేద్యులనైన వారితో
దన లఘుశక్తిజూడక మదంబునమార్కొనఁ జూచువాఁడికే
మన శతతాళదఘ్నమగుసట్టి మహాహ్రద పాతమాత్మ నా
శనమునుగోరి సేయుటకు సాహసికుండగు వాని బోలఁడే॥"

చ. తిరుపతివేంకటేశ కవిధీరుల శిష్యులమంచుచాటి మా
గురువులు వారటంచుననుకొన్న ప్రభాకరశాస్త్రి ముఖ్యు లి
ప్పరుసున దుర్వివాదముల పాలయి దుర్యశమున్ గడించిరే
హరహర! బాల్యచేష్ట విడనాడని నీవొకరుండు దక్కగన్॥

ఈ రెండు పద్యములైన వెనుక యీవదాంధ్ర దేశమున వ్యాప్తిలో నున్న యీ క్రింది పద్యము జెప్పిరి.

ఉ. ఆశలడంగి నీగుణులయంతటివా రెవిరింపలేక యీ
వేశము దక్కయుండిరిక పిన్నవు కాగలవాడ విప్పుడీ
యాశుకవీంద్రసింహముల కాగ్రహమున్ గలిగింపకోక వ
చ్చా! శివరామశాస్త్రి సుగుణాఢ్యుడవై యశమున్ గడింపుమా॥

ఈ గన్నవరమునందు శివరామ శాస్త్రిగారిని గూర్చిన విషయములన్నియు 10-9-1911 తేది మనోరంజనిలో ప్రకటితములైనవి. "వేంకట రామకృష్ణ భారతము" వస్పశము 82-85 పుటలలో పై వ్రాతికాంశములన్నియు ముద్రింపబడినవి.

శివరామశాస్త్రిగారిని జూచుటతోడనే అప్పటికప్పుడు వెల్వడిన యీ పద్యములలో నెంత కవితా సంపదగలదో ఇంచుక యోచింపుడు. ఆశలడంగి యను పద్యమున శ్లేషలు వ్యంగ్యములు వాత్సల్యాది భావరసములు తొక్కిసలాడు చున్నవి. పిన్నవు. నీవు చిన్నవాడవు. కాగలవాడవు వృద్ధి కావలసినవాడవు. పిన్నవు కాగలవాడవు. చిన్నతనమును

బొండెదవు మమ్మోదిర్చినచో ననియు భావము. వశ్చా అబ్బాయీ అని వాత్సల్యముతో బిలుచుట. దానికి దూడ అనియు నర్థము గలదు. మేము సింహాములము. నీవు దూడ వనియు స్ఫురించును. సుగుణాఢ్యుఁడవుగమ్మ. అందువలన యశము చేకూరును. ఇది ఆశీర్వాదమునగును. అనుశాసనము నునగును. ఉపదేశమునునగును. ఆశలడఁగి, నీగు = తొలఁగుము. మమ్మోదిరింపకు. ఉరు శబ్దమునకు మేరుపర్వతమని అర్థము. ఉరులయంతటివారు = మేరుపర్వతములవంటి గొప్ప పండితులే యెదిరింపలేక గర్వించ ఉద్రేకము నడంచుకొని తప్పుకొనిపోయిరి. అనియునర్థము. నీగురులగు తిరుపతి వేఁకటకవులంతటివారును అని స్ఫుటముగా దోచునర్థము. ఇత్యాదిభావములెన్నియేని ఈపద్యమునఁగలవు. ఆశువుగాఁ నిట్టి పద్యముల నభ్యాసముగా చెప్పుట సామాన్యులకుఁ దరమా?

ఐదవ ప్రకరణము

శతావధానములు

తిరుపతి వేంకటకవులవలె, కొప్పరపు సోదరకవులు ననేక శతావధానములు చేసియున్నారు. అయినను కొప్పరవువారి శతావధానములు కొన్ని [1]ముద్రితములయ్యును వ్యాప్తిలో నుండకపోవుటచేతను, కొన్ని యముద్రితములై యుండుటచేతను, కొన్ని లభ్యములుకాకపోవుటచేతను, కొప్పరపుకవుల పేరు నల్గడల వ్యాపింపలేదు. పోలవరము రాజావారి ప్రాపకమున, తిరుపతి వేంకటకవుల శతావధానసార మచ్చుపడుట - ఆపైని దేశమున, నవి వారి శిష్యులమూలమున ప్రచారమగుట - మొదలగు హేతువులచే తి. వేం. కవుల పేరు నల్గడల వ్యాపించినది. ఆధునిక వాఙ్మయచరిత్రకారులును తమ కర్తవ్యమును నిష్పాక్షికముగా నెఱవేర్చరైరి. అయినను స్వతంత్రప్రతిభాసంపన్నులగు కొప్పరపువారి శతావధానచాతుర్యము కొంతకాలము మఱుగు పడినను, కొంతకాలమునకైన నది సాహిత్యవీథిని ప్రకాశింపక పోదు.

ఈదృష్టితోనుపలబ్ధములైన కొప్పరపువారి శతావధానములు పరిశీలింపగా, "ఆంధ్ర సాహిత్యచరిత్రలో శతావధాన

---

(1) కొప్పరపు సోదరకవుల శతావధానములను - ప్రథమ ద్వితీయ భాగములు అను రెండు భాగములుగా శ్రీ కుంటముక్కుల వేంకటజానకీ రామశర్మగారు క్రీ. శ. 1963 లో ప్రకటించినారు.

చరిత్రయందు కొప్పరపు సోదరకవులకు తిరుపతి వేంకటకవులను మించిన స్థానము గలదు." అని నిర్వివాదముగా నిరూపిత మగును – ఇక వాని వివరణము.

సోదరకవు లవధానములుచేయుట కెప్పుడు ప్రారంభిం చిరో మనకు సరిగా తెలియలేదు. కాని వారు క్రీ. శ. 1908 నాటికే అష్టావధానాదికములు చేయుచున్నట్లో క్రింది యంశము వలన దెలియుచున్నది.

21-2-1960 తేదిని కొప్పరపు వేంకట సుబ్బరాయ కవిగారి ఏకైక పుత్రుడు సీతారామప్రసాదరావు గుంటూరిలో విద్వత్కవిమండలి సమక్షమున అష్టావధానము చేసినప్పుడు అష్టావధానాంతమున నాతని ప్రశంసించుచు శ్రీ కుంటముక్కుల వేంకట జానకీరామశర్మగారిట్లు చెప్పినారు.

చ. జనకుని సుబ్బరాయకవి చంద్రుని అష్టవధాన కార్యమం
దున నొకపృచ్ఛకుండనయి తొల్లి సుఖించితి వడ్లమూడిలో (1908)
దనరగనేడు తావకవధానమునందిట పృచ్ఛకుండనై (1960)
తనివిని జెందగల్గితి యథార్థము మత్కృత పుణ్యమెట్టిదో॥

దీనిని బట్టి క్రీ. శ. 1908 ముండే వారవధానములు చేయుటకు ప్రారంభించిరని చెప్పనొప్పును–

శ్రీ వేంకట జానకీరామ శర్మగారు, 1908, 1960 లో పృచ్ఛకులుగా నుండుటయే కాక ఈనాటికిని 1972 లో కూడ


కొప్పరపు సోదరకవుల యశశ్శరీరములను వాఙ్మయాక్షర రూప మున ప్రకాశింపజేయుటకు బద్ధకంకణులై యుండుట నవ్యాంధ్ర సాహిత్య జగత్తుల నపూర్వమైన సారస్వత సన్నివేశము నంస్మ రణీయమొట్టము.

శతావధానములు

తిరుపతి వేంకటకవులు – కొప్పరపు సోదర కవులు

తిరుపతి వేంకట కవుల శతావధానములకు కొప్పరపు వారి శతావధానములకు నెంతో భేదమున్నది. కొప్పరపు సోదరకవు లొక శతావధానము చేసిన తరువాత, వ్యవధి లేకుండ మఱియొక శతావధానము చేసెడివారు. బొప్లుల్లో 15-10-1911 తేదిని శతావధానము చేసి – కాలవ్యవధిలేకుండ గానే విశదలలో 15-10-1911 తేదిని శతావధానము చేసినారు. శతావధాన చరిత్రలో నిట్టిది అపూర్వము, అద్భుతము అని చెప్పవచ్చును. 1911 అక్టోబరు 1-2 తేదీలలో గుంటూరులో శతావధానములు చేసి మఱి పదుమూడు దినములకే చీరాలలో శతావధానము చేసిరి. ఇంత శీఘ్రగతిని శతావధానములు చేయుట తిరుపతి వేంకట కవుల అవధాన చరిత్రలో మృగ్యము.

రెండవది – కొప్పరపు సోదరకవుల శతావధానానంతర మున, కవిపండితులు పద్యరూపమగు [illegible] అట్టివానిని కొన్ని మద్రాసు శతావధాన [illegible] యుదాహరించినాను. తక్కిన శతావధానములు నెఱి పోక



వుడు, కవిపండిత పద్యప్రశంసలుండెడివి - అవి ముద్రితములై నవి - కాని గ్రంథవిస్తరభీతి నిందు చేర్చలేదు - తిరుపతి వేంకట కవుల అవధానానంతరమున కవిపండితులు ప్రశంసించినట్లుగా నేమాత్రము నూచనలు లేవు - అసలు నేను ముందువ్రాసినట్లు వారు కవిపండితుల సమక్షమున, శతావధానములు చేసినారా? అన్నది సందేహమే. చేయలేదనుటయే నిశ్చితము.

మూడవది - సోదరకవు పృచ్ఛకులు చాలమంది మంచి సంస్కారము గలవారగుటచే, క్లిష్టమగు సమస్యలను సన్నివేశములను నిచ్చి, అవధానకవులను పరీక్షించెడివారు. సోదరకవులు వానిని సద్యస్స్ఫూర్తితో రసవంతముగా పూరించి, పద్యములు చెప్పెడివారు - తిరుపతి వేంకటకవులు పూరింపలేని, కిష్టసమస్యలను కొప్పరపువా రత్రమముగా పూరించెడివారన్న విషయము గుంటూరిలోని తిరుపతి వేంకటకవు లొనర్చెడి 19-8 '911 సభలోనే తేలినదన్నచో వారి యకుంఠితశతావధాన సామర్థ్యము మనము గ్రహింపవచ్చును.

నాల్గవది - కేవలము తిరుపతి వేంకటకవుల యవధాన కవితవలెగాక, కొప్పరపువారి శతావధానకవిత రసభావ వర్ణనాత్మకమై యుండెడిది.

అయిదవది - కొప్పరపు సోదరకవుల శతావధానము లన్నియు వారు చేసినవెంటనే, పత్రికలు వానిని ప్రకటించుట గాని, లేదా అవధానమును చేయించిన వారు వెంటనే ప్రకటిం

చుటగాని జరిగెడిది. తిరుపతి వేంకటకవుల యవధానము లా కాలమునాటి ఏ పత్రికలందు ప్రకటితము కాలేదు. వారు పత్రి కల కంపెడివారుగాదు. తరువాత తమ అవధానములను తామే స్వయముగా ముద్రించుకొనిరి. కాని యవి యిపుడు లభ్యమగు టలేదు. వారియవధానములలో వా రెట్టిప్రతిభ ప్రదర్శించినారో? ఎట్టి సమస్యలను పూర్తిచేసిరో ? ఎట్టి వారధ్యక్షులో? పృచ్ఛకు లెట్టివారో ? సభ్యు లెట్టివారో ? మనము గ్రహించుటకవకాశము లేదు. ఇంతటితో నీవిషయమూ గలేదు. తిరుపతి వేంకటకవులూ, తమ యవధానములోని కొన్నిపద్యములను మాత్రమొక పుస్త కముగా ప్రకటించి దానికి "శతావధానసారము" అని పేరిడిరి. దీనినిబట్టి వారి శతావధానములలో సారవంతములైన వద్య ములు "కొన్ని" మాత్రమే గలవనియు, తక్కిన యవధానభా గములన్నియు నిస్సారములనియు, ప్రకటనయోగ్యములు కావ నియు వారే స్వయముగా నంగీకరించిరని మనము నిర్ణయింప వలసియున్నది. పైగా వారు గుంటూరు వేమవరము మున్నగు తావుల సభలంబట్టిచూడ నొక్కదినమునసే శతావధానముచేసి యున్నట్లును లేదు. రెండుదినము లవధానము చేసినచో అవ ధానశక్తిని గణింపవీలు లేదు.

అద్యతనాంధ్రవాఙ్మయ చరిత్రలో శతావధానచరిత్ర వ్రాయవలెనన్న తిరుపతి వేంకటకవుల శతావధానములనుగూర్చి ఏ విశేషములు వ్రాయవలెనో విమర్శకులు తెలుపుదురుగాక !

ఇక సోదరకవుల శతావధానములలో శ్రీకారము మొదలుచిత్తగించవలెను వజ్రకుగల పద్యములన్నియు రసగుళికలే – వారి యత్యద్భుత శతావధాన ప్రతిభను ప్రదర్శించునవియే అయినను, గ్రంథపరిమితి ననుసరించి మచ్చునకు పద్యము లుదాహరించి, వారి శతావధానములను సంగ్రహముగా దెలుపుచున్నాను. వీనిని చూచిన, నేను పైని వ్రాసిన విషయముల యందతిశయోక్తి ఏమాత్రము లేదని సాహిత్యలోకము గ్రహింపగలదు.

శతావధానములు

(కాలక్రమమునను సరించి)

చెన్నపురి — క్రీ. శ. 1910.

1) శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవాలయ శతావధానము.

2) ,, ,, శతావధానము.

3) భాష్యకారభవన శతావధానము.

4) రామానుజకూట భవన శతావధానము.

వివరములు లభ్యముకాలేదు. తరువాతివి.

కొప్పరపు విజయ ధ్వజము

5. బాపట్ల శతావధానము

అనుకవితా సామ్రాజ్య పట్టాభిషిక్తులైన కొప్పరపు కవులు తెలుగు దేశమున విజయ ధ్వజమెత్తి, 15-9-1911 లో బాపట్లలో శతావధానము జరిపిరి.

"ప్రాపై పల్లెల పట్టణంబుల ధరాపాలుర్ కవుల్మెచ్చఁగా
నైపుణ్యంబును జూపఁజేసి జయమున్ ద్రవ్యంబుఁ జేకూర్చుచున్
మాపట్లున్ దయనించుదేవివని నిన్ భావంబునన్నిల్పి యీ
బాపట్లం జరుపంగఁ బూనితిసభన్ బాలింపు కాత్యాయనీ ?

అని ప్రారంభించి, శతావధాన మమోఘముగా గావించిరి.

ఇందు సమస్యా పూరణములు సమయస్ఫూర్తిని ప్రకటించుచు సరసముగా నున్నవి.

సమస్య: కోడెలతోడడీకొనియుఁగూలెఁగదామునలెద్దులొక్కటన్
పూర్తి :

వాఁడితొలంగి దేహబలవైభవమున్ మతి బుద్ధి శక్తిమున్
గూడఁ దొఱంగి దుష్కృతులు కొందఱు సత్కృనిసింహపోతముల్
పోఁడిమిఁ జూపఁగా నెదిరిపోరి యడెంగెడునట్టుగాఁగ నా
కోడెలతోడ డీకొనియుఁ గూలెగదామున లెద్దులొక్కటన్.

ఈ సమస్యా పూరణమున ధ్వనిగలదు. [1]కోడెలు—కొమ్మరపు సోదర కవులు—ముసలెద్దులు తిరుపతి వేంకట కవులు వారిద్దరు సోదర కవులకన్న చాలా పెద్దవారు.

సమస్య: తల్లి తల్లి మగఁడు తల్లియయ్యె
ఆ. వె. మోహినీ స్వరూపమున నొప్పు హరి తోడ
భవుఁ డు కలయఁ బుట్టె భైరవుండు
దాన భైరవునకుఁ దండ్రి యయ్యె; శివుండు
తల్లి తల్లి మగఁడు తల్లి యయ్యె.

---

1. బాపట్లలో తిరుపతి వారి శతావధానమెట్లు భగ్నమైనదో తరువాతి ప్రకరణములో గలదు.

శతావధానమైన మరునాడు బాపట్లలో ఆశుకవితా ప్రదర్శన సభ జరిగినది. అత్యద్భుత కవితాధారచే, గంటకు 480 పద్యములు చెప్పిరి. నూటపదార్లు బంగరు పతకము లిచ్చిన వెనుక మఱి యేబది పద్యములు చెప్పిరి.

బాపట్లలో సోదర కవులు తమ యాశుకవితా విజయ ధ్వజమును గూర్చి యిట్లు చెప్పి పొరులను వీడ్కొనిరి.

వేంకట సుబ్బరాయ కవి.

ఉ. వైరులు దుర్విచారులయి వాగి కడుంగడు నిందసేయ భా
షా రుచిరత్వమేర్పడఁగ సత్య మసత్యమెఱుంగఁ గోరి మే
లారసి యస్మదీయ విజయధ్వజసంస్థితి నొప్పి సద్యశో
భారము గొన్న భావపురవాసులఁ గాంచన వాసుఁడేలుతన్.

వేంకట రమణకవి.

మ. అజరాధీశ దిశాసరి ద్వీటతటోద్యద్దేవ భూజంబవై
భజమానార్య కదంబవై తనరునో బాపట్ల పూరిందిరా!
రజ నిశాస్యసతంబు సోదరకవీంద్రస్థాపితంబైన దౌ
విజయస్తంభముఁ బ్రోవుమీ త్రిజగతీవిఖ్యాతి దీపింపఁగాన్.

6. విశదల శతావధానము

బాపట్లలో శతావధానము జరిగిన మఱి రెండుదినములకే విశదలలో 17-9-1911 తేదిని శతావధానము జరిగినది.

విశదలలో శ్రీ మల్లేశ్వర దేవాలయమున ఆలయ సంస్థా పకులు, అత్యుదారులునైన శ్రీ చెరుకూరి తిరువతిరాయ మహా

శయు డీ శతావధానము నేర్పాటు చేసెను. ఈ శతావధాన మహాసభకు నా కాలమున నాంధ్ర జాతీయ నాయకులుగా ప్రసిద్ధికెక్కిన శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారధ్యక్షత వహించిరి. గుంటూరి నుండి కవి పండితు లనేకు లరుదెంచిరి.

ఖనిది, సమస్యాపూరణములు, నవ కల్పనలు గలవు. వృచ్ఛకులందఱును సంస్కారులేయగుట యీ శతావధానము నందలి ప్రత్యేకత.

సమస్య :-

తల్లిమగండు తండ్రియనితల్పక కూడియుసాధ్వియయ్యెడిన్,

పూర్తి.

తల్లి ధరిత్రిసీతకు యథార్థము శ్రీహరి యాధరిత్రికిన్
వల్లభుఁడయ్యె నాహరియు వర్ణితలీలను రాముఁడయ్యె నా
హల్లకపాణి సీత, విభుఁడైతగు రాముని యోగ్యవేళలన్
తల్లిమగండు తండ్రియని తల్పక కూడియు సాధ్వియయ్యెడిన్.

సమస్య : మాయాతి - నాయాతి - నయాతి, యాతి

అను పదములు వరుసగా నాల్గు చరణములలో నొక్కొక్కటిగానిమిడ్చి కృష్ణపరముగాఁ బూర్తి చేయవలె. ఈపూర్తిలో సోదర కవుల యుభయభాషా పాండిత్యము వ్యక్తమగుచున్నది.

పూర్తి :

"మాయాతి"స్థిరవృత్తిఁ గృష్ణుఁ డన దుర్మానారి మీనవ్రజా
"నాయాతి "స్ఫుటశక్తిఁజూపి తనరెన్ నారాయణుం డాతఁడో
యాయుష్మంతుఁడ!తా"నయాతి"మతినయ్యాద్యంబరుంగొల్చినన్
శ్రేయంబబ్బుజ 'యాతి' కీర్తిగరిమం జెందున్నరుండెయ్యెడన్.

ఈ శతావధానానంతరమున విశదలలోని మల్లీశ్వర స్వామివారినిఁగూర్చి, 13 పద్యము లాశుధారగా జెప్పిరి. కొప్పరపువారి యాశుకవితలో తెలుగు పద్యములే హెచ్చుగా నుండును గాని, దీర్ఘ సమాసములతో వారు కవితా రచన చేయలేరని, యొక అపోహ కొంతమంది కుండెడిది. అట్టి యూహను పటాపంచలు చేయుటకై పై స్తుతి పద్యములలో సంస్కృత సమాస రచన చేసిరి. మచ్చునకు రెండు పద్యము లుదాహరించుచున్నాను.

మ. శరడిండీరపటీర శుభ్ర సరసీజాతాచ్ఛ పత్రాదితే
య రసారట్ శరదబ్ధ హీరదర పంచాస్యారవాటీపయ
శ్ఛర ధీరాభ్ర తరంగిణీలహరికా సంక్రందనాశ్వక్షపా
కర నీకాశ కనత్స్వరూప! త్రిజగత్కల్యాణ! మల్లీశ్వరా.

మ. సరసీజాసన శక్రముఖ్య దివిషత్సం ఘోత్తమాంగస్థభా
స్వర రత్నస్థగి తోరు భూరి ముకుటీశ స్తద్యుతిచ్ఛన్న సుం
దర వాతాశన రాజమండనలసత్పాదార విందా! బుధా
దర చారిత్ర! దినేశ సోమశుచినేత్రా; భర్గమల్లీశ్వరా.

7. గుంటూరి శతావధానము

విశదలలో జరిగిన మఱి పదమూడు దినములకు (1-10-1911) గుంటూరిలో శతావధానము జరిగినది. ఈ

శతావధానము, రెండు దినములు జరిగినది. అవధాన మధ్య మున నవధాని శిరోభారము వలన బాధపడుచుంటచే నాగా డావఁబడి రెండవనాడు జరుపబడినది. వీబది యొక్క మంది పృచ్ఛకులతో నీ శతావధానము సంపూర్ణముగా నిర్వర్తింప బడినది. పృచ్ఛకులండఱు విద్వత్కవులే.

ఈ శతావధాన సభకు పూర్వమే కొప్పరపు సోదర కవులకు, గుంటూరి పురజనులు "కుండిన కవిహంస" అను బిరుద మొసగిరి. కాని, ఆ బిరుద మాశుకవితా ప్రదర్శనమునకే యీయబడినది. వీరు శతావధానము చేయగలరా లేరా అన్న సందేహ మింకను కొంతమంది పురవాసుల కుండుటచేత, నీ సభ యేర్పాటు చేయబడినది ఈ యవధానము వేంకట సుబ్బరాయ కవిగారొక్కరే చేసిరి.

మొదటి దినమున—శ్రీ పాటిబండ వేంకటరమణయ్య అధివక్తలు
(పండితులకెల్లఁగైదండ పాటిబండ అని ప్రసిద్ధికెక్కినవారు.

రెండవ దినమున—శ్రీ వంగిపురము కృష్ణమాచార్యులుగారు
(కళాశాలా సంస్కృతాంధ్రభాషాశాఖాధ్యక్షులు)అధ్యక్షత వహించినారు. ఇందుపృచ్ఛకులు కోరిన వానిలోనే యొక్క దానిని గాదని నిరసింపక అన్నిటికి జవాబులు చెప్పిరి.

ఈ యవధానమున సమస్యలతోపాటు నవీన కాలము నకు సంబంధించిన విషయములు గలవు. కొన్నిమాత్రము దాహరించెదను.

క ల ము.

సీ. కరము ద్విజిహ్వాల గరిమగాంచుటఁ జేసి
యత్యుగ్రఫణి రాజమనఁగ వచ్చు-
నెమ్మి సువర్ణఁబు నిర్మించుటను జేసి
యల శమంతక రత్నమనఁగ వచ్చు
నిలోదకంబుచే నెగడుచుండుటఁ జేసి
యల యమునానది యనఁగ వచ్చు
మంచిచెడ్డల నొక్క మాడ్కినుండుటఁ జేసి
యాత్మార్థ విజ్ఞాని యనఁగ వచ్చు.

గే. కాగితములను నదులపై గ్రాలు చుంటఁ
గలమనఁగ వచ్చుఁ గాన నీకలము మహిమ
మిట్టిదని వర్ణన మొనర్ప నెవరితరము
రమ్య కారుణ్య గుణసాంద్ర ! రామచంద్ర!

ఇందలి భావములన్నియు స్వాభావికములు, మనోహరములు, మంచిచెడ్డ రెండును వ్రాతలలో నొక్కరీతిగా నుండును. గాన "కలమాత్మార్థవిజ్ఞాని"యనుట అపూర్వ కల్పన.

ప్రశ్న :- గోలకొండ, పూలదండ, కొత్తకుండ, మూలముండ అను పదములు వచ్చినట్లు రామాయణ కథ చెప్పవలె.

శా. నీనాథుండన'గోల కొండ'పయి నెంతేనుండు నవ్వారితో
నీనాఁ డంబుధిదాఁటివచ్చు నెఱుఁగండేమందు నా రాఘవే
ర్వీనుం డిప్పెద 'పూలదండ'పయిఁ బైరే 'కొత్తకుండ'ంగగె
ల్వ్వానన్ రా మని'మాలముండ'దనుఁ బెట్లో తెల్పుమందోదరీ.

ఈ శతావధానానంతరమున నితర కవులు చెప్పిన పద్యములు శతావధాన చరిత్రకు చాల ముఖ్యమైనవి. ఈ సభలోనే కొప్పరపు సోదర కవులు తెలుగున శతావధానమునకు చారిత్రకముగా సంపూర్ణ పరిణతి నాపాదించినారని ప్రకటితమైనది. వీరి శతావధాన కవిత యఖిల కవిపండిత శిరోధార్యమని స్తుతింపబడినది.

క్రీ. శ. 1911 నాటికి ననగా నీ సోదర కవుల శతావధానము నాటికి, తిరుపతి వేంకటకవులు రెండు దశాబ్దులుగా శతావధానములు సలిపినారు.[1] అయినను, కొప్పరపువారి మూలమున దానికి పరిణతి వచ్చినట్లుగా నానాటి పండిత కవులు వెల్లడించిరి.

సుప్రసిద్ధ చారిత్రక విమర్శకులు, పరిశోధకులు, పండితులు,

శేషాద్రి రమణకవులు

సి. చరిగొండ ధర్మాఁడన్ సత్కవి చంద్రుండు
నవకంపు మొక్కను నాటినాఁడు.
భట్టుమూర్తి యనెడు పండిత మాన్యుండు.
పాలు పొందఁగా నీరు పోసినాఁడు.

---

1. చూడుడు నా తిరుపతి కవుల సాహిత్య సమీక్ష-విమర్శన వ్యాసము భారతి సం. 43 సం. 9 పుట-56

ఆట మాడ భూషి వేంకట సత్కవీంద్రుండు
పెంపొందఁగా నల్లు పెట్టినాఁడు
తిరుపతి వేంకటేశ్వరు ననశ్వరముగా
సదమల కృపతోడ సాకినార

గీ. లబ్ధిదగుని శతవధాన మనెడి లతిక
సరసఁ గొప్పరపుంగవీశ్వరుల చేతఁ
బుషితయై విరులఁ దగెఁ దత్ఫల్ల సుమము
ఖిల వేదులు దాల్చెద రౌదలలను

చ. "ఒనరఁగ మిన్నుముట్టుగతి యోజనఁజేసియు వ్యర్థవాక్కులన్
జొనుపకశ్లేషఁగూర్చిమృదుసూక్తులఁగైత రచించుపూర్వపుం
ఘనుల ప్రబంధశైలిని సుఖంబుగ నీకవు లాక్రమించిరం
చును వచియించుటల్ సహజసూక్తియె దబ్బరకాదు కాదిలన్

అని యీ సభలో ప్రకటించినారు.

8. చీరాల శతావధానము

చీరాల శతావధాన సభకు సంస్కృతాంధ్రభాషా పారంగతులు, శాస్త్రవేత్తలునగు [1] శ్రీ ముక్తినూతలపాటి గోపాలకృష్ణయ్యగారు అధ్యక్షత వహించిరి. ఈ యవధానమున విశేషమేమనగా నంతకుముందు బాపట్ల సభలో తిరుపతి వేంకటకవులు

---

1. వీరును శాస్త్రి నామధేయులగు నియోగులు. గొప్ప మానసిక శాస్త్రిజ్ఞత్తలు, శాస్త్రిజ్ఞులు పండితులు (చూడుడు నియోగి సర్వస్వము ఉపోద్ఘాతఖండము;

పూర్తిచేయలేని, సమస్యలు, కల్పనలు, సోదరకవు లీ చీరాల సభలో పూర్తిచేసి, సభ్యులను మెప్పించిరి. దేవీస్తుతి చేసిన తరువాత శ్రీ బెల్లంకొండ రామరాయ కవీంద్రులనిట్లు స్తుతించిరి.

సీ. అత్యుగ్రకుకవి పంచాననంబులు పలా
యనమంద శరభాంకమందినాఁడు,
సకలాభినుత శబ్దశాస్త్ర పారావార
మున కగస్త్యఖ్యాతిఁ బూనినాఁడు
ఆఖిలాగ మాంత రహస్యార్థమునకు ది
వ్యాంజనమను ప్రజ్ఞనందినాఁడు
భవ్య బెల్లముకొండ వంశ వంశమునకు
ముక్తాఫలంబనఁ బొసఁగినాఁడు.

గీ. శిష్యసమితికి విద్యలు చెప్పినాఁడు
గురు యశంబంది నాఁడు శ్రీ కొండవీటి
సీమకాభరణంబనఁ జెలఁగినాఁడు
రామ రాయాఖ్య సుకవిసుత్రామఁ డిపుడు.

సమస్య :

మాద్రియు దోగ్ధృతంగనె హిమాద్రియుఁదర్ణకమయ్యెనయ్యెడన్.

పూర్తి :

రుద్రపువ్యాధి లోకములఁ జొచ్చి చికాకును జేయుచుండఁగా
భద్రము లిచ్చు నోషధు లపారముగాఁగొన ధేనువయ్యె ని
ర్భద్రగతిన్ వసుంధరయుఁ బ్రేముడి నాపృథు నామధైర్య హే
మాద్రియు దోగ్ధృతంగనె హిమాద్రియు తర్ణకమయ్యెనయ్యెడన్.

ఈ సమస్యాపూర్తి సోదర కవుల యపూర్వ ప్రతిభను వ్యక్తము చేయుచున్నది.

తర్ణకమనగా, లేగదూడ. దోగ్ధయనగా పాలుపితుకు వాడు. మాద్రి ఇచ్చట హిమాద్రి, అనగా మంచుకొండ లేగ దూడ యైనది. దీనిని పురస్కరించుకొని, సోదర కవులు కాళి దాసు కుమార సంభవమునచేసిన హిమవద్వర్ణనలోని యీక్రింది శ్లోకభావమును సంపుటీకరించి పూరించినారు.

"యం సర్వశైలాః పరికల్ప్యవత్సం
మేరౌ స్థితేదోగ్ధరి దోహద క్షే
భాస్వంతి రత్నాని మహౌషధీశ్చ
పృథూపదిష్టాముదు హుర్ధరిత్రీమ్". ప్రథమసర్గ 2 శ్లో.

1. కరోమి. కవయామి, వయామి, యామి, అనుపదములు వచ్చునట్లు విష్ణుస్తుతి.

మ. గరిమన్నిల్ప'కరోమి'టారివలె గుల్కన్ సాగెదుర్మేధ దీ
వరహృత్సాం'కవయామి'కుండు నిశఁబ్రోవంజూచినట్లేయు బో
ధ రహింపంగను,దే'వయామి'డిని బొందం జేయకేయెందుశ్రీ
ధర'యామి'న్యధిపాన్వయేశ! సురవంద్యా!కృష్ణ భక్తావనా!2.

సంస్కృత క్రియలను తెలుగుతో నింత పొందికగా సునాయాసముగా గూర్చి యర్థస్ఫురణ గలిగించు పై పద్యము హృద్యమై యున్నది. వశ్యవాక్కులకు గాని యిది దుర్ఘటము. తిరుపతి వేంకటకవు లిట్టి రచనలు వధానమున చేసియుండలేదు.

9, 10 పంగిడి గూడెము శతావధానములు

మతుకుమల్లి నృసింహ విద్వత్కవిమణిచే, చెన్నపురీ విలాసము చెప్పించిన ఉత్తర వల్లూరు సంస్థానాధీశ్వరులు, శ్రీ రాజా బొమ్మదేవర నాగన్ననాయుడు బహద్దరు వారి పౌత్రులగు శ్రీ రాజా నాగన్న నాయుడుగారు, కొప్పరపుకవుల శతావధాన ప్రతిభవిని క్రీ. శ. 1920 సంవత్సరమునను, 1921వ సంవత్సరమునను రెండు శతావధానములు వారిచే చేయించిరి. ఇవి రెండును వారినివాసస్థలమగు పంగిడిగూడెము నందు జరుగుటచే _ వీనికి "పంగిడిగూడెము శతావధానములు" అని పేరు గలిగినది.

నాగన్న ప్రభువు శరన్నవరాత్రములలో దేవీపూజ చేయుచు దీక్షతో నుండెడివారు. విజయదశమినాడు కవిపండిత సత్కారము చేసెడివారు. మొదటి శతావధానము రౌద్రి (1920) శరన్నవరాత్రముల సందర్భముననే జరిగినది. ఈ శతావధాన ప్రారంభమున, యిష్టదేవతయగు దేవిని సోదరకవు లిట్లు ప్రార్థించినారు.

సీ. ఏయంబ శిరుదంబు నిప్పించె దొలుదొల్త
మణికొండ భూపాల మౌళిచేత
నేదేవిజయ ఘంటికాదుల నిప్పించె
మద్రాసు బుధ శిరోమణులచేత

నేతల్లి వేయినూర్లిప్పించె ఘటికా ద్య
యిని పీఠికాపురాధీశుచేత
నేమాత జయకేతు వెత్తంగఁ బతకంబు
లిప్పించె బొలవరేశుచేత.

గీ. ఏ ప్రసువు భుజగేంద్రాది సుప్రసిద్ధ
నృపులచే జయబిరుదాదు లీయఁజేసె
నట్టి మదుపాస్యశ్రీశవజ్జాస్య నేడు
కూర్మిఁ దళుకొత్త జయమొనఁ గూర్చుఁ గాఁత.

కొండ, కుండ, మఁడ, దండ, అనుశబ్దములు పాదాంత
ముల యందు వచ్చునట్లు శ్రీ రాజావారి కాశీర్వాదము.

గీ. విజయదశమినిఁ బూజల వెలయుకొండ
పట్టి యనురక్తి జూతనో ప్రాశ్నికుండ
నుకృతి మణి నాగభూజాని సుకవిమండ
లంబు గణియింపఁ గొనుత శ్రీలక్ష్మిదండ

ఈ యవధానమున, 61 మంది పృచ్ఛకులు గలరు. ఇందు సమస్యలతోపాటు మంత్రుల ప్రశంసయుండుట విశేషము.

సమస్యలు

సమస్య.

జలము జలమ్ములోఁగలిసి సంతమసంబున గ్రమ్మె దిక్కులన్.

పూర్తి.

కలకలాడు పద్మని వికాసము పీడగఁ గల్వ చెల్వమేల్
కొలకొలాడ, రేచెలి చకోరముతోఁ గనులెత్తజక్కవల్
వలవలాడ నయ్యానునిబాయుట కేడ్చుదినాంబుజాళిక
జ్జలముజలమ్ములోఁగలిసిసంతమసంబునగ్రమ్మెదిక్కులన్.

మంత్రులు

తిక్కనమంత్రి

మ. ఘనుఁడై పంచమవేదనామక మహాగ్రంథంబు నిర్మించివి
శ్వనుతాత్యద్భుత ధీసమర్థతఁ గనిబ్రహ్మాంశముం జెందెన
న్య నృపస్వీకృతరాజ్యమున్ మనుమసిద్ధ్యాయ త్తముంజేసెఁది
క్షనమంత్రీశ్వరుఁడమ్మహాత్మునెనయంగాలేఁమంత్రిప్రభుల్

యుగంధర మంత్రి

మ. పరసేనాబల దోర్బలోన్నతులచే బందీకృతుండైనయ
న్నరనాథుండు ప్రతాపరుద్రుఁడు నిజౌన్నత్యచ్యుతింజెందన
య్యరి సామ్రాట్కృతసత్కృతింబొరయలోకాశ్చర్యకార్యక్రమ
స్మరణీయుండెవఁడ య్యుగంధర మహామంత్రీంద్రుఁ
డెన్నఁదగున్.

తిమ్మరుసు మంత్రి

మ. పురుహూతప్రతిమాన శ్రీనరస భూపున్ మెచ్చఁగాజేసి త
ద్వర సౌజన్యమునఁ, తన్మహీశ్వరత తేవం గృష్ణరాయావ సి
శ్వరుఁ డొందం గవిరాజ కీర్తిరమలన్ వర్ధిల్లఁగా సల్పుతి
మ్మరుసున్మంత్రికులావతంసుజగతీమాన్యున్నుతింపందగున్

పంగిడి గూడెము - ద్వితీయ శతావధానము

అద్వితీయ సంపూర్ణ శతావధానము

దుర్మతి సంవత్సరమున (1921) శరన్నవరాత్ర దేవీ పూజా మహోత్సవ సందర్భములో నాగన్న ప్రభుని పూజా మంటపమున-నూరుమందికి, కొప్పరపు సోదర కవు లవధాన మొనర్చిరి. నూరుమంది పృచ్ఛకులకు, అడిగిన ప్రశ్నములకు వెంటనే పద్యరూపమున ప్రత్యుత్తరమిచ్చి, అవధానానంతర మున-నూరు పద్యములను తిరిగి విన్పించినారు. ఇట్టి యవధాన మవధానచరిత్రలో నపూర్వము-నద్భుతమునని చెప్పవచ్చును. ఈ వధాన పద్యములన్నియు నాగభూపాలునికే సంబంధించినవి యగుటచేత, నీ యవధానమును "నాగభూపాలీయము" అన వచ్చును.

శతావధాన ప్రారంభమున తమ కుపాస్యదైవమగు శ్రీ దేవి నిట్లు సంస్తుతించినారు.

శా. శ్రీమద్దివ్యశతావధాన శుభగోష్ఠిశ్రేష్ఠముల్గాంచి ప్ర
జ్ఞా మాన్యుల్ కవి పండితోత్తమ రసజ్ఞక్ష్మావరుల్ హర్షసా
న్నిధ్యమ్మొప్పగ మాలంకరణ ద్విపోత్సవ మహాహ్లాదంబులీఁజేయు నీ
వేమన్నరమ్మ శతావధాన కృతినేఁడోదేవి విశ్వేశ్వరీ!

శా. పల్లీపట్టణ రాష్ట్రసీమల సభా భాగంబులందింతకున్
మల్లీసూనమరందసారకవితా మాహాత్మ్యమ్ముంగూర్చి వి
ద్వల్లోక భ్రమర ప్రమోద ఋతులొప్పం దీర్చితీవట్లె రం
జిల్లంజేయుమునేఁడు నాగనృపు గోష్ఠిన్ రాజరాజేశ్వరీ!

పాఠకులకు మనవి

ఇటీవల మాకులభించిన శ్రీకాళ్లకూరి నారాయణరావుగారు కొప్పరపుసోదరకవుల అముకవితా శక్తిని గూర్చి 1912 జూలైనెలలో మనోరంజనీ పత్రికలో బ్రకటించిన పద్యోదాహరణములతో గూడిన వ్యాసమును,

17-12-1914 లో మనోరంజనీ పత్రిక దిరుపతి వేంకటకవులను హెచ్చరించుచు గొప్ప సోదరకవులు చెప్పిన సుమారు నలువది పద్యములు

మఱికొన్ని యితర రచనలను గలిపి కొప్పరపు సోదరకవుల సర్వస్వము అనునొక బృహద్గ్రంథమును బ్రకటింపఁ దలచినాము.

కొప్పరపు సోదరకవుల రచన లెవరియొద్దనైన నున్నచో దియతో మాకుఁ బంపి మాకృషికిఁ దోడ్పడ వలసినదిగా సారస్వతాభిమానులను బ్రార్థించు చున్నాము.

పూర్వమే ముద్రితమైన కొప్పరపు సోదరకవుల శతావధానములు ప్రకాశకునియొద్ద లభించును.

ప్రకాశకులు

తప్పుల పట్టిక

పేజి	పంక్తి	తప్పు	ఒప్పు
5	1	. వధానము	వధానముల నంపి
6	16	రిక్షా	కారు
	15	యిరువురును	యిరువురను
	21	దెవస్తవము	దేవీస్తవము
	21	ప్రదంచిరి	ప్రదర్శించిరి
	16	సంయుక్తా గుణలోలా	సంయుక్త సుగుణ పుంజ
	8	వీరవధానులు నుద్ధ	వీరవధానులరుద్ధ
30	11	కొర్కె	కోర్కె
30	13	ప్రమగ్గి ప్రమగ్గి	ప్రముగ్గి ప్రగ్గి
30	16	గూర్చెనేజూడి	గూర్చెదున్‌జూడి
32	6	పూర్వ	పూజ్య
33	8	మాకట	మాకది
42	14	దెలిసిన	దెలిపిన
44	22	నారు	వారు
47	9	బోక	బోలు
52	7	కవు పృచ్ఛ	కవుల పృచ్ఛ
52	,,	శిష్ట	క్లిష్ట

52	12	వారన్న	వారను
57	9	యయ్యెడిన్	యయ్యెగా
70	12	ఆం	ఆంగ్లో
77	16	నుదతి	నుద్దతి
80	18	మెసరేగి	మిదివఅకె
82	4	వగల్	వగన్
82	7	పిరికీ	పిరికా
83	2	తిర్పతి వేంక టేశ్వరుల్	జన్మ శతాల కేనియున్
94	20	గోడ	గోడల
95	9	లను	లన
98	17	ద్రప్పెడి	నడిపెడి
120	17	కవుకు	కవులకు

684

శ్రీ శర్మగారి గ్రంథములు

1.	శ్రీమద్భాగవతము 11–12 స్కంధాలకు 3 వేల పద్యాలు	5–00
2.	గౌరీ కల్యాణము 6 ఆ. 760 పద్యాలు	4–00
3.	సూక్తినిధి 4 ఆ. 500 పద్యాలు	1–50
4.	హరిహర దత్తస్తుతి భక్తిభరితము 500 పద్యాలు	2–00
5.	రామరహస్యము ఎనిమిదిరహస్యాలున్నవి 300 పద్యాలు	2–00
6.	వీరాంజనేయ శతకము, నిత్యపారాయణయోగ్యము	0–30
7.	రామదాసు విమర్శ గ్రంథము	0–62
8.	మహాశ్వేతా. సంస్కృత గద్యము కాదంబరికథ	0–75
9.	ఆంధ్ర పునర్జాతీయము 5 ఆ. అపూర్వము	1–00
10.	తత్త్వవిచారము ప్రశ్నలు జవాబులు	2–00
11.	బ్రహ్మవిచారము ,,	3–00
12.	ఆత్మవిచారము ,,	3–00
13.	జీవవిచారము ,,	3–00
14.	విశిష్టాద్వైతవిచారము ,,	3–00
15.	ఆంధ్రశ్రుతిగీతము ప్రతిపదార్థ తాత్పర్యములు పద్యాలు	3–00
16.	నరకవధ. భాగవత పద్యాల కర్థతాత్పర్యాదులు	1–00

పునర్ముద్రణకోరుచున్నవి

17. దత్తమహిమ 18. శ్రీమదాంధ్రభాగవతమహిమ 19. అడవి పువ్వులు 20. అమ్మ (జిల్లేళ్ళమూడి) 21. మృగేంద్రవాహన 22. అగస్త్యేశ్వర సుప్రభాతము 23. తూమా లక్ష్మీనృసింహదాసు చరిత్ర 24. గురుశిష్య వ్యాకరణము 15. శర్మగారి జీవిత సంగ్రహము.

అడ్రసు : మిన్నికంటి గురునాథశర్మ
బ్రాడీపేట 5వ లైను, 15వ అడ్డరోడ్డు
గుంటూరు – 2

ఈ శతావధానమున విషయ ప్రశ్నలడుగబడినవి.

"పనులుగావ్ర సొంత పనుచుగాక-
"సారమహనీయ మహిమ కాధారమగుచు"

ఈ గీతములకు సీసమడిగిరి. అవధానమున సాధారణముగా ధారణ కనువగు వృత్తములు హెచ్చుగా చెప్పుదురు. కాని యిందు ధారణ పరీక్షించుటకు, సీస పద్యములనే కోరిరి. ఈ వధానమున మొత్తము 17 సీస పద్యములు గలవు. వీన్ని సీస పద్యము లే యితరుల యవధానముల నుండవు.

వృత్తవైవిధ్యము—ఇందు సుగంధి (20) మత్తకోకిల (25) భుజంగప్రయాతము (31) (37) మహాస్రగ్ధర (58) లయగ్రాహి (78) స్రగ్విణి (81) మందాక్రాంత (86) స్రగ్ధర (96) (97) మాలిని (99).

ఇట్టి వృత్తవైవిధ్య మీ వధానమునందు తప్ప మఱెం దుం గానరాదు. వర్ణనావిశిష్టత—ఇందు సాధారణముగా నవధానములందేగాక, ప్రబంధములలోను గన్పట్టని వృక్షవర్ణనగలదు.

అశ్వత్థ వృక్షము (రావిచెట్టు)

సీ॥ ఎద్దాని చిగురుల ముద్దచే రక్తగ్ర
హణ్యతి సారాదులడఁగిపోవు
నెద్దాని ఫలచూర్ణ మెల్ల త్రీ పూరుషు
లకును తేజో వృద్ధుఁనను ఘటించు

సంతాన కాములే క్ష్మాజంబునారాయ
ఐ స్వరూపమని ధ్యానంబొనర్చు
నోటిపూఁతల నెగమీఁటి రసపుఁబట్లుఁ
దలగించు నెద్దానిత్వగ్ర సంబు

గీ॥ వర్ణనాప్రౌఢు లెద్దాని పత్రమొక మ
నోహరాంగముఁబోల్చు రనోకహముల
పంక్తియుందగ్రగణ్య మశ్వత్థమద్ది
(పెమ్మరాడ్రామలింగాఖ్య-విజ్ఞప్తి) (పృచ్ఛకుడు)

సమస్య :

ఐంగాలోనికి దారియెద్ది? చెపుమా ? బాలా ! తురంగేక్షణా

పూర్తి.

ఆంగ్లభాషమనోజ్ఞవైఖరి నుపన్యాసమ్ములన్ సల్పఁగా
నాంగ్లేయప్రభుఁడెంచిపిల్వఁగ సహాధ్యాయుండుముందేఁగెనెం
దుంగ్లాంతింగనకుండఁదోడ్పడఁగ నేనుంబోదు వారున్న యా
ఐంగ్లాలోనికి దారియెద్ది ? చెపుమా ! బాలా ! తురంగేక్షణా !

సమస్య

పృథ్విన్ సాధ్వీసదధ్వచారులను మెప్పించున్యశంబుంగొనున్

ఆ ధ్వాంతాపహరుల్ దిశాపతులు భూమ్యాకాశముల్ స్తోత్రశ
బ్దధ్వానంబులతో సతీత్వమెఱిఁగింపం బంక్తికంఠాసురేం
ద్రధ్వంసిన్మదితాత్మఁజేసి కొను సీతాకాంత చందంబునన్
బృథ్విన్‌సాధ్వీసదధ్వచారులను మెప్పించున్‌యశంబున్‌గనున్

మచ్చునకు గొన్నియే యుదాహరించితిని గాని, పద్యము లన్నియు జిగిబిగి గలిగి ప్రబంధశైలిలో నున్నవి. ఈశతావధా నమును "శతావధానప్రబంధము" అనవచ్చును. ప్రబంధముల యందంతమున సంబోధనలున్నట్లుగా నిందును మాలినీవృత్తము తో సంబోధనయున్నది.

విపులవిజయ లక్ష్మున్వృద్ధిగా నాగభూపున్
నృపకులమణి దీపున్ బ్రీతి రక్షించు మెప్పున్
సుపథహృదయవర్తి! సూరి సంస్తుత్యకీర్తి
విప దగ పవిభావా! వేణుగోపాలదేవా!

అవధానాంతమున ప్రశంసలలోనిది సంపూర్ణశతావధా నమని పేర్కొనబడినది. ఆకాలమున ననవర్తి సంస్థానమున నాస్థాన కవులుగా ప్రసిద్ధికెక్కిన పెద్దమందండి వేంకటకృష్ణకవి గారిట్లు సభాముఖమున చాటినారు.

పూర్ణశతావధానమిది పూర్ణసమర్థత మీరొనర్చుటన్
పూర్ణముదంబు మాకొదవెఁ బూర్ణముదంబొడఁగూడెఁజేనికిన్
బూర్ణయశోబ్ధులార పరిపూర్ణకళానిధిమూర్తులార! సం
పూర్ణ శుభోక్తులింపెసగఁ బూర్ణకృపన్నిరతంబు జూడుఁడీ

గజారోహణగౌరవము

ఈశతావధానము సావధానముగా నాలోకించి నాగ భూపాగ్రణి సోదరకవులను గజారోహణము గావించి ఊరే

గింవఁ జేసినారు ప్రతియేట 516 రూపాయలవార్షిక సత్కా
రముతో పత్రమిచ్చి గౌరవించినారు. ఆసందర్భమున సోదర
కవులు చెప్పినపద్యము

మత్తేభమునెక్కించి మహితసత్కారము చేయుటచే
సోదరకవులు మత్తేభవృత్తముతో నిట్లుప్రశంసించినారు.

మ. ప్రకటప్రాభవులై, రసజ్ఞమణులై, భాసిల్లు భూపాగ్రణుల్
సుకవిశ్రేష్ఠులదన్నియిప్పగిది సుశ్లోకాఢ్యు లైరంఘఁబ్రే
క్షకలోకంబుగణింప, నాగనరరాట్చంద్రుండు మాకిందు వా
ర్షిక సత్కారముతో *గజోత్సవము దీర్పించెన్ బుధుల్మెచ్చఁగాన్.

హైదరాబాదు

11 సంపూర్ణశతావధానములు

కొప్పరపువారీ శతావధానమునకు ముందు వేఱొక సంపూర్ణశతావధానము చేసినట్లుగా నీయవధానాంతమున — పై వెంకట కృష్ణకవి గారిట్లు తెలిపినారు.

---

*కొప్పరపు కవులకు గజారోహణసన్మానము జరిగినను, తిరుపతి వెంకట కవులవలె "ఏనుగునెక్కినాము ధరణీంద్రులుమెచ్చఁగనిక్కినాము" అను సుద్దతరీతిని గాక "గజోత్సవము దీర్పించె" అని ఎంత వినయముగా చెప్పినాకో పాఠకులు గమనింపదగినది "నిక్కినాము" అను శబ్దము విమర్శనకు గుఱియైనది.

చూ. అట్టహాసము పుట 26

మ. మును సంపూర్ణ శతావధానము మదాప్తుండైన నాగయ్యసేట్
తనియం మిరొనరింపఁగాంచితిని హైదర్వాదునన్నెడు నా
గన ధాత్రీశ్వరుమ్రోలఁజేయుటవినంగాగల్గి యేతెంచుటన్
గనుఖాగ్యంబులభించెనెంతయును వేడ్కంగంటినోసత్కవుల్

హైదరాబాదులో నాగయ సేట్ గృహమున ఒరిగిన యీ సంపూర్ణ శతావధానము వివరములు లభింపలేదు. కొప్పరపు సోదర కవులు జరిపిన 11 శతావధానములలో మద్రాసు, హైదరాబాదు శతావధానము లైదు లభ్యము కాలేదు. మిగిలిన బాపట్ల, విశదల, గుంటూరు, చీరాల, వంగిడి గూడెము శతావధానములు రెండు లభ్యమైనవి.

వీని వివరములను డిజ్ఞాత్రముగా నిందు నుదాహరణములతో పాఠక లోకమునకు తొలిసారిగా సమర్పించినాను. వీని నధ్యయనము చేసినచో ఆంధ్ర శతావధాన చరిత్రలో కొప్పరపు సోదర కవులకు నున్నత స్థానము గలదని నిర్వివాదముగా నిరూపితము కాగలదు.

ఆఱవ ప్రకరణము

కాకినాడ సభలు

1) అష్టకవితాప్రక్రియ

శతావధానములకే గాక, కొప్పరపు కవులాశుకవితా ప్రక్రియకు నొక స్వరూపము సేర్పఱచినారు. వారాశువును జెప్పటకుముందు సభ్యులకు తామీ క్రింది నియమములను పాటింతుమని చెప్పెదరు. అట్లే చేసెదరు.

1. పద్యములు గోరిన వృత్తములలో చెప్పట. సోదరకవులు సాధారణ వృత్తములేగాక అసాధారణ వృత్తములును నాశుకవితలో చెప్పుదురు.
2. వర్ణనలు – గోరినవి చేయుట.
3. కథా సందర్భమున కల్పనలు.
4. ఏదేని కథాఘట్టము తీసికొని కవితా రచన చేయుట.
5. కేవలమొక కథనే కావ్య రూపమున చెప్పట.

ఒకేకథ నాశుకవితలో చెప్పు కవును "కథాశుకవు"లందురు. క్రీ. శ. 1730 ప్రాంతముల మధురలో కుందుర్తి వేంకటాచల కవి యను కథాశుకవి యుండెను. నేటికి మన కొప్పరపు కవులు కథాశుకవి చక్రవర్తులు.

కాకినాడ ఆశుకవితా సభలు

2-5-1912 మొదలు 2-6-1912 వరకు

ప్రథమ సభ

గంజాం వెంకటరత్నం పంతులుగారి [1] ద్వితీయ పుత్రికా కల్యాణ మహోత్సవమున ఆశుకవితా ప్రదర్శనము — సీతా కల్యాణ మాశు ప్రబంధముగా జెప్పబడినది. ఈ సభకు తను సుదర్శనీ పత్రికలో నొప్పరపు కవులను విమర్శించిన శ్రీ కస్తూరి శివశంకర శాస్త్రిగారును, దివాన్ బహద్దూరు, శ్రీ దురిసేటి శేషగిరిరావు పంతులుగారును అధ్యక్షులుగా నుండిరి.

ద్వితీయ సభ

పిఠాపురము మహారాజావారి కళాశాల. తిరుపతి శాస్త్రి గారిని తను ఆస్థాన పండితుఁడుగా నుంచుకొన్న శ్రీ పోలవరము జమీందారులగు శ్రీ రాజా కొచ్చెర్లకోట రామచంద్ర వేంకట కృష్ణారావు బహద్దరు వారును, శ్రీ వంకా వెంకటరత్న శాస్త్రి గారును, అధ్యక్ష స్థానమున నుండగా పై సభ జరిగినది. భీష్మ జనన మాశువుగా చెప్పబడినది.

---

1. వీరు ప్రసిద్ధాంధ్ర గాయకులలో నొకరు. కీ. శే. శ్రీ భోగరాజు కట్టాభి సీతారామయ్యగారి మామగారు.

తృతీయ సభ

సాహిత్య పోషకులగు పోతాప్రెగడ బ్రహ్మానందరావు గారి భవనమున విద్వత్కవి వరేణ్యులగు శ్రీపాడి వేంకట నారాయణ పాఠి[1]గారి అధ్యక్షత క్రింద జరిగినది. ఇందభిమన్యవధ అశుప్రబంధముగాఁ జెప్పబడినది.

చతుర్థ సభ

వైశ్య ప్రముఖులగు పైడా వేంకటాచలపతిగారి భవనమున జరుపబడినది. అశు కవితలో కంసవధ చెప్పబడినది.

ఐదవ సభ

విద్యా రసికులగు కొప్పూరి ఆదినారాయణ రెడ్డిగారి సౌధమున జరుపబడినది.

పై సభలన్నిటియందును మహా విమర్శకులగు కాశీభట్ల బ్రహ్మాయ్య శాస్త్రిగారు, ప్రసిద్ధ కవులగు క్రొత్తపల్లి సుందర రామయ్యగారు, నూర్యారావుగారు శృంగారకవి సర్వారాయడు గారు, ఆదిపూడి ప్రభాకరరావుగారు, ఆదిపూడి సోమనాధ

---

1. ఈయన కాకినాడ కళాశాలలో ఆంధ్ర భాషోపాధ్యాయుడు. గొప్ప భాషాశాస్త్ర. ప్రధమముగా, తెలుగులో 'The Philology of Telugu Litters' అను పేర భాషాశాస్త్రగ్రంథమును రచించిన గొప్ప విద్వాంసుడు. నన్నయభట్టు కవితా విశేషములలో సీసపద్య నియామములను ప్రథమముగా గుర్తించిన దీ లాక్షణిక శిరోమణియే. వేంకటనారాయణ పాఠీ గారిని గూర్చి అధునాతన భాషాచరిత్రకారులెల్లుంగరు.

రావుగారు మొదలైన వారు పాల్గొనిరి. ఆ నెల దినములు కాకినాడ ఆంధ్ర కవితా సరస్వతికి ఆటమేడగానుండెను.

ఈ సభలలో, ప్రతి సభయందు రు 2ఐ1/- ల మొత్తము బంగారు పతకములు నిచ్చి, సన్మానించిరి.

ఈ సభలయందు కవుల ప్రశంసా పద్యములు చాలా గలవు. తిరుపతి వేంకట కవులచే, " తిక్కనకు తిక్కవిడిపించు తెలివిగలదు " అని పొగడ్తగన్న ఆదిపూడి ప్రభాకర కవిగారి ప్రశంస నొక్కటిమాత్ర మిందు పొందుపఱచుచున్నాను.

ఈ. లేశమునేనిజంకకవలీలఁబదంబులచాలుగూర్చి మా
యాశయముం బొసంగగఁ బ్రయాసమొకింతయులేక గొస్తనీ
పేశలపాకమొప్పఁగను భీష్ముని సత్కథఁ జెప్పినట్టి మీ
యాశుకవిత్వధోరణికి నంజలిసేయగఁ జెల్లు లేదిఁ కే!

కోశమునందు సందియము కొప్పరపుం గవులార మీకు స
ర్వేశు ననుగ్రహంబున సమృద్ధిగ నాయువృత్తశ్రీయుఁగీర్తి ధీ
కౌశలముంబొసంగుతసుఖంబొడగూర్చుచునిచ్చలున్ ధరా
ధీశులసత్కృతుల్ వెలయనెంతయునుదతిగల్గుఁగావుతన్.

కొప్పరపువారి జయభేరి

తి. వేం. కవులు గుంటూరిలో నుండి కొప్పరపు వారిని నానావిధముల దూషించిరి. ఒకసారి వారు మా బారిబడక పోయిరనిరి. ఒకసారి వారు మాకు భీతిల్లి పాతిపోయిరనిరి. ఒక

సారి వారి నోడించితిమనిరి. తిరుపతిశాస్త్రిగారొకసారి కొప్ప రపు వారు గోదావరి దాటివచ్చిన బుట్టిగొంజీగించమా ? అని అనిరఁట. ఇవి యన్నియు కొప్పరపు వారికిఁ దెలిసి అప్పటి కవ్వడు పత్రికలద్వారా జవాబులు చెప్పుచున్నను వారికి మంట చల్లాఱలేదు. ప్రైవికముగా కాకినాడనుండి వారి కాహ్వానము వచ్చినది. ఎవ్వఁడా ఎప్పుడా యని యెదురుచూచుచున్న వారీ యాహ్వానముఁజూచి పొంగిపోయిరి. ఇంకేమి? వెంటనే పెక్కులు కట్టుకొని వచ్చి కాకినాడలో వాలిరి. కాకినాడయందు తిరుపతి శాస్త్రిగారుంటచే నాపుర సభల కంత ప్రాధాన్యము నిచ్చిరి. కాకినాడలో శ్రీ పోలవరము రాజాగారైన ఆనరబిల్ కె. అర్. వి. కృష్ణారావు బహద్దర్ B. A. గారి యొద్ద ముఖ్య పండితులుగా దివాకర్ల తిరుపతి శాస్త్రిగారున్నారు. వారి సరస్వతి పత్రికల మూలమునఁనే వీరు పైకి వచ్చినది. రాజుగారు వీరి నెంతయో నాదరించుచుందురు. అట్టి రాజాగారు సరసులు సారస్వత ప్రియులు గాన వారిని మెప్పింపఁ గలమన్న ధైర్యము కొప్పరపు వారికిఁ గలదు. అనుకొన్నట్లు రాజాగారధ్యక్షులుగా నుండి సభను చేయించనే చేయించిరి. రాజాగారు సభచేయించుచు తమ పండితునికిఁ జెప్పరా ? ' సభ జరిగిననాఁడు తిరుపతి శాస్త్రిగారు మా వద్దనే యున్నారు. వారాహూతులయ్యును కారణాంతరమున రారైరి. వారి సభకు రమ్మని బలవంతపఱచ మైతిమి' (గుం. పూ. 85 పే) అని రాజాగారు వ్రాసిన జాబు గలదు. తిరుపతి శాస్త్రిగారేల సభకుపోక తప్పించుకొనిపోయిరి.

"రామయ్యగారు కోటిఫలిరానలవారిని దోడుకొంచురాఁ
గామతిఁజేఁడుబండినిదగన్బనిచెన్జనెదానిమీఁద నా
శ్రీమహితుంగనుంగొనఁగ శ్రీపతి (గుం. పూ. 278 పే)

శ్రీ రాజాగారు శ్రీ జయంతి రామయ్యగారిని దోడ్కొనివచ్చు టకు కోటిఫలికి బండిపంపితే తా నా బండిమీద రామయ్య గారిని చూచుటకు వెళ్ళకేల? రామయ్యగారిచ్చటికే వచ్చు చుఁడిరిగదా. ఇచ్చటనే చూడవచ్చునే. ఇది సభకుపోకతప్పించు కొనుటకుగాదా? కొప్పరపు వారికి సంస్కృతము రాదనిరి. చెప్పు కవిత్వము తప్పనిరి. అట్టిచో వారి సభకు పోయి వారిని సులభముగా భంగపెట్టవచ్చునే. అధ్యక్షులు తమ రాజాగారే కదా. వారుభయుల తారతమ్యము నెఱుగు దక్షులే కదా. న్యాయాన్యాయము లెఱిఁగి వచించు నేర్పరులేకదా. కొప్పరపు వారిని జయించు నీమంచి యవకాశమును వారు చేజేతుల జాఱ విడుచుకోనేల? ఈ సర్వ మెఱింగిన కొప్పరపువారు రాజాగారు వినుచుండఁగా సభలో జయభేరీ మ్రోగించిరి.

సీ॥ (1) జండెంపు బండెఱు సంధించువారల
జాడింపమే సభాస్థలికిఁజేర
తొడదట్టి కడు మిట్టిపడునట్టి వారల
జాడింపమే సభాస్థలికిఁజేర

---

(1) గంజాము వారింటిలో సీతాకల్యాణము చెప్పిన నంత విశేషములేదు. అందు స్త్రీవర్ణనామాత్రమంతను ఏవర్ణనలులేని భీష్మ జననమును చెప్పుమనండి. చూతము. వారు దానిం జెప్పలేరు. చెప్పిన నాజుదె మును దీసికొంటాను అని తిరుపతి వాస్త్రీగా రన్నట్లు వీరికిఁ దెలిసి యిట్లు చెప్పిరి.

మీసాల పండెంబు వేసి దూఁకెడివారి
జాడింపమే సభాస్థలికిఁజేర
(2) గోడచాటునఁజేరి గోళ్ళు గిల్లెడువారి
జాడింపమే నభాస్థలికిఁజేర

గీ॥ ఆరయ పదియవనాఁటి ముత్తైదువఁలనఁ
జాటుమాటునఁజేరి వాచాటులగుచు
వాగుటదియేల సత్సభా భవనమునకు
వాడిమైచేరి నిగ్గి పోవలయుఁగాక.

ఉ॥ ఆతఁడు మూతిమిసము గలట్టి మగన్నయెయయ్యెనేనితా
నీతరివచ్చి సత్సభనహీనగతిం జయమందవచ్చుఁగా
కోతినిధాన నెందొ సొరకోతలు కోసినలాభమేమి యీ
భీతియెతొల్లియున్ననిటు పెప్పెపె మెమ్మెమె యంటగల్లునే.

గే॥ ఘోర సింహాంబు లట్టుల కొప్పరంపు
కవులు చనుదెంచి నాటిరీ కాకినాడ
యందు కవితోన్నతిని విజయధ్వజంబు
మిన్నయై దీని పీకు మగన్న యెవఁడొ ?

క॥ కట్టితిమి విజయ ఘంటిక
మొట్టితి మెసరేఁగి కుకవి మూర్ధముల గలన్
బట్టితిమి కాకపురి జయ
మట్టిట్టనరాని మీ దయాశక్తి శివా !

---

(2) శివపతివారు గోడచాటున నుండి వీరి యాశువును విన్నాడు అని యెతీఁగి యిట్లుచెప్పిరి.

గీ॥ కొండవీటి మహాగుహ కూప్కజెందు
సింహములురాఁగ నీ గ్రామసింహములకు
బ్రదుకు దెరువును వర్తన పరిథవిలునె ?
చాటుమాటున మొఱుగుటే జరుగుఁగాక.

సభలో పైపద్యములు చెప్పిన తరువాత శ్రీతరువతి శాస్త్రి జాబు వ్రాయుటచేశ్రీవేంకటశాస్త్రి కాకినాడవచ్చెను. కానివారుభయు లేమనుకొనిరో వారు కాకినాడలో నుండలేక సమీపమున నున్న వింజరము గ్రామమునకు వెళ్ళిరి. పిదవపైడా అయ్యన్న శ్రేష్ఠిగారు తమ గృహమున నొక సభ చేయించిరి. వింజరము నుండి వేంకటశాస్త్రి తన మిత్రులను కొందఱిని సభకు వంపెను. ఆ సంగతి కొప్పరపు కవులకు తెలియదు. తెలియుట కవకాశ మును లేదుగదా. సభాధిపతి "తిరుపతిశాస్త్రిగారు గుంటూరిలో కొప్పరపు కవులు గోదావరి దాటివచ్చిన యెడల బుట్టగొఱిగిం చెదను" అనినారట దానికి మీరేమందురు ? అని కొప్ప రపు వారి నడిగెను. వారు వెంటనే, 1000 మందిగల ఆసభలో

"గీ॥ బుట్టగొఱిగించి సున్నపు బొట్లువెట్టి
ఖరము నెక్కించి యూరేగఁగా నొనర్చి
మాలదాసులు చియని గేలిగొట్ట
తిరుపతిని వెంకటన్నను ద్రిప్పినాము"

అనుపద్యమును చెప్పి ఆయావేశమునవా రెదుటనున్నట్లు "తిర్పతి వేంకటేశ్వరుల్" అనుమకుటముతో పద్యములు కురిపించినారు.

మీకొఱగానికృత్యములు, మీచెఱుపోకలు నెంచలేదె? మీ
కాకుల గూడుపొత్తముల గాకుఘటింపఁగఁ బూనలేదె, మీ
చీకులు చింతలున్ బయలుఁజేర్పఁగనూకొనలేదె యెందు కీ
కాకరుతంబు, లేటికిఁగల్ గొన తిర్పతివేంకటేశ్వరుల్.

ప్రాసములున్ విరామములు పాడొనరించుచు బూతుపద్దెముల్
ప్రాసిరి నాటకంబులు ప్రబంధములంచని పేరుఁబెట్టి యు
ద్భాసనమాచరించి రలప్రాక్కవిమార్గములట్టి వీరి కీ
రోసము లాయటంచు మిముఁరోయరె తిర్పతివేంకటేశ్వరుల్;

పైపద్యమున ప్రబంధమున "బూతుపద్యము"లని కొప్పరపు కవులు జెప్పినది యథార్థము. తిరుపతి వేంకటకవులు తమ శ్రవణానందమున కొన్ని "బూతుపద్యములు"రచించిరి. అందువలన నది ఆకాలమున ప్రభుత్వమువారివలన (1) శృంగారగ్రంథ నిషేధమను చట్టమునకు గుఱియైనది.

ఈ గ్రంథమును పునర్ముద్రణము చేయరాదని ప్రభుత్వము వా రుత్తరువు జారీచేసినారు.

ఉ॥ కాకరపర్తియే సలిపె గర్వము మానిపి శృంగభంగమున్
కాకులయట్లు పాఱిఁగఁజికా కొనరించెను 'పైడిపాడు' పై
నాకులపాటుదెచ్చి బలమంతయుఁ బాపెనుకొప్పరంబిఁకన్
గూకలుమాని యెందొ తలగ్రుక్కుడు తిర్పతివేంకటేశ్వరుల్

---

1. చూ. తిరుపతి వేంకటకవుల సువర్ణపాత్రికము నావ్యాసము భారతి - మే 1971.

1) ....నాటి సభ యెల్లరు మిమ్మఁ బరాభవింప మా
చేసిన సాయముఁ మఱువఁ జెల్లునె తిర్పతివేంకటేశ్వరుల్

గుంటూరిలో తి. వేం. కవుల అవధానమందు మొదటి రోజున వారు తిరస్కరించిన ప్రశ్నల కన్నిటికిని వీరాశువుగా పద్యములతో సమాధానము లిచ్చిరి. అదే సాయము.

2) ...ముష్టిచెంబుంగొనిపెట్టుమంచడుగఁబోతిరొతిర్పతి
వేంకటేశ్వరుల్

3) వెట్టిచేష్టలం జేసితి రిద్దివానిఁగల శేషమొ తి...

4) ....చంకదుడ్డు శరణార్థులు తిర్పతి....

5) ...కాకరపర్తిని శృంగభంగమై

6) మీ పరువును మాపరో నిజము పల్కఁడు తి...

7) ...రావణకుంభకర్ణులన్యాలయభివృద్ధినించుకయునోర్వక
ఏ యెలమినిగాంచిరద్ది గ్రహియింపుఁడు తి॥

8) అజ్ఞతచెడనిక్కి క్రుక్కితిరిగాకట తి...

9) ...సిగ్గునుగనరేల డంబములు గొట్టఁగ తిర్పతి...

10) ...కౌరవులేమియైరొకో తెలియుఁడు...తిర్పతి ॥

ఇట్లావేశమెక్కి పద్యముల గురిపించిరి. చూడుడు గుంటూరి సీమ. తి. వేం. కవులు సభలో వారిముందు నిలువలేక వారి శక్తి యెట్టిదో ప్రత్యక్షముగా నెఱుంగదలఁచి చాటుగా నుండి వారి కవిత నాలించిరని 2-11-1913 హితకారిణి చెప్పు

చున్నది. మఱియు 'రామకృష్ణ మహాభారతము' పస్పశము 96-97 పుటలలోను తి. వేం. కవులు ప్రచ్ఛన్నముగా నుండి విని రని కలదు. ఇదే తెల్పు పి. శేషయ్యగారి జాబుగూడ గుం టూరు సీమలో గలదు.

విజయ ధ్వజము

కాకినాడలో సోదర కవులు – తమ కవితా విజయధ్వజ మును నిలిపి, ఆపురి వీధుల్లోనునపుడు తమ యిష్టదైవమగు దేవి నిట్లు స్తుతించిరాగు.

సీ॥ శ్రీమాన్య కొప్పరగ్రామ వాసుల మమ్ము
భీమాఖ్యచేత బిల్పించితివె
గంజాముపంశ వేంకటరత్న ఘనునింట
గురు సభాస్థలి మెప్పుగూర్చితివె
కాకపురీ వరాగ్రణులచే సభ మహో
దంచితస్థితి సంఘటించితివె
ఆసభాధీశ్వరుఁడలరి కోరిన పద్య
కృతులు మాచేత బల్కించితివె

గీ॥ తత్సభాస్థలి సుకవి విద్వన్నరేంద్ర
వరులచేఁ బెక్కు మన్ననల్ జరిపితివె
మహిమ నీ కాకినాడ సన్మధ్వజయపు
ధ్వజము నాటించితివె శ్రీవాగ్భవాని !

2. ఇతరస్థలములు సత్కారములు

ఆంధ్రదేశమున నితరస్థలములలో సోదరకవులాశుకవితా సభలు గావించి సత్కారములందిరి. వాని వివరము —

కామవరపు కోట

ఇచట కొండూరు భామయాఖ్యుడను వైశ్యశిఖామణి వీరిని బిలిపించి, సభచేయించి, ఆశుకవితకుమెచ్చి నూటపదార్లు వస్త్రములునిచ్చి సత్కరించెను. ఈ కొండూరు భామయ్య, హరవిలాసము కృతిగొన్న ఆవచి తిప్పయసెట్టి వంశీయుడు. అచ్చట మంచిరాజు వారను సంపన్న గృహస్థులు-సభచేయించి వీరికి కర్ణకుండలములు-నూఱాల్గిచ్చి-సమ్మానించిరి.

లక్కవరము

లక్కవరమున కధిపతియగు చిన్న రాజులు అను భూస్వామి - 116 రూ॥ శాలువలునిచ్చి సత్కరించి వర్షాశన మేర్పాటు చేసెను. అచ్చట తడకమళ్ల వారు నిశ్లేయొనర్చిరి.

ఇట్లే జంగారెడ్డిగూడెము, జీలుగుమిల్లి-అశ్వారావుపేట-జమీందారులు వీరిచే నాశుకవితాసభలు గావించి గౌరవించిరి. అశ్వారావుపేట జమీందారు వేంకట నృసింహాప్రభువు వీరి కొసగిన శాలువలు చాలా విలువగలవియట. వానిని సోదర కవులిట్లు వర్ణించినారు'

సి. బాలభానుప్రభాభాసమానములు శ
రచ్చంద్ర చంద్రికారాజితంబు
లపరదిగ్ వ్యాప్త సంధ్యారాగరమ్యముల్
క్షీరడిండీరరుచిప్రథితము
లబ్జరాగమణిఘృ ణౌఘ సంశ్లాఘ్యముల్
వజ్రిమణి ద్యుతివర్ణితంబు
లంగారక గ్రహాభంగ శోణాకృతుల్
కర్పూర గురుతరాకారయుతము.

గీ. లగుచుఁ గలధౌతపు మొలాము లమరుపగిది
సాలువులఁ జేలముల నిచ్చి, స్వాంతమలర
రెండునూటపదారు లర్పించె సభను
శ్రేష్ఠ వేంకటరామనృసింహవిభుడు. (1)

తమ యాశుకవితాలహరి నిట్లాంధ్రలోకమున ప్రవహింపజేసి, ఆశుకవితాసరస్వతిని నవ్యాంధ్రసాహిత్యమున సోదరకవులు సుప్రతిష్ఠితముచేసినారు. ఆయా సందర్భములలో వారుచేసిన సభలు, పొందిన సమ్మాన బిరుదములను వివరించుచున్నాను.

బిరుదముల వివరణ

సభలు:	బిరుదములు-సమ్మానములు:
1. అలవాల లక్ష్మీరులో ఆదిరాజు తిరుమలరావుగారి మహాసభ (హైదరాబాదు సమీపము)	"ముంగాలిబిరుదు అందె"

1. కాలువలు పండితులు కవులుచేసికొందురుగాని కాలువను గూర్చి చాటువును చెప్పినవారు యావదాంధ్రమున సోదరకవులొక్కరే!

2. మణికొండాస్థానమున తాటిరెడ్డి
గోపాలరెడ్డిగారి మహాసభ "బాలసరస్వతి" బిరుదము

3. నెల్లూరి మహాసభ "ఆశుకవీంద్రసింహ"

4. బుచ్చిరెడ్డిపాళెము బెజవాడపట్టాభి
రామిరెడ్డిగారి మహాసభ "విజయఘంటికా" బిరుదము

5. అచ్చటనే-ప్రాంతీయులచే జరుప
బడిన మహాసభ "విజయఘంటికా"బిరుదము

విజయఘంటికలనగా, బంగారు గంటలు. పూర్వము, విద్వత్సభలలో, రాజాస్థానములలో జయముపొందినవారికి - డక్కా-వాద్యములు-బిరుదముగా నిచ్చెడివారు. వివాదములలో, డక్కా-విజయబిరుదధారి యోడిపోయినచో గెల్చినకవిఆడక్క-ను పగులగొట్టించెడివారు శ్రీనాథమహాకవి.

"పగులఁగొట్టించి తుద్భట వివాదప్రౌఢి
గౌడడిండిమభట్టు కంచుఢక్క..." అన్నాడు.

ఆవెనుక సువర్ణఘంటికలనిచ్చి, జయముపొందిన కవిపండితు లను ప్రభువులు సత్కరించెడివారు - గణపవరపు వేంకటకవి తాను, పాండ్యతుండీర మండలాధిపతులచే సువర్ణఘంటా సత్కారమును బొందినట్లు ప్రాసికొన్నాడు. ఇంకను కొంత మందికవులు తమకీసత్కారము జరిగినట్లు తెలుపుకొన్నారు.

అద్యతన కవులలో నీ విజయఘంటికా సత్కారమును బొందినవారు కొప్పరపు సోదరకవులే. ఈ గంటలు హస్త కంకణములకుండెడివి. అవి వారుగ్రాయుచున్నప్పుడు మృదువుగా చప్పుడు చేయుచుండెడివి వీరిట్లు విజయఘంటికాభూషితులగుట చేతనే-శ్రీవేలూరి శివరామశాస్త్రిగారు వీరినెదిరించినప్పుడు.

"గంటలు కట్టికొంటిరట గంటకు వందలువేలుపద్యముల్
గెంటుదు మంచు"...అని వ్రాసియున్నారు.

6. మదరాసు విజ్ఞానచంద్రికా
   మండలివారు "ఆశుకవిచక్రవర్తి"
7. గుంటూరు మహాసభాజనులు "కుండినకవిహంస"
8. గుంటూరుసోమసుందరేశ్వరాలయసభ. "కవిరత్న"
9. బాపట్లమహాజనసభ "అవధానివంచానన"
10. మార్టేరు మహాజనసభ "కథాశుకవీశ్వర"

పై బిరుదములన్నింటికన్న విశిష్టమైనది "ఆశుకవిశిఖామణి" అను బిరుదము-ఈ బిరుదము చరిత్రాత్మకమైనది.

హైమవతీపరిణయము

ఆంధ్రదేశమున ప్రసిద్ధికెక్కిన నియోగిప్రభువులిరువురిలో నొకరైన శ్రీరాజామంత్రి ప్రెగడ భుజంగరావుగారు తమ ప్రథమపుత్రికయగు హైమవతి వివాహమహోత్సవ సందర్భమున ఏలూరునకు తెలుగుదేశమున గల

కవిపండితుల నందఱి నాహ్వానించి, వారి యాశీస్సు లను గైకొని వారిని సత్కరించిరి. ఆనాడా వివాహ మహోత్స వమునకు వచ్చినంతమంది కవిపండితులింత వఱకాంధ్ర దేశమున నెప్పుడు సమావేశము కాలేదనుటలో సతిశయోక్తి లేదు. శ్రీరాజావారు స్వయముగా కృతికర్తలు కృతిభర్తలు గావున ఆ వివాహసమయమున - కవిపండితుల యాశీస్సులను గొని వారిని సత్కరించిన పెనుక మఱియొకదినమున ప్రత్యేకముగా కొప్పరపు సోదరకవుల అశుకవితాప్రదర్శన మేర్పాటు గావించిరి.

ఆనాటి కవిపండిత సభకు విద్వదగ్రేసరులు, అపరమల్లి నాథులునగు వేదము వేంకటరాయ శాస్త్రులుగారధ్యక్షులు. ఆ సభయంను మహామహోపాధ్యాయ కొక్కొండ వేంకట రత్నము పంతులు, వడ్డాది సుబ్బారాయడు, మున్నగు మహా పండిత కవులేగాక, సంస్కృతవైయాకరణ సార్వభౌములైన పేరి కాశీనాథశాస్త్రిగారు నుండిరి.

శ్రీ రాజావారు, హైమవతి పెండ్లి కావున హైమవతీ కల్యాణ కథను ఆశువుగా కొప్పరపు సోదరులను చెప్పగోరిరి. సోదరకవు లాశ్లేష నటించి వెంటనే "ఆశువుగా చెప్పుటలో విశేషమేమియు లేదు. ఏయే రసభావవర్ణనలతో, ఎట్లాకల్యాణ కథ చెప్పవలెనో మాకు పండితు లెవరిచేతనైన చెప్పింపుము" అని పల్కిరి. అంత సభాధ్యక్షులు శ్రీ రాజావారి ఆస్థాన

విద్వాంసులైన శొంఠి భద్రాద్రి రామశాస్త్రిగారిని కథా రీతిని వివరింపుమని కోరిరి. వారును, కథా రచనా విధానమును చెప్పగా, కొప్పరపు సోదర కవులు తమ దివ్యాశు కవితచే, సభవారు కోరిన, రస, భావ, వర్ణనలతో నత్యద్భుతముగ, నమర నిర్ఝరసదృగ్ధారాళ వాగ్ధాటితో నాకథనుచెప్పి సభ్యులను ద్విగ్ధమానసులుగాజేసి యాశ్చర్యాంబుధి నోలలాడించిరి. (1)

అంత సభాధ్యక్షులైన వేంకటరాయశాస్త్రులవారులేచి, యిట్లు ప్రశంసించినారు. "వీరి కవితావిశేషము గంగా ప్రవాహమువలె నుల్లసిల్లుచు వినువారల కానందము గల్గించుచుండె. నేనెన్నండును నింతటి శీఘ్రరచనఁ జూచియుండలేదు." శ్రీ వేరి కాశీనాథశాస్త్రిగారును శ్లోక రూపమున వీరిని గొనియాడిరి.

---

1 ఇందతిశయోక్తి యే మాత్రమును లేదు. ఆనాటి సభలో కీర్తిశేషులగు నా జనకులు సుందరమూ తంతులుగాయున్నారు. వారప్పుడాహ్వానితులైన కవి పండితులలో నొకరు. పెండ్లి కుమార్తె హైమవతి జన్మించినపుడు, శ్రీ రాజా భుజంగరావుగారు మా తండ్రిగారికి సింహాతలాటపు మిరుగులనిచ్చి గౌరవించినారు. వారు స్వయము చూచి, నాకు చెప్పిన విషయమునే నేనీనాడు లోకమునకు తెలిపినాను. తిరుపతి వేంకట కవులు ఆనంద గజపతి ఆస్థానమునకు వచ్చినపుడు మా తండ్రి గారానంద గజపతి ఆస్థానమున నున్నవారు. వారికి జరిగిన శృంగభంగమూ స్వయముగా చూచినాము. ఆవిషయము క్రిందటి సంవత్సరాది సంచికలో సావ్యాసమున తెలిపితిని చూ పుట 62!

ఆ వెనుక శ్రీ రాజావారాయాశుకవుల కిద్దఱకు (1) ఆశు కవి శిఖామణి అను బిరుదాక్షరములతో గూడిన మణిఖచితమధ్య దేశమగు సువర్ణకంఠాభరణములు వేఱ్వేరుగా నొక్కొక్కటిగా పారితోషికమిచ్చి సత్కరించిరి.

ఆధునిక కవి జీవితములు

ఈ వివాహ సందర్భమున రాజా భుజంగరావుగారాధుని కాంధ్ర సాహిత్యమున కొనర్చిన, యమోఘ సేవను వివరింప వలసి యున్నది. కవిపండితు లాశీర్వదించి వెడలిన వెనుక, వారు, ఆ కవిపండితులకు వారివారి జీవిత విశేషములను పంపు మని వ్రాసి, వానిని సేకరించి, వారివారి కవితకు నుదాహరణ ములుగా ఆశీఃపద్యములను జతచేసి పై గ్రంథమును వ్రాయ టించిరి.

---

1. నేనీ బిరుద ప్రదానాదుల కొప్పరపు సోదర కవుల శతావధానములు అను గ్రంథమున శ్రీ మిన్నికంటి గురునాథ శర్మగారు వ్రాసిన "కవిపరిచయము" ననుసరించితిని. ఇప్పుడు శర్మగారిట్లు తెలుపు చున్నారు. "నాకప్పటికి లభించిన ఆధారములంబట్టి యీ విధముగా వ్రాసితివి. ఆ బిరుదములేగాక వాటికి మఱికొన్ని బిరుదములుంగలవు నేను రచించిన "అడవి పువ్వులు" అను గ్రంథమును గూర్చి కొప్ప రపు కవులం తమ అభిప్రాయమును తమ Leter Head పై వ్రాసిరి. అందిట్లు కలదు. "బాల సరస్వతి, ఆశుకవీంద్రసింహ, ఆశుకవి చక్రవర్తి, కుండిన కవిహంస, కవిరత్న, అవధాని పంచానన, కవికేసరి, కల్పితకథారచనాధురీణ, కవిభూషణ, ప్రౌఢభారతి, కథాశుకవీశ్వర, ఆశుకవి శిఖామణి, ఆశుకవి సమ్రాట్, ప్రముఖ బిరుదాంకితులు కొప్పరపు సోదర కవులు, శతావధానులు" అని.

ఇందు రెండువందల ముప్పది యిద్దరు కవుల జీవితములు గలవు. నవ్యాంధ్ర సాహిత్య చరిత్ర కత్యంతోపయు క్తమగు నీ గ్రంథ మింతవఱకు నీనాటి వాఙ్మయ చరిత్రకారు లెవ్వరును పరిశీలించినట్లు కానరాదు. ఇప్పటికి 59 యేండ్ల క్రిందట ప్రక టింపబడిన యీ కృతి నేడు దుర్లభముగా నున్నది. ఆద్యత నాంధ్ర వాఙ్మయమున నింతవఱకు వాఙ్మయ చరిత్రమాట యటుంచగా, అద్యతన కవి జీవితములుకూడ లేవు. ఇట్టి గ్రంథ మాకాలమునసే వెలువరించిన శ్రీ భుజంగరావుగారు నిత్య సంస్మరణీయులు. (2)

అకుకవితా ప్రతిభ

యావదాంధ్రదేశమున పై యాశుకవితా ప్రదర్శనముల వలన, ఆశుకవితలో ఱొవ్వరపు సోదర కవులతో సమానులెవ్వ రును లేరని సాహిత్య లోకము కీర్తించినది.

వీరి యాశు కవనము తక్కిన యాశుకవులదానివంటిది గాదు. క్రీ. శ. 1656 లో అప్పకవి చెప్పిన ఆశుకవితా లక్షణము.

---

2. హైదరాబాదు నిజాంగి మహాసభవారు ప్రచురించుచున్న "నిజాంగి సర్వస్వము"నకు ఆధునిక కవిజీవితము లెంతో లోడ్డడినవి.

" ఆశుధారా కవిత్వంబునందు శయ్య
లుపమలుత్ప్రేక్షలును లేకయుండుగాన
నెంతయోచించినను పద్యమంత సార
వంతమగుగాన నిలుకడవలయుఁగృతికి" (1,59)

అన్నదాని నిరువదవ శతాబ్దిని అపవాదము చేసినవారు కొప్ప రపు కవులే. వీరి యాశుకవిత సారవంతమైనది.

వీరాశువున నానావిధ వృత్తములతో, నెట్టి కథనైనను ప్రబంధశైలిని గంటకు 300 పద్యములు రచించు సామర్థ్యము గలవారు. ఒకమారు పన్నిధమునకై మాచేరు సభలో గంటకు 500 పద్యముల చొప్పున అరగంట కాలములో మను చరిత్ర ఆశువుగ రచించి తమ యనుపమానాశుకవితా ప్రతిభ వెల్లడి చేసి యున్నారు. వీరింతవరకు, నాశుకవితలో రచించిన పద్యములు (1) మూడు లక్షలకు పైగా గలవని సహృదయుల యభిప్రాయము. ఇట్టి యాశుకవితా చక్రవర్తి లాంధ్ర దేశమున నభూతోనభవిష్యతి " ఇందతిశయోక్తి ఏ మాత్రమును లేదు. ఆకాలమున నుభయభాషా నిష్ణాతులైన విద్వన్మహా కవులంద ఱును నేకగ్రీవముగా నంగీకరించిన విషయమిది.

చాటువులు

సోదరకవు లవధానాదికములేగాక చాటువులు కూడ రచియించియున్నారు. ఒకటి రెండు సందర్భములలో వారు చెప్పినవి యుదాహరించుచున్నాను.

---

1. ఆధునిక కవి జీవితములు పుట 32.

1. వేలూరిలో శ్రీ రాజా మంత్రి ప్రెగడ భుజంగరావు గారి యింటి ముంగిలిలో కాలుపెట్టుచుండగా, నెవరో తుమ్మిరి. దానిని పురస్కరించుకొని చెప్పినది.

సీ॥ కైటభాంతకు నిరఘూట శంఖరవంబు
విన్నఁగాని విభీతినున్నవాని
గాండీవధరు జయోద్దండకాండాహతిఁ
దిన్నఁగాని చలింపకున్నవాని
కాలకాలుని ఫాలకీలి కీలాలంబు
గన్నఁగాని యెదిర్చి యున్నవాని
నంభోధిసంభవ హాలాహలంబుపై
కొన్నఁగాని కలంగకున్నవాని

గీ॥ విందుమేగాని వినమెందు విశ్వలోక
భూతసంఘాత ఘాతుక భూతనిశిత
పటపటాత్కార దంష్ట్రికాపటలచటుల
భీకరాభ క్షుతారవాపేత భీతు.

2. బ్రహ్మశ్రీ కృత్తివెంటి గంగరాజు వంతులుగారి ఆహ్వానము మీద బందరు కేగినపుడు కొండఅనూయాపరులు "కొప్పరపు సోదర కవులు రేపు సాయంకాలము 4 గంటలకు ఈశ్వర ఘట్టములో సభఁజేయుదురుగాన వారి యభిమానులెల్లరును నచటికి విచ్చేయఁ బ్రార్థితులు"అని గోడమీఁద వ్రాసిన దానినిఁజూచి చెప్పిన చాటువు.

మ॥ పరమేశికరుణాప్రలబ్ధ కవితావైశ్వానర జ్వాలలన్
దరియఁజొచ్చి నశించుకాకవికనాథప్రేతసంస్కార మీ
శ్వరఘట్టంబునఁ గొప్రపుంగవులొనర్పంబూనిరప్పుణ్య మం
దిరమందుండు శ్మశానరక్షకులు రండీకాటికాసుల్‌గొనన్ ''

అనూయాపరులు వ్రాసిన దానికి నొరెత్తనీయకుండ చేసిన దీ చాటువు.

బందరులో సభానంతరమునఁ జెప్పిన యింకొక చాటువు

మ॥ సకలార్య ప్రకరాభినంద్యమగు నస్మత్ కృప్రపద్యాళి నూ
రకయే తప్పనరాదదెట్టులను మాప్రశ్నంబుపై బద్ధ చి
త్రకళాంచద్ధృత పద్యసంతతి సమాధానంబు నినేర్చియం
తకు హెచ్చౌగతిఁజెప్పనేర్చు కవితాదక్షుండు గాకుండినన్.



ఏడవ ప్రకరణము

గుంటూరు సీమ గ్రంథము

నాల్గవ ప్రకరణమున కొప్పరపు వారికిని తిరుపతి వారికిని వైషమ్యములు పొడమి పెరిగినవని వ్రాసితి. కొప్పరపు వేంకట సుబ్బరాయ కవిగారు గుంటూరులో తిరుపతి కవుల రెండవనాటి యవధాన సభకేగి వారి సరసన నా కాసనము కావలెనని అడిగినదే లేదు. వేంకటశాస్త్రిగారు తొందరపడి పేరెత్తి "కొప్పరపు వారి కాసనముకూడదు నేడు" అనుటలో వాదములు పుట్టినవి. అంతలో నాగక "వారునుంగవ్రలె" వారు మా సములా? మున్నగు విధముల మాటాడిరి. ఈ మాటలవిని నెవరైన సహింతురా? ఇంకేమి? వాదోపవాదములు ఉభయ వక్షములు వీర్వడినవి. పత్రికల కెక్కిరి. కొందఱటు వ్రాసిరి. కొందఱటు వ్రాసిరి. అటు అభినవ సరస్వతి మున్నగు పత్రికలు. ఇటు పాలపర్తి రామమూర్తిగారి దర్బారు కాళ్ళకూరి నారాయణ రావుగారి మనోరంజని మున్నగు పత్రికలు చెలరేగినవి. అటు పింగళి లక్ష్మీకాంతము మున్నగువారు ఇటు మన్నవ నరసింహము పోచిరాజు సీతారామయ్య పోతరాజు లక్ష్మీనరసింహకవి వేంకట శాస్త్రిగారిచే 'పాటిబండల గోలదాటు'ట్లనిపించిన పాటిబండ సూర్యనారాయణరావుగారు మున్నగువారు వ్రాసిరి. మఱియు మాఱుపేరులతోను పత్రికలలో వాదములు తారాపథము నంటుకొన్నవి. తి. వేం. కవు లీ విషయములెల్లగూర్చి "గుంటూరి సీమ" అను గ్రంథమును వ్రాసి పూర్వరంగమును 1913 లోను ఉత్తర రంగమును 1914 లోను ప్రకటించిరి.

పూర్వరంగము నెట్లొత్తికొన్నారో చూచితిరా? నియోగి వైదికులకు వైరములు తగవనుచునే "తెలుగు కవిత్వమున్ సలిపి ధీవర మాన్యత గాంచి నార్నియోగులు ... ఒక సంస్కృ తమే తను జీవనంబుగా మెలగిరి వైదికుల్" అని వ్రాయుచు తెఱఁగునసీవు, సంస్కృతము దేవరశుద్ధశివుండు నీకునుఁ గలుగవు మాయకున్భిదలు, గన్గొనువాఁకి నీకుభర్తకున్ గలుగున భేదమేర్పడెడుఁగాని యశక్తుఁ దినొప్పరో లలితరొ! సారమియ్యదిబలంబుసమస్తము నీకు భర్తయే

[గుం. పూ. 5]

ఇందలి వ్యంగ్యమును గసిపెట్టి నియోగులు స్త్రీలు వైదికులు పురుషులాయుని యీవలివారు తూర్పాలు బట్టిరి. చూచితిరా. సారస్వత వివాహము వ్యక్తిమీదికి వ్యక్తిమీదినుండి జాతి మీదికిఁ బొరలినది. వారి నియోగులంద్రు, వారిని, యోగులంద్రు అను సభంగశ్లేషతో శాఖానింపగల 'సంగదోషము' అనుగ్రంథము మంగళగిరి కృష్ణద్వైపాయనాచార్యులపేరుతో వెల్వడినది. బిడాలోపాఖ్యానము' అనువివాహ పద్యగ్రంథము వేలూరి శివరామశాస్త్రిగారి పేరుతో ప్రకటింపఁబడినది, అటు తి. వేం. కవుల యవధానాంశుల విమర్శించుచు రామేశ్వరకవి కృత "పండిత బ్రువలక్షణము" అనుగ్రంథము 44 పద్యాలతో వెల్వడినది. (1) ఈ పండితబ్రువలక్షణమును శ్రీ పాటిబండ సూర్యనారాయణరావుగారు రచించిరని వేంకటశాస్త్రిగారి

యభిప్రాయము కాననే 'యీ పాటిబండల గోలదాటు కెట్లు?' అని ప్రాసిరి. అయితే కావచ్చునేమో కాని తరువాత కొంత కాలమునకు వేంకటశాస్త్రిగారు గుంటూరు వెళ్లినపుడు సూర్యనారాయణరావుగారు వారిదగ్గఱకు వచ్చి తాము కట్టించిన హనుమద్దేవాలయమును సందర్శింపరాగోరి వారిం దోడ్కొనిపోయి ఆలయమును చూపుటయేగాక తమయింటికిం దోడ్కొనిపోయి యెంతయో సత్కరించిరి. సజ్జనప్రవర్తన మిట్టిది. వర్ధమాన సూర్యనారాయణగారు 'తిక్కన వేమన కవుల గ్రంథ విమర్శనము' అను పద్యగ్రంథము ప్రాసిరి. ఈగ్రంథము చూచి వేంకటశాస్త్రిగారు కవిత్వము చాల మనోహరముగా నున్నది. మీరు మా యింటికి దయచేసినచో నాకు మహారాజు లిచ్చిన సేలువలలో సత్యోత్తమమైన దానిని మీకొసంగి నా సంతోషమును వెల్లడించుకొందునని లేఖ వర్ధమానవారికి ప్రాసిరి. దానికి వారునేను పెద్దవాడను రాలేను. మీరు మా యింటికి దయచేసినచో నేను క్రొంగొత్త సేలువగొని మీ కర్పించి నమస్కరింతును. అని జవాబు ప్రాసిరి. ఇక నెల్లూట్లవారు "ఎవఁడురా మాయమాత్స్యాల నీసడించి కలము ద్రిప్పెడు మొనగాఁడు తెలుఁగునేల" అని ఈ కవిగారు భావార్ణవము ప్రాసిరి. ఈకవిగారు వేంకటశాస్త్రిగారి యాతిథ్యమును స్వీకరించి వచ్చిరి. సోదరకవులు తిరుపతి వేంకటకవులకు 'హెచ్చరిక' చేసి పరమేశ్వరుఁడు సువర్ణధరధనువుద్వారా నారాయణాస్త్రమును త్రిపురములపైఁ బ్రయోగించినట్లు (1) గురు విశ్వనాథకవుల

(1) శ్రీమిన్నికంటి గురునాథశర్మ పోతరాజు విశ్వనాథకవి.

ద్వారా నారాయణాస్త్రమును గుంటూరుసీమ గ్రంథముపై ప్రయోగించిరి. అందు 40 పద్యములు గలవు అవి మనోరంజనిలో ప్రకటింపఁబడినవి.

అందు తి. వేం. కవుల కాయా ప్రదేశములలో సభలలో జరిగిన భంగపాటు లెల్ల వెల్లడింపఁబడినవి. అందలివి ఒకటి రెండు.

సీ॥ శ్రీనివాసాచార్యసింహఁబుగర్జింప
నిభరూపమునఁబరువెత్తునాఁడు
కాశినాథబుధేంద్రకాలాహిబుస వెట్ట
మండూకరూపాననుండు నాఁడు
రామకృష్ణకవిత్తరక్షుపీక్షింపఁగ
మృగభావమునలోగిమిడుకు నాఁడు
శ్రీరామరాట్కవిశ్యేనంబు పొడసూప
శశకిశోరకవృతిఁ జనిననాఁడు
నేరువనిమాయలొకకొన్ని నేర్చి నేఁడు
దశగళాకృతిఁ దాల్చి పాతాళ హోమ
మాచరించుచునుంటిరయ్యదియు సోద -
రకవిరాడ్రామలక్ష్మణ నికట చర
కుభృచ్చరులచేతఁ జెడుగితతేశులార!

శా. అగ్రాహ్యానృత పద్యకంటక కుజౌఘాకీర్ణ గుంటూరు సీ
మగ్రంథాటవితావకీనము నసన్మార్గంబునున్ సర్వ మం
త్ర గ్రీవాయిత సత్యదైవత లసన్నారాయణాస్త్రానలా
త్యుగ్రజ్వాలలుభస్మసాత్కృతినిజేయున్మానుఁడీపంభముల్

గుంటూరుసీమ గ్రంథమున కేవలము సోదరకవుల వ్యక్తిదూషణము తప్ప వారి సారస్వత వినుర్మనమే లేదు. ప్రతి పుటయు తాము వ్రాయించుకొన్న ఉత్తరాలతో ఆత్మస్తుతులతో పరనిందలతో నిండియుండును.

పై సీసపద్యములో వెల్లడింపబడిన యుదంతములన్నియు పరమ సత్యములని నిరూపించుట కొక యుదాహరణము శతావధానులగు రామకృష్ణకవులకు, తిరుపతి వెంకటకవులకు జరిగిన వివాదములలో, వారిప్రాతలను ఖండించుచు రామకృష్ణకవులీ క్రింది గ్రంథములను ప్రకటించిరి. ఇవి గుంటూరుసీమ, గీరతమునకు ప్రతి గ్రంథములు.

1. అట్టహాసము – వచనము

ఇందు తిరుపతి వేంకట కవులకు 1911 నాటికీ అవధాన పాటవము తగ్గినట్లు ప్రమాణపూర్వకముగా నిరూపితమైనది. అచ్చటచ్చట పద్యములు గలవు.

సీ. పా. కానమే సోదరకవులతో గలిపించి
యా శుధారాహీనులగుట యెల్ల". (పుట 39)

అనుపాదమువలన తిరుపతి వేంకటకవుల యోటమి గ్రహింప వచ్చును.

2. ఖరాస్తే ప్రాశస్త్యము – ఇందు తిరుపతి వేంకటకవుల భాషా విమర్శ గలదు. వచనము.

3. తిరుపతి వేంకటేశ్వరార్థశతకము.
చంపకోత్పలమాలికాకృతి.

4. రామకృష్ణ మహాభారతము. ఇది గీరతమును సవాలు చేయుచు వ్రాసినది. ఇందు 1) ప్రారంభపర్వము 2) భారత ప్రశంసాపర్వము 3) స్వాప్నిక పర్వము 4) కథావతార పర్వము 5) పంజరపర్వము 6) మీసాలపర్వము 7) పునరుక్తిపర్వము 8) రామపర్వము 9) కృష్ణపర్వము 10) విజయదశమీపర్వము 11) సమాప్తిపర్వము 12) ఈశ్వరారాధనపర్వము 13) ప్రక్షిప్తపర్వము అను పర్వములు గలవు. దీనికి 76 పుటల పీఠికవస్పశము గలదు. బిడాలోపాఖ్యానమునకు ప్రత్యుత్తరము శైష్యోపాధ్యాయికత యిందుగలదు.

ఇవి యన్నియు తి. వేం. కవులను గూర్చిన నేటి విమర్శనల కెక్కనేలేదు. అందువలన నీవివాదములలో సత్యము వెల్లడి కాలేదు.

కొప్పరపువారి తప్పువ్రాతలు - ఖండనము

గుంటూరుసీమ గ్రంథములోని విషయములన్నియు చవిసారములేనివి. పూర్వము వేదము వేంకటరాయశాస్త్రుల వారు కొక్కొండ వేంకటరత్నము పంతులుగారు కందుకూరి వీరేశలింగము పంతులుగారు మున్నగువారిద్దండి వాడితోలు వాదములు సలుపలేదా గ్రంథములువ్రాయలేదా? ఇట్టిదిగబోటి

739

పామరులలో గలిసిపోయినారా? వ్యక్తిదూషణములకు దిగిరా? అసత్యాలకు అఘాయిత్యాలకు పాల్పడిరా ?

కొప్పరపువారు కాకినాడ వృత్తాంతమును తమమిత్రులగు సంఘోద్ధారక రావుల లోకనాధము పంతులుగారికి లేఖ వ్రాసిరి. అవి తప్పవ్రాతలట. ఎట్లో? కొప్పరపువారు కాకినాడలో సభలు చేయలేదా? పోలవరము రాజాగారి అధ్యక్షతక్రింద సభకాలేదా? రాజాగారు సభచేయించుచు తమప్రియు పండితులగు తిరుపతిశాస్త్రిగారి నాహ్వానింపరా? 'ఆహ్వానించితిమిగాని రానన్నవ్వాడు బలవంతపఱచమైతిమి'. అని రాజాగారువ్రాసిరే. తిరుపతిశాస్త్రిగారు రానన్నపు డిర్వురకు నేమియు సంభాషణ జరుగదా! కొప్పరపువారి పద్యములను విన్న రాజాగారు తమ పండితునితో జెప్పకోరా? అందేమి అసంగతమున్నది? మఱియు పాడి వేంకటస్వామిగారు తమమిత్రులైన తిరుపతిశాస్త్రిగారిని సభకు పోదమురండనుటలో నసందర్భమేమున్నది? మైత్రితో నైన నుభయులు మంచిచెడ్డలు మాటలాడుకొనరా? పోతా ప్రగడ బ్రహ్మానందముగా రాహ్వానమంపుటయేగాక స్వయము గను తమ్మొగలిసి ఆహ్వానించిరే? తామేలసభకేగరాదు. తాము సింహాములు కొప్పరపువారు లేళ్లుఅని వ్రాసికొనిరే. వారిం జయింపఁ బోవుటకు వెఱవనేల ? 'సభకుందిర్పతిపోనిమాట నిజమే శత్రుత్వమున్నప్పుడా సభకుం బోవఁగనేల" అని మఱోకచో వ్రాసిరి. సింహాములకు లేళ్లనుజూచిన భయము కాబోలు !

ఇంతకుఁ గొప్పగపువారి 24-7-12 తేదీ జాబునకు ఖండ నగాఁ దామురాజాగారిని ప్రార్థించి ప్రతిమలాడి తమకనుకూల ముగా 27-11-1912 తేదీ వ్రాయించుకొన్న జాబులోనే మున్నది ?

"పురవాస్తవ్యులు శ్రీ కొప్పరపు కవులచే గోరబడి యొక సభ గావించిరి. ఆసభ కాలేజీలో జరుపబడినది. అందు నకు శ్రీ తిరువతి శాస్త్రిగా రాహూతులయ్యును కారణాంత రమునరారైరి. వారంసులకు రాకపోవుట శ్రీ కొప్పరపుకవుల క్షేమముకొఱకే యని తలచి వారిని బలవంతపఱచమైతిమి. సైసభ జరిగిననాడు శ్రీ తిరుపతిశాస్త్రిగారు మాపద్దనేయున్న వారు....వారికి వీరికిని సమావేశ ప్రసంగము జరుగనేలేదు. ఇచ్చట శ్రీ కొప్పరకవుల నిమిత్త మేర్పడిన సభలోని విశేషము లింతకన్న నిటవ్రాయు ననవసరంము".

తి.వేం. కవులు తాముచెప్పి వ్రాయించుకొన్న జాబులోనే సభ జరిగిననాడు తిరుపతిశాస్త్రిగారు మాపద్దనే యున్నారు." అని వ్రాసిరే. మఱి కోటిఫలికేగిరనియు సభాదినమున తిరుపతి శాస్త్రిగారచ్చట లేరనియు గుంటూరుసీమలో వ్రాసిరే. ఎవరివి తప్పువ్రాతలు. సభలోని విషయములింతకన్న నిట వ్రాయనవసరము' అనుటవలననే కొప్పరపువారు సభలో విజయధ్వజము నాటిన పద్యాలుచెప్పిరనుట స్పష్టపడుచున్నది. గదా. కొప్పరపువారు పౌరులనుగోరి సభ పెట్టించి తమ నా

హ్వానించినపుడు తామేల పోలేదో! ఆపోకపోవుటనేమనవలె?
ఇచట వర్ధా సూర్యనారాయణగారు వ్రాసిన పద్యములఁ
జూపెదము.

"వైరుల్ మాపయిఁ గాలుద్రవ్వివృథగావాసంబు గల్పించి గుం
టూరన్మాయెదుటం బడన్వెఱచిరో హో యంచుఁజాటింతు రౌ
వా రల్పోరఁగఁ దారసిల్లిమిము బిల్వంగెల్వఁ బోరేమి బా
సా రోసాలకుఁ గాని మూతిపయి మీసాలేల దోసాలకే

ఈ॥ గుంటపురమ్మునంను సభకున్మము రండనిచీరి కొప్రపుం
దంటలు పాఱిరంట యది తథ్యమెయైనను గాకినాడ మీ
రుంట యెఱింగి యందులకు నోడకవత్తురె? వచ్చిరచ్చటుం
బంటు తనంబుతో బిఱ్ఱవఁబంతురెమిమ్మటుమాటలేటికిన్,
ఇది యిటులుండ గర్తపురి నిర్వ్యయ మూఁడునెలల్వృథాగనే
మెదుళదుమన్న శాత్రవులనేపడఁగింప నటున్నపోటరుల్
పదియవనాటి యైదువలభంగినడంగిరె మూలనన్నచో
బ్రదికియికేమి యంచు? దెగబాఱకయూరక యుండుటేలొకో.

(తిరుపతి వేంకటకవులగ్రంథవిమర్శనము)

రాజాగారి యుత్తరము బ్రకటించుచు "మీరాజాగారు గనుక మీరు చెప్పినట్లు వ్రాసిరి. అని యందుకేమో ఇదిగో (శ్రీ) కె. సూర్యనారాయణమూర్తిగారి జాబు' అని దానినిగూడ బ్రకటించిరి. రాజాగారి యుత్తరమున కిది సరియైన నకలు-ఒక్క అక్షరమును వారలేదు. ఏమైనది? ఘట్టఘుటికాప్రభాతమైనది.

సీ. ప్రథమసభకుఁ దిరుపతిశాస్త్రి నెుదలు
పిలిచిన రాకుంట తెలిసివాయ
బుట్టి పద్యంబు చెప్పుట, దానిఁగృష్ణరా
యాది సభికు లరుదండి వినుట
కాలేజిలో సభగావిఁచు నాఁడది
తిరుపతి శాస్త్రికిఁ దెల్పి మనము
సభకుఁ బోవుదమని విభుఁడు పిల్చుట నేను
రాననియాతండు మానుకొనుట

సత్యములు గాకయున్న మీజనవరుండు
సాక్ష్యముగ మీకుఁ బంపిన జాబునందు
తన్నుగూర్చిన విషయమంతయును నట్లు
జరుగలేదని వ్రాయఁడే స్పష్టముగను.
(తి. వేం. గ్రంథవిమర్శనము)

తన జాబులో రాజాగారసత్య మాడలేదు. కొప్పరపు వారి వ్రాఁతను అసత్యమనలేదు. తిరుపతి వేంకటేశ్వరుల మొక్కు దీర్చిరి.

కాకినాడయందు జరిగిన సర్వవిషయములను వూసగ్రుచ్చి నట్లు వ్రాసి (శ్రీ) చాగంటి బాపిరాజుగారు 2-6-1912 చిన్న గ్రంథమును బ్రకటించిరి. శివరామశాస్త్రి గారిని గుఱించి చెప్పిన పద్యములు 'ఆశలడంగి నీగురులయుంతటివాఁడు, వశ్యా శివరామశాస్త్రి" ఇత్యాదులు శివరామశాస్త్రిగారు లేనపుడు

చెప్పినవని గుంటూరు సీమలో వ్యాసిరి. అది పచ్చిఅబద్ధము-ఎదుట లేకున్న -నీగురులనుటయెట్లు. వత్సా! అని పిలుచు కొట్లు? అదిగాక 10-9-1911 మనోరంజనిలోను, వేంకటరామ కృష్ణ భారతములోను, శివరామశాస్త్రి గారితోనే అన్నట్లు అపుడే ప్రకటింపబడెను.

కొప్పరపువారు తప్పుడు కవిత్వము చెప్పుదురు. "నారాయణ అది యుంగవిత్వమె" అగలాశువులో తప్పులుండుటలో గుండేహామెందుకు? అని గుంటూరు సీమలోవ్యాసిరి. తమ నిలు కడ కవిత్వములో నెందుకు తప్పులున్నవి. తర్వాత నేల దిద్దుకో వలసివచ్చినది. ఆ గుంటూరుసీమ గ్రంథములోనే మొట్టమొద టనే 6 వ పద్యము. "పరశివుపీడి...అని రేఫప్రాస నెత్తుకొని, డం బలరు" అని లకారప్రాసలోనికిం బోయిరి.

"స చ్ఛీలుఁడు జంకునేమొయని సాక్షులనన్యఁజూపినారము

(గుం. పూ. 282 పద్య)

వృద్ధిగాంచుత మీపినపాటియూరు. (గుం. ఉ. 59 పుట)

ఈరెండు పద్యములలో యతులు తప్పినవి. అంత యెందుకు? వారు ప్రతిజ్ఞచేసిన పద్యమే యెంత సోయగముగానున్నదో చూడుడు. 1933 లో అభినవ వాగను శాసనులు గిడుగువారు రాజమహేంద్రవరములో విద్వన్మహా కవులున్న సభలో "దోస మటంచు" అన్న పద్యము చదివి ఇందులో దోసమున్నదా? లేదా? అని అడిగిరి. వేంకటశాస్త్రిగారా పద్యమందే దోష

మున్నదా? చాలా చిత్రముగానున్నదే అనిరి. అప్పుడు గిడుగు వారు నవ్వుచు "రోసముగల్గిన నగవివరుల్ మనుగెల్వ్వాడు గెల్చి కేని" అని యంటికే ఓ కవివరులారా! మనుగెల్వ్వాడు. గెల్చు కేని' అని మధ్యమ పురుషక్రియ యుండవలెఁగాని ఓ కవివరు లారా! మీరు మనుగెల్చికేని' అని మధ్యమ పురుష కర్తృ ప్రథమ పురుషక్రియను వాడవచ్చునా? చెవ్వాఁడు. అనిరి. జవా బేమున్నది, గిడుగు పిడుగే అని నవ్వుటయే.

2. తిరుపతి వేంకటకవుల శతావధానములు - అసమర్థత.

తిరుపతి వేంకటకవులు గుంటూరి సీమను రచించుటకు ముఖ్యకారణ మానాడువారు శతావధానములు చేయుట కసమర్థులై దానిని కప్పిపుచ్చి, లోకములో తామింకను అవధానములు చేయగలవారమని, భ్రమింపజేయుటకేయని తలంప వలయును. ఏలననగా, క్రీ.శ. 1911 ప్రాంతమునకు, వారి యవధాన పాటవము పూర్తిగా తగ్గిపోయినది-ఆనాటికి కొప్పరపు సోదర కవులు-మద్రాసులో శతావధానము లఖిలాంధ్ర విద్వత్కవి మండలి సమక్షమున జయప్రదముగా నిర్వహించి శతావధాన కవితారంగమును నాక్రమించినారు. అవి యాంధ్రదేశమున వ్యాప్తిగన్నవి.[1] తిరుపతి వేంకటకవులు-సోదరకవులకు పోటీగా శతావధానములు చేయలేకపోయినారు. కొన్ని చోట్ల చేసియు విఫలులైనారు. ఈ గుంటూరి సీమయందే-వారు.

---

1. కొప్పరపుకవుల యష్టోడిండిమము 1911 లోనే ప్రకటితమైనది.

1. బావట్ల శతావధానము (పుటలు 99–104)
2. వేమవరాగ్రహార శతావధానము (119–122)
3. బ్రాహ్మణకోడూరి శతావధానము (52–54)

చేసినట్లుగాను, అవి జయప్రదముగా జరిగినట్లుగాను ముద్రించుకొన్నారు కాని యీ మూడును సరిగా జరుగనేలేదు, అవి ఆ కాలమునందే పత్రికలలో వివరములు ముద్రితములైనవి. గుంటూరిసీమలో వాని వ్యాప్తియే లేదు.

బావట్ల శతావధానము

బావట్ల పురవాసులు, తిరుపతి వేంకటేశ కవులచేత నవధానసభ చేయింపగా, వారు కొన్ని సమస్యలను పూర్తిచేయలేక పోయిరి. అవధాన పద్యములుకూడ తిరిగి చదువలేకపోయిరి అంతయు రసాభాసమైనది. వారు సభ్యుల అనుగ్రహముపై ప్రార్థన పద్యములుకూడ చెప్పవలసిన యగత్య మేర్పడినది[2] బావట్లలో తిరుపతి వేంకటకవులు పూరింపలేని సమస్యలను సోదరకవులు చీరాలలో అలవోకగా పూరించిరి,

వేమవరాగ్రహార శతావధానము

ఈ శతావధానము, తిరుపతి వేంకటకవులకు, జానపాటి పట్టాభిరామశాస్త్రి, వేలూరి శివరామశాస్త్రి మొదలగువారు

---

2 పూర్తి వివరములకు సోదరకవుల చీరాల శతావధాన పీఠిక చూడుడు పుటలు 7-10. (25-10-1911).

అధిక సహాయము చేయుగా వీరెక్కిట్లో గక్కి-క్కిరి. పృచ్ఛకు లొకటి కోరగా శతావధానులు మఱియొకటి చెప్పిరి-అవి.

1. వృత్తములలో మార్పులు.
2. ప్రాసవిశ్రమ భంగములు.
3. చెప్పినవానిలో దిద్దుబాట్లు.

ఇక పృచ్ఛకుల ప్రశ్నలకు లెక్క-యే లేదు, దీనికి శతావధానులు ప్రత్యుత్తర మీయ లేకపోవుటయే హేతువు. ఈ శతావధాన మెంత యసంగతముగా జరిగినదో, శ్రీ రామకృష్ణ మహాభార ము పస్పశము 66 నుండి 76 పుటలలో విస్తరింపబడియున్నది

బ్రాహ్మణకోడూరు శతావధానము

ఈ శతావధానమున, తిరుపతి వేంకటకవులే మేమిక శతావధానము చేయలేము. శతావధానమున కొక నమస్కార మని, తమ యశక్తతను విన్నవించుకొనుచు తమ యిష్టదేవత నిట్లుప్రార్థించినారు.

చ. "వయసు గతించుచున్నదిక వల్దవధానము"లంచు మేముత
ద్దయు ఐతిమాలియేటికవధానములన్ సమకూర్చెదన్న" నా
దయకొకడున్నె వార్ధకముతాత"యటంచువచించెదేమొ' అ
ట్లయిన"తథాస్తు" నీ యభిమతార్థముతీర్చెదమమ్మ శాంకరీ

పై వానిని గమనించియే, సోదరకవులు-తమ హెచ్చరికలో

సి. "సన్యాసమీయవే శతావధానమునకో
భారతీ' యని మ్రొక్కువారలెవరో?'

అని ప్రకటించినారు. ఈ హెచ్చరికలో పై శతావధానములను గురించి, 10 నుండి 15 వఱకు 6 పద్యములు గలవు.

పై వివరములనుబట్టి గుంటూరిసీమలోని శతావధాన విషయములన్నియు నా మూలాగ్రముగా, నబద్ధ ప్రవాతలని, కల్పితములని బుజువగుచున్నది.

ఈ యవధానములేగాక, గుంటూరిసీమ ఉత్తరరంగమున 62-64 పుటలలో "గుంటూరు కాలేజీ శతావధానము" - అని తిరుపతి వేంకటకవులు శివరామశాస్త్రి గారిపై చెప్పిన పద్యము ముద్రించుకొన్నారు. ఈ శతావధానము చేసినది శివరామశాస్త్రిగారు కదా. మఱి దీనిని తమ శతావధానములతో పాటు నిందు ముద్రించుట కావశ్యకత యేల కలిగినది? అనగా క్రీ. శ. 1911 నాటికి వారికి తామవధానములు చేయలేమనియు శివరామశాస్త్రిపై నవి చేయుభారము వేసినామనియు లోకమునకు తెలుపుటకే - దీనివలన ముందు నేను వ్రాసినట్లు క్రీ. శ. 1911 నాటికి తిరుపతి వేంకట కవు లవధానములుచేయు లేరన్న సంగతి ధ్రువమగుచున్నది.

"కొప్పరపు సోదర కవులు శతావధానము నూఱువఁది కైనను నొక్క దినమునసే చేసెడివారు"

ఈ విషయమును గూర్చి- రామకృష్ణ కవుల అట్టహాసము 82వ పుటలో నిట్లు గలదు "నాడు తిరుపతి వేంకట కవులు చేసిన యవధానము కంటె కొప్పరపు కవులు చేసిన యవధానము వేయిరెట్లెక్కువగానున్నదనుట కెంతమాత్రము సందేహము లేదు. గురువులు రెండుదినములలో పూర్తి చేసిరి. శిష్యుడు శివ రామశాస్త్రి నాలుగు దినములలో పూర్తి చేసెను.

"కొప్పరపు వారొక దినమునందే యేక దీక్షాపరులై దాహమునై నను పుచ్చుకొనక స్థలమును విడువక తమ ప్రతిజ్ఞను కొనసాగించు కొనిరి."

ఇది యొక్కటియే కొప్పరపు వారి శతావధాన సామర్థ్య మునకు జయపతాకయని చెప్పవచ్చును,

వేంకటశాస్త్రి గారు జీవించి యున్నప్పుడే గుంటూరి సీమపై వెలువడిన ఖండనగ్రంథ మొకటి గలదు. దాని పేరు భావార్ణవము. దాని కుపోద్ఘాతమును ఆంధ్రప్రదేశ సాహిత్య అకాడమీ కార్యదర్శులైన శ్రీ దేవులపల్లి రామానుజరావు గారు వ్రాసిరి.

ఈ గుంటూరి సీమంజూడగనే నెలుట కొండలు మండినది అందు నియోగుల దూషించు ఘట్టమున్ జూచినాడు. వీరావేశ మెత్తినది. అసలే నెల్లూట్ల. అమాత్య శాఖీయుడు. అందును దేశ పాండ్యాహోదాగలవాడు. యువకర క్తము మేనిలో ప్రవహించు

చున్నది. అమాత్యులకున్న మహాభిమానముతోఁబాటు నియో
గుల నైసర్గిక నిరుపమాన కవితాధారయున్నది. సచివులకుఁగల
సంగర శూరత్వమున్నది. అతని భావములు పొంగి పొరలినవి
అదియే "భావార్ణవము" ప్రాచీనాంధ్ర కవులు భావవీధి పొడ
గట్టి మాటాడినట్లు వ్రాసినాఁడు.

"కనుఁడు మీరలు కొప్పంపు కవుల చిత్తులు
రప్పలు చున్నవి భూమి గర్భమున నిపుడు
పట్టి కలములకిఁ కనేని బదును బెట్టి
ఎదిరి తొమ్మును బగులఁ జీల్చెదరు గాక.

ఇంకేమున్నది-కలము కదము ద్రొక్కినది, భావములు పరవళ్ళు
పాటినవి కవితావేశముతో ఆత్మాభిమాన మఖండ ప్రవాహ
మైనది.

ఇంకనీకైత మావాని నెదిరియాడఁ
దమనుపుట్టించు బ్రహ్మకు ఁదరముగాదు
పందెమొడ్డి వచింతునభంబుఁబగుల
నాంధ్రభారతి మాయింటి యాడుబిడ్డ (167)
ఆంధ్రభాషయనిన నదయరదేమొకో
యదినియోగివలన నలరునంట
ఇలసియోగియనిన నెఱుఁగ లేదేమొకో
ఆంధ్రభాషయనఁగ నతఁడెయఁంట.

ఎవరైనను నియోగులను విమర్శించిన

సీ. తిక్కనామాత్యుండు తిక్క తిమ్మిరిబాపు
నాచనసోముండు పీచమణచు
శంభుదాసుఁడుకిన్క శారదనేత్రింగు
పోతనతాత ముత్తాత దెలుపు
శ్రీనాథుఁడెదురేగి చెంపలు వాయించు
ముక్కుతిమ్మన లేచి ముక్కుఁబట్టు
గండపెండేరంబు గర్జించి తొడగొట్టు
పింగళియాకొన్న సింగమగును.

గీ. ఇట్టివస్తాదులింకెంద ఱేనియుండఁ
జాలుననృతోక్తు లెట్లు పసందుగొలుపు
ఎవరురా? మా యమాత్యులనీసడించి
కలమునడిపెడు మొనగాఁడు తెలుగునేల.

అని నియోగికవితాజయభేరి మ్రోగించి సవాలుచేసినాడు.

"దోసమటం చెఱింగియును దుందుడు కొప్పఁ గఁ బెంచినార మన్న తిరుపతి వేంకట కవుల ప్రతిజ్ఞా పద్యమునకు, కవిత్వమే యొక్కరి సొమ్ము గాదని యిట్లు జవాబు చెప్పినాడు.

చ. చతుర కవిత్వతత్త్వ పటుసంపద యొక్కరి సొమ్ముగాదు భా
రతి దయ సొధవార్థి; కవిరాజుల మానసముల్ ఘటంబులా
యతము కొలంది లబ్ధమగు' నంచని మాసచివుండె చెప్పయే
మతమున వీర లింతటి హిమాకుఁ బూనిరొ చెప్పరే కవుల్

హిమాశతు - ఉర్దూపదము ధైర్యము; సాహసము అని యర్థము. ఇందలి మూడు పాదములు, కనుపర్తి అబ్బయామాత్యుని యనిరుద్ధ చరిత్రము నందలివి - ఇచ్చట సమయానుకూలముగ నుపయుక్తములైనవి.

నన్నయ యాంధ్రకవితా జనకుడని తిరుపతి వేంకటకవులు వ్రాయగా- నెల్లుట్ల-

"నన్నయకు ముందు నాంధ్ర వాఙ్మయముఁజూఁప
జాలదా! యుద్ధమల్లుని శాసనంబు
దాని యందలిభాషయాంధ్రఁబు గాదె
అందునఁ గనుంగొనంగఁ బద్యములు లేవె.

ఈ కలియుగాన నీ భాషనింత కరయ
శాతకర్ణి నృపాలునాస్థాన ముండి
మాయమాత్యుడు దేవళరాయ డొకఁడు
స్థాపనముజేసెఁ బో యీ విచారమేల?

అని విమర్శించినారు.

ఆంధ్రరాజగు శాతకర్ణి యాస్థానమున దేవళరాయు డాంధ్ర భాషాస్థాపనము చేసెనన్నవిషయ మీనాటివారికెవ్వరికిని తెలియదు.

కావ్యాంతమున కొప్పరపు కవులిట్లు కవిని ప్రశంసించినట్లు వ్రాసినారు.

గీ. ఈయదే నాఁటి సంబంధమో యెఱుంగ
మెంతజేసితి మాకోసమీ వమాత్య
నిర్భరానందమందు మునింగినాము
తెలుపవే నీఋణంబెట్లు తీర్తుమేము.

ఉ. మానయమందలంచి యెసుమా కవిరామ! సతీలలామలి
క్ష్మీనరసాంబచచ్చుటయు మీజనకుండు మహామహుండురా
మానుజనేఁబెండ్లియుయియాయమయందున నిన్నుగాంచెనే
ట్లైనను వేంకటేశ్వరమహాత్ముఁడుపూజ్యుఁడుమాకునెప్పుడున్

గుంటూరిసీమ వివాదగ్రంథము. ఒక వివాదగ్రంథము ముద్రితమై ప్రచారములోనున్నప్పుడు, దానిపై విమర్శగ్రంథము వచ్చినప్పుడు, దానినిగూడ సేకరించి, ఆయాగ్రంథములను గూర్చి వ్రాయుట, వాఙ్మయ చరిత్రకారుని కర్తవ్యము. ఇట్టిది జరిగిన గాని వివాదగ్రంథముల యందలి విషయ విచారణచేయవీలు పడదు. కాబట్టియే-భావార్ణవము నుండి యింతగా నుదహరించుట జరిగినది.

సత్యాన్వేషణమే సాహిత్య చరిత్రకారుని ధ్యేయమని పాఠకలోకము గ్రహించుగాక! ఈ భావార్ణవమునందలి, యపూర్వకవితావేశమును, శైలిని, పత్రికలన్నియు ముక్తకంఠముతో ప్రశంసించినవి.

రామకృష్ణామాత్యుడీ భావార్ణవమును చెళ్లపిళ్ల వేంకట శాస్త్రి గారికి పంపగా, వారు ప్రత్యుత్తరమీయలేదు. అప్పుడు

స్వయముగా రామకృష్ణామాత్య విజయవాడ వెళ్ళి వేంకట శాస్త్రిగారిని గ్రంథమును గూర్చి అడుగగా "అబ్బాయీ! నీ గ్రంథము సాంతము చదివినాను. మమ్ములను తిడితేతిట్టినావు గాని, నీకవితాధార మహాద్భుతముగానున్నదని ప్రశంసించి నారట! అనగా నీగ్రంథమునకు జవాబుగ్రాయుట యసాధ్యము గ్రాయలేము" అని యర్థము.

రామకృష్ణామాత్యుడు చిన్నవయసునసే కీర్తిశేషుడైనాడు. భావార్ణవము. మఱియు నీతని కృతులు పునర్ముద్రణము చేయుటకు ప్రయత్నములు నియోగి మహాసభ వారు చేయుచున్నారు.

3. "తిరువతికవుల సాహిత్యసమీక్ష" అనునది తిరుపతి వేంకట కవుల గ్రంథములనుగూర్చి విమర్శ సిన గ్రంథము. దీనిని శిష్ట్లాలక్ష్మీకాంత శాస్త్రి గ్రాసెను. ఇందు నేడు తిరుపతి వేంకటకవుల సంపూర్ణ గ్రంథావళిలో ప్రకటితమైనవి తప్ప తక్కిన వారి రచనలను గుఱించిన ప్రశంసలేదు. అంతేకాదు. ఆనాడు పత్రికలలో ప్రకటితములైన, తిరుపతి వేంకటకవుల పైవచ్చిన విమర్శల నీగ్రంథరచయిత యెఱుగడు. దీని విమర్శన మీవఱకే వెలువడినది.[1]

ప్రస్తుత మీగ్రంథమున— గుంటూరిసీమను గూర్చి గ్రాసి నపుడు కొప్పరపు కవులను గూర్చి, యెట్లుగ్రాసినదియు తెలిపి,

---

(1) దీనినిగూర్చి నావిమర్శ. భారతి సెప్టెంబరు అక్టోబరు 1966 సంచికలలో విరోధికృత్సంవత్సరాది సంచికలోను గలదు.

అప్పైదాని ఖండనను వ్రాయుచున్నాను. ఈ గ్రంథరచనా కాలము నాటికి అనగా 1966 నకు పూర్వము గుంటూరుసీమ పైవచ్చిన విమర్శలను, నింతకుముందు చూపియే యున్నాను. అయినను ప్రస్తుత గ్రంథకర్త వానిని గమనింపకుండ, ఎంత యజ్ఞాన విలసితముగా కొప్పరపుకవుల గూర్చి వ్రాసినారో చూడుడు.

I సోదరకవులు గంటకు 200 పద్యములు పైన చెప్పగలరు.

(2) సున్నయె సంస్కృతంబు పరిశోధనసేయఁగఁదెల్గు భాషలో
నున్న ప్రవేశమంతయును నొక్కరవంతయె, సత్కవిత్వమం
దున్న రసప్రసారమదియున్ లవమే.

ఇటువంటి వారు కొప్పరపు గవులు. ఇంక

(3) చరణంబుల్ విడనాడి కొన్నిటను ప్రాసస్థానముల్ గొన్నితొం
దరలోఁ బాడొనరించి కొన్నిట యతిస్థానమ్ములక్ మార్చియ
క్షరము.ల్ గొన్నిటి మధ్యమధ్య దిగమ్రింగన్ నేర్చి యున్నట్టికొ
ప్పరపు న్వారల యాశుధారక వితావ్యాపారమే పాటిదో.

యని ప్రవాదము గలదు." పుట 142

1. మొదటిదానికి జవాబు. ఆశువు 2 వందలపైన అన్నారు సంతోషము. రెండు వందలకుగాదు నాలుగు వందలకుపైన అనవలె. ఆంధ్రభోజులగు పిఠాపురము మహారాజావారి సమక్షమున "ఘటికాద్వయిని" అనఁగా 48 నిమిషములలో పద్య

శతత్రితయంబు" అనగా 300 పద్యాలు చెప్పినట్లానాటి పత్రికలు ఘోషించినవి.

2. మున్నయె సంస్కృతంబు - ఇట్లే శిష్ట్లావారెట్లుసగల్గిరో సోదరకవుల గురువగు శ్రీ రామడుగు రామకృష్ణశాస్త్రుల వారితో తి.వేం. కవులు స్వయముగా మాటాడి తెలిసికొనిరి. వేమవరపు శతావధానము చూచిన దెలియును.

తెల్గుబాసలో ప్రవేశము రవంతట - ఈసంగతి శిష్ట్లాకేమి తెలియును. తిరుపతి శాస్త్రిగారికి తెలియును. గుంటూరులో శివరామ శాస్త్రి గారు శతావధానము చేసిన తరువాత తిరుపతి శాస్త్రిగారిట్లనిరి. "బాల్యోపదేశమునన్నెదిర్చితివి గొప్రవంపుం గవిన్ ప్రగంథ సాకల్యంబున్నదో లేదొయంచు మదినీక్షించి గొంకు నస్మన్మాన శ్మల్యంబెంతయు నూడదీసితివి" అన్నారు. దీనింబట్టి సోదర కవులకు గ్రంథ సాకల్యంబున్నదని తిరువతి శాస్త్రిగారే యొప్పుకొన్నట్లు తేలుచున్నది గదా!

సత్కవిత్వమందున్న రసప్రసారమదియున్ లవమే—సత్కవిత్వమన్నారు. అందుకు సంతోషింప వలసినదే. మతిరసము లేనిది సత్కవిత్వమెట్లైనదో — పోనీలవమైన రసమున్నదని ఒప్పుకొన్నారు. సంతోషము.

"మాకందగోస్తనీమాకరందరసాతిరేకంబునకు మంజుటీకపాక"

మిత్యాదిగా ఆర్యసోమయాజుల లక్ష్మీనారాయణశాస్త్రి ప్రము

ఖులా చెన్నపురిం బ్రశంసించిరి. వారికి మీమాత్రము తెలియు దోటు.

శి. చరణంబుల్ విడనాడి....." అని ప్రవాదమట. శిష్లవారికి ప్రవాదశబ్దార్థము తెలిసినట్లులేదు, ! పరస్పర కథోపకథనము 2 ఒకరినొకరు ముచ్చట లాడుట శి లోకవాదము పరంపరగ వచ్చినమాట. ఇమ్మూడర్థము లిటఁబట్టవు. గుంటూరు సీమ ఉపోద్ఘాతమందీపద్యము గలదు.

ఇక ఈ అన్నదానికి సూటిగా, ధాటిగా, పాటవముతో, మత్తేభమున కుత్తలపాటు గలిగించి చిత్తుచేయు నీకింది వ్యాకరణశాస్త్రి కవివర్యుని శార్దూలముంజూడుడు -

ఈ. ఆలోచించుటలేదు కల్పనకుఁ బద్యారంభయత్నంబు ము న్నే లేదించుక ప్రాసకేని యతి కేసిన్ గొంకు గన్పట్టదే యాలస్యంబును గల్గబోదు భళిరా ! అయ్యారె! యివ్వారికిన్ బాలేయౌ జుమియాశుధార కవితా ప్రారంభ నిర్వాహముల్.

4. "వారికి (కొప్పరపు కవులకు) తలకు మించిన పని శతావధానము, అష్టావధానము కిను కినుముగా నారెంటి యందు ద్వేలు పెట్టుచు వచ్చిరి" (పుట 143). ఇది తి. వేంక. సాహిత్య సమీక్షాకారుని విజ్ఞతకొక మంచి యుదాహరణము.

సోదర కవులకు తలకు మించినపని శతావధానము గదా పాపము సమీక్షాకర్త గుంటూరి సీమనైన సరిగా చూడలేదు. అందులో కవ పుటలోనే.

"సరిగ శతావధానములు చక్కఁగజేసెడి వారు పూర్వమే
వరలిరి నేడు లేరనెడు వార్తలు కల్లలు దివ్యవాక్ఝురీ
భరపరిపూరితాద్భుత సభానదలంకరణ ప్రచారసుం
దర తర భావ భావుక కనద్భవదీయ వధాన సంపదల్"

అని పత్రికా ముఖమున-తిరుపతి వేంకట కవులు బాహాటముగా, "పూర్వపు కవులే శతావధానములు చేసెడివారు. నేడు లేరు" అన్న వాక్యములు కల్ల చేసితిరి "అని ప్రకటింపగా, ప్రస్తుత గ్రంథకర్త వ్రేలు పెట్టిరి" అని వ్రాయుట యెట్టి సాహసమో ప్రాజ్ఞులు తెలుపుదురు గాత - గ్రంథము పేరు "గుంటూరిసీమ" అని యుండగా, పేరు కూడ సరిగా తెలిసికొనక - "గుంటూరు సీమ" అని వ్రాసిన సమీక్షను గూర్చి యింతకంటె హెచ్చుగా వ్రాయ నగత్యము లేదు. పాఠకలోకము గమనించుగాక!

విజయము

'తెలుగు మీసంబునిలువంగఁదిరువ్వఁడింక' అని కొప్పరపు వారన్నారు గదా! ఆవిషయమేమైనట్లు? రాజులకు వివాదములు కల్గినదో యుద్ధములు చేసి చంపుకొని రాజ్యములాక్రమింతురు. అది వారి జయము కవుకు వివాదములు కల్గినప్పుడో వారెదుటి వారిని వాక్కులతో నేనిరుత్తరులంజేయుదురు. అదియే జయించుట. ఇది వీరి జయము. పూర్వకవులట్లేయొనర్చిరి. అంతకంటె మఱి యేమి చేయుదురు.?

ప్రస్తుతము మన కొప్పరపువారికి తిరుపతి వారికి ఏదో వైవిధముగా వివాదమేర్పడినది. అందెవరు గెల్చిరి? వారిగ్రంథా

లలో వారే జయించితిమని వ్రాసికొందురు. వీరి గ్రంథాలలో వీరే జయించితిమని వ్రాసికొందురు. మన మెవరి మాటను నమ్మొదము? అదిగాదు. జరిగిన విషయములంబట్టి మనమే నిర్ణయించుకొందము. సభ చేసి మధ్యవర్తి నుంచి బలాబలములఁ దేల్చుకొందు రేమో అన్న పరీక్షార్థము సభ జరుగ లేదు. ఇరువురు కూడను లేదు. పరీక్షార్థము కూడ లేదు కాని భోజనార్థము కూడిరి.

1. ఏకా రామయ్య పంతులుగా రుభయులకు విందు చేసిరి.అపు డుభయులు కలిసిరి. భోజనానంతరము ఏకా లక్ష్మీ నరసింహము పంతులుగారు తాంబూలము లిచ్చుచో ముందు కొప్పరపు వారి కందినది. ఆవల తి. వేం. కవుల కందినది. అపుడు వేంకటశాస్త్రిగా రేమన లేదు గాని తిరుపతిశాస్త్రి గారు కొంచెము మెలికె పెట్టిరి. అపుడు లక్ష్మీనరసింహము గారు నేను వరుసగా నిచ్చుచు వచ్చుచున్నాను. మాకందఱు తుల్యులే. ఇందులో నెక్కువ తక్కువ ప్రశ్నయే లేదనిరి. అపుడు తిరుపతి శాస్త్రి గారికి గుక్కతిరుగక ఒప్పుకొనక తప్పినదిగాదు. పిదప రామయ్య పంతులుగారు వచ్చి ముకుళిత హస్తములతో నారెండు కోర్కెలలో నొకటి దీర్చితిరి. రెండవది ఆశుకవిత్వము చెప్పు కోరిక తీర్చవలసియున్నదనఁగా వేంకటశాస్త్రి గారు మీరు విందునకు మమ్మాహ్వానించు నపుడే 'ఆశుకవిత్వము మహాభారమైనది' అని చెప్పితిమిగాదా అనిరి.

2. శ్రీరాజా మంత్రిప్రగడ భుజంగరావు బహద్దరువారి రెండవ కూతురు పెండ్లిలో నుభయులు కలిసిరి. ఇచట వేంకట శాస్త్రిగారి అక్షరములనే వ్రాసెద. "ఇటీవల కొన్నాళ్ళకు శ్రీరాజామంత్రిప్రగడభుజంగరావుగారి కుమార్తె వివాహంలో తారసించాము. భోజనాలవేళ కలుసుకున్నాం. ప్రీతిగా మాట్లాడారు. నాకూ ఎంతో సంతోషమైంది. ఆకాస్తసేపూ చక్కగా ఒక్క కడుపున పుట్టిన వాళ్ళలాగా మాట్లాడుకొన్నాం. తిరుపతి శాస్త్రి ఆపెళ్లికి అసలే రాలేదో ఏమో జ్ఞాపకంలేదు.....కాని మళ్లా జరిగిన ఇంకో కొత్త పెండ్లి సభలో ఆ జమీందారుగారు కవిత్వ సభా యాజమాన్యాన్ని నామీదే వుంచారు. వారినీ మమ్మల్నీ అందరినీ సమానంగా గౌరవించారు. మావాడి వుద్దేశం వాళ్ళకీ మనకీ గౌరవంలో యేదో కొంచెమేనా తేడా వుండాలని. నాకున్నూ ఈ చాదస్తం లేకపోలేదు కానీ, యిదేమేనా పరీక్షార్థం యేర్పడ్డ సభ కనకనా ఆలాటి తేడా పాడాలకు? ... అందుచేత నాకేమీ లోటు కన్పించలేదు... అంతట్లో జమీందారు గారిని అభినందించడానికే అనుకున్నాను వక వద్యం ప్రారంభించాడు. దాని చివరి చరణాలలో వివాదాంకుర బీజాన్ని నాటుతూ "పులులన్ మేకలనొక్క చెర్వున జలమ్మున్ద్రావఁ గాఁ జేయు చర్యలు చూపించితివయ్యా శ్రీభుజగభూపా!! అన్నాడు. ఆ పట్లాన్ని వేంకట సుబ్బరాయ కవిగారు వెంటనే పద్యం మళ్లా ఒకటి ప్రారంభించి చెప్పాడు" అని కథలు గాథలలో కలదు. ఆపద్యము...తొండమున్ ముడిచి

వద్దాల్ దీయు నేతత్ గజంబుల సింగంబుల నొక్క రేవున
జలంబుందాగ్గఁగాఁ జేసితే అలఘూద్యద్విషణా వినిర్జిత సురేజ్యా
పూజ్యవిద్యానిధీ" అనునది. దీనిని (శ్రీ మిన్నికంటి గురునాథశర్మ
గారు మొదటి పాదము జ్ఞాపకము లేదని యీ మూఁడు పాదా
లను దెలిపిరి.

కొప్పరపువా రాపద్యము చెప్పిన పిదప తిరుపతి శాస్త్రి
గారు మఱుమాటాడ లేదు. చదువరులారా! ఈ మాటాడకుంట
నేమనుకోవలె? తిరుపతిశాస్త్రి గారు ఎంతోసేపటి నుండి తన
మనస్సులో పద్యము నూహించుకొని తాము పూర్తైనట్లు
కొప్పరపువారు మేకలైనట్లుగా పద్యము చదివినాడు. ఆ విధ
ముగా తిరుపతిశాస్త్రి గారి నోటి నుండి పద్యము వచ్చెనో లేదో
అది సాంతమైనదో లేదో ఆ పద్యాభిప్రాయము నెంతలో
గ్రహించెనో వెంటనే ఆలోచింపకుండా ఆవేశముతో నోటికి
వచ్చినట్లు కొప్పరపు కవిగారు పద్యము చెప్పిరన్న మనమేమను
కోవలె. ఆలోచింపకుండనే చెప్పిన పద్యమెట్టున్నదో చూడుడు.
చివర, పూజ్యవిద్యానిధీ అని యొకసారి, పూజ్య, విద్యానిధీ
అని ఆపి ఒకసారి పలికి సింహగర్జన మొనర్చెనట. తిరుపతిశాస్త్రి
గారు తన పద్యములో తాము పులులైన, కొప్పరపువారి పద్య
ములో కొప్పరపువారు సింహములగుదురు. ఎట్లగుదురో? ఎందు
వలన నగుదురో? ఏతద్గజంబుల ననుటలో నేమి స్వారస్య
మున్నదో? సరే దానికేమి ఇంకొక తమాషా వినుఁడు. కొప్ప

రఘు వారి పద్యము విన్న తిరుపతిశాస్త్రి గారికి పట్టరాని కోపము వచ్చినది, ఆ కోపమునేదో భయమప్పటి కణచి వట్టినది. కానిచో నేల బదులు మాటాడరు? ఆవల కొంత సేపటికి . తమ బసకు వి. వేం. కవులు వెళ్ళిరి. తమ బస శ్రీ వేలూరి శివరామశాస్త్రి గారి బావమఱది యగు శ్రీ మైలవరపు కృష్ణమూర్తిగారి యింట్లో. ఇక నేమి? అక్కడికి వెళ్లుట తోడనే తిరుపతి శాస్త్రి గారు వేంకటశాస్త్రిగారి మీద విఱుచుక పడ్డారట. నీవెందుకూర కున్నావు అన్నాడట. కొప్పరపువారి నెన్నో తిట్టినట అందొకటి "గోరీ కట్టింప నకాకవిప్రతతి కర్థిన్నేడు హేలాపురిన్" మొదలై నవి. అక్కడ ఊరకుండుటేమి? ఇక్కడ తిట్టి గోల చేయుట యేమి?. ఈ తిట్టిన సంగతి భుజంగరావుగారికి తెలిసినది. వేంకట శాస్త్రిగారే నేను చెప్పితినని కథలు గాథలలో వ్రాసిరి. భుజంగరావుగారు కొప్పరపు వారికి చెప్పకుందురా? అందువలన నేగా కొప్పరపువారు బుట్టగొఱిగించి యిత్యాదిగా కాకినాడలో మిక్కిలి దూషించినది.

అంత తిరుపతిశాస్త్రి గారికింకొక పీడ వచ్చిపడినది. ఆ హేలూరిలో నున్న శ్రీ వేమూరి శ్రీరామశాస్త్రి శతావధాని గారు కొప్పరపు వారిని శివరామశాస్త్రి గారిని తిరుపతి వారిని వడ్డాది సుబ్బారాయ కవిగారిని విందునకు పిల్చిరి. తిరుపతి శాస్త్రి పోవుటా? మానుటా? వేంకటశాస్త్రిగారు వెళ్ళక తప్పదన్నారట. నిన్న తిట్టిన తిరుపతిశాస్త్రి నేడెట్లు వారి పంక్తింగూర్చుందురు

అందువలన నా కడుపులో నొప్పి నేను శివరామశాస్త్రి యుభయులము రామన్నారట. వేంకటశాస్త్రి గారు వెళ్ళి కొప్పరపు వారితో గూడి భుజించిరట. భోజనాంతమున తిరుపతిశాస్త్రి శివరామశాస్త్రి ఉభయులు వచ్చి యడిగి అన్నము పెట్టించుకొని తినిరట. (చూడుడు కవులు గాథలు 452పే)

3. గుంటూరులో తి. వేం. కవు లవధానమొనర్చిన మఱునాడు 20-8-1911 ఉదయము కొప్పరపు వేంకటసుబ్బరాయ కవిగారు తి. వేం. కవుల బసకు వెళ్ళినపుడు జరిగిన సంభాషణమున ఆశుకవిత్వమును తెగనిందించిరట. అంతయు విని విని చివరకు కొప్పరపు కవి లేచి "తమకు సాధ్యముగాని యద్దాని నొరులు - ఖండనము సేయుటెందును గలదుగాఁ" అని చెప్పఁగనే యిరువురు కినిన్నాస్తి, మెదలకుండ నుండిరట.

4. తి. వేం. కవులు 19-8-1911 తేదీ గుంటూరులో శతావధానము చేయునపుడు పృచ్ఛకులడిగిన కొన్నిటిని చెప్పవలనుపడదని తిరస్కరింప నాపృచ్ఛకులు కొప్పరపు కవిని చెప్పుడని నిర్బంధింప వీరు వెంటనే ఆశువుగా వానికి సమాధాన మిచ్చిరట. వారు చెప్పని వానికి వీరు చెప్పిన దీని నేమందము.

5. ఇక కాకినాడలో సరేసరి. తమ్ము నాదరముతో పోషించుచున్న రాజాగారి సభకే పోక తిరుపతివారు మొగము తప్పించుకొని పోయిరి. దీనినే మందము? కనుక విజయు మెవ్వరిదో నేను జెప్పటయేల చదువరులారా? మీరే యోచించుకొనుఁడు.

ఎనిమిదవ ప్రకరణము

గ్రంథరచనము - చరమదశ

కొప్పరపు సోదర కవులాశుకవితావధానములు చేయుటయే గాని గ్రంథరచన చేయుట లేదని, పరిముఖులెవరో యొకసారి "మీరు గ్రంథము రచింపరేమి?" అని హెచ్చరించిరట-వెంటనే వారు "ఆశువుగనే ప్రబంధములు మేము నిర్మించుచుండ మీరిట్లనెదరేమి లిఖింపలేదుగదా యనెదరా? చూతము లిఖించు కాలము ముందులేదా?" అనిరట. సోదర కవుల జవాబులో ఎంతో సత్యమున్నది - వారి యాశుకవిత యైనను అవధానకవిత యైనను ప్రబంధముల రీతిని రస భావవర్ణనాదులతో నుండును, ఇదియే వారికి నితర శతావధాన కవులకు భేదము - ప్రస్తుతము కొన్ని కృతులను గూర్చి తెలుపుచున్నాను.

1913 నకు పూర్వమే వీరు కృష్ణకరుణా ప్రభావము. దైవసంకల్పము. అను రెండు కావ్యములను కుశలవ నాటకమును వ్రాసియుండిరట. సోదరకవుల యింటనుండి ఓంకారము గురవ రాజ కవి చదువుకొను చుండెడివాడు. ఒకసారి యితని కడ కుశలవ నాటకమును జూచితినని శ్రీ మిన్నికంటి గురునాథశర్మ గారు తెల్పుచు నందలిదని

ఉ॥ ఇంగిత మింతలేక యొక హీనుఁ డొనర్చిన నిందచేతనే
... ... భవత్సమాఖ్యకున్
భంగముగల్గునేయొకఁడుభ్రష్టుఁడెఱుంగకయుమ్మివైచినన్
గాంగతరంగిణీ జలముకల్మష మైచనునే నరేశ్వరా!

అను పద్యమును జదివి విన్పించిరి. మఱియు శర్మగారు కంధములో నున్న ఓంకారము గురవరాజు కవిగారికి సదరు నాటకమును గూర్చి వ్యాయుగా వారు జవాబే వ్యాయులేదట.

మఱొకటి 5-4-1936 తేదీ శ్రీ వేంకటరమణ కవి శతావధానిగారు మిన్నికంటి గురునాథశర్మగారి యింటికి వచ్చి సుబ్బరాయ శతకమిచ్చి వారింట వారము రోజులుండి దైవ సంకల్ప గ్రంథమును విన్పించిరట. ఆగ్రంథము లిప్పుడే మైనవో: కవికుమారునకును శ్రద్ధ లేకపోవుట చిత్రము. ఇప్పుడు 1936 సంవత్సర మచ్చైన సుబ్బరాయశతక మొక్కటి మాత్రము మనకు లభించుచున్నది. నాగసరపు సుబ్బరాయుడుగారికి రమా రమి రెండువేలు బాకీయుండఁగా నీశతకము వారికివ్యాసి యిచ్చి యా బాకీని తీర్చుకొనిరట.

సుబ్బారాయ శతకము వ్యాఖ్యస్తమైనది. ఇది నరసారావు పేట యందలి వైశ్య కులోత్తంసుడగు నాగసరపు సుబ్బరాయ శ్రేష్ఠిగారి కంకితముగా రచింపబడిన గీతశతకము - సుగుణ సముదాయ పున్నయ సుబ్బరాయ" యని మకుటము - సోదర కవులను, సుబ్బరాయశ్రేష్ఠి యాహ్వానించి

కు॥ అలసాని పెద్దనార్యం
డలఘుకవిత్వాబ్ధి గువ్వలాన్వయు సుగుణో
జ్జ్వలుఁ జెన్నయార్యమణి ని
స్తులుఁ జేసిన కథ మనఁ బ్రతోళిందనరన్.

అని యొక నీతి కావ్యము తన పేరుతో రచియింపుడని కోరెను - ఇంతవఱకు సాహిత్యలోకమున - అల్లసాని పెద్దన నేడు చాటు పద్యములుగా వాడుకలోనున్న గువ్వలచెన్న శతక పద్యములను జెప్పెనని తెలియదు. కాని యిది కవిపండిత లోకమున పరంపరాయాతముగా నచ్చుచున్నది. సోదరకవులును, తామిదివఱకే, కావ్యములు, నాటకము వ్రాసి, శతకము రచియింపక పోవుట తలచికొని, నీశతకమును సుబ్బరాయుని పేర రచించిరి - అందుకు వారిట్లు సమర్థించుకొనినారు.

గీ॥ కావ్యములకన్న మతి నాటకముల కన్న
శతకముల కెక్కుడుండు ప్రచార, మెల్ల
బాలురును స్త్రీలుఁ బామరుల్ పండితులును
నిచ్చలు పఠించి నేర్వనౌ నీతి యుంట

గీ॥ సుమతి పేరును, వేమనసూరి పేరు
గువల చెన్నయ పేరు బెక్కూరు వచింత్రు
శతక పద్యంబులఁదురీయ చరణములను
వారి నామంబు గల్గిన కారణమున -

ఈ కతకమునకు "సాలంకృత కన్యాదానము" అను పేర 87 పద్యములసమాన కవితాధారతో నవతారిక యొకటిగలదు. అందు కృతిపతి వంశోత్కర్ష తెలుపబడినది-ఇందలి కవితా ప్రౌఢిము ప్రాచీన కవులను దలపించును.

సీ. శ్రీమన్నగాత్మజా ప్రేమమయార్ధదే
హంబువాఁ డుక్షవాహంబువాఁడు
హరివిరించనసురే శార్చ్సుమాంఘ్రిప
ద్మంబువాఁ డద్రిసద్మంబువాఁడు
భక్త సంత్రాణాభియుక్తతా సక్తచి
త్తంబువాఁడ లఘువృత్తంబువాఁడు
పరపురాశర పురోత్కర జయోద్దురహరి
శరమువాఁ డహిరాజసరమువాఁడు

గీ. వీరభద్రాదికకుమార వీరవిసర
గురుతరానంద భరుఁడు శంకరుఁడు కరుణ
మత్కృతి కుమారికా మాన్య మహితకీర్తి
విభవసంతాన ధన్యఁగావించుఁగాత

సీ. ఏ సవిత్రి పవిత్ర దాసహృచ్ఛత్ర
సంచరచ్చంచరీకాంచితాత్మ
ఏ ప్రసువాప్రసూనేషు పంచేషుపా
తాసాధ్య సుధ్యుత్నవానుకూల

వీ జనయిత్రి విభ్రాజదోంకార నా
ద బ్రహ్మమునకు నిదానసీమ
వీమాత్మమణి సుధా ధామార్థ బింబక
ల్పిత కలాప ప్రభాసిత శిరస్క

గీ. ఆ నిజాశ్రిత జాతకల్పాగకల్ప
ఆ జగన్నేత్రి శాంకరి యఖిలదాత్రి
శిష్టరక్షణ కార్య ప్రకృష్ట చిత్త
మత్కృతీశ్వరు నిష్టాప్తిమనుచుఁ గాత

ఈ శతకమున నిష్టదేవతా స్తుతి, కవిస్తుతి, యుండుట విశేషము - కవిస్తుతిలో

(1) బద్దెనరపతి, వేమన,-భర్తృహరిని
సూరనను ధూర్జటిని బుధవీర వినుత
నీతి శతక కవీంద్రులనెఱిస్మరింతు
సుగుణ సముదాయ వున్నయ సుబ్బరాయ.

ఇందీనాటి వారికి తెలియని బద్దెనను, నుతించుటయే గాక వేమనను స్తుతించుట విశేషము - భర్తృహరి నీతి శతకము సంస్కృతములో నున్నది గావున తెలుగు కవులను మొదట స్తుతించుట సమంజసముగా నున్నది - సూరన-అనగా అడిదము

---

(1) ఈనాటి సాహితీవేత్తలకు, కళాశాలాధ్యాపకులకు, పండితులకు బద్దెన "నీతిశాస్త్ర ముక్తావళి" అను గ్రంథమును గూర్చి తెలియదు.

సూరన-ఈతని - రామలింగేశ శతకము లోకనీతి విలసితము - భూర్జటి శ్రీకాళహస్తీశ్వర శతకము నీతి భక్తిమహితము. ఇందు వలన సోదరకవులకు పూర్వ శతక కవులందలి భక్తిభావము వెల్లడి యగుచున్నది.

ఇందు, దాతృత్వము, దుష్టుడు, పరిభుధర్మము, దశ, జామాత, మనుష్యశక్తి, విద్యార్థి, పండితుడు, కవి, దాంభికదాత సత్యము, ధర్మము, అధర్మము, మాతపిత, సోదరులు, సోదరి - అను శీర్షికలు గలవు.

సుబ్బరాయ శతకమున పద్యములన్నియు నీతి బోధకములై నేడు పాఠశాలలలో పఠనీయ గ్రంథముగా నుండదగినది. ఇందలి పద్యములన్నియు నుదాహరింపదగినవే. మచ్చునకు నై దింటిని నుదాహరింతును.

గీ. దశయె పూజార్హమగుగాని తనువుగాదు
పీఠముననుండి కప్పముల్ పెద్దగాంచు
నాతడె పదచ్యుతినిం తృణమందలేడు ॥సుగుణ॥

గీ. అంబుధి బుధేంద్రుడంబుదంబగు కవీంద్రుం
డింతియేగాన భేదమిట్లైటిగి యర్థ
విధుల బుధవరులను గౌరవింపఁజెల్లు ॥సుగుణ॥

గీ. ఖడ్గధార లభింపఁగాఁగాని జయము
గవనధార లభింపంగఁ గవియొనర్చు
గజపతింద్రిప్పి పెద్దనకనఁడె జయము ॥సుగుణ॥

గీ. భాషపై లోకమాధారపడుటఁ జేసి
భాష సృష్టించుటఁ గవీంద్రు బ్రహ్మయంద్రు
శ్రుతిఁ "గవింకవీనా" మను సూక్తిలేదె ॥సుగు॥

గీ. వెన్నెలవయస్సు సైశ్వర్యమున్నిలువక
భ్రాంతిగల్గించి యుటికించు భావరథమఁ
బ్రాజ్ఞుఁడొటిగి చరింప నాపదలురావు ॥సుగు॥

ఈ శతకాంతమున "బాణలోకాబ్జ భవశీతభానుసంఖ్య నొసఁగు నాంగ్లేయ సమరచియించి" అని యుంటచే 1935 సంవత్సరమిది రచింపఁబడినది. పెద్దవారగు (శ్రీ) వేంకట సుబ్బరాయ కవి శతావధానిగారు 1932 స్వర్గస్థులైరి. (శ్రీ) వేంకటరమణ కవీంద్రులీ శతకమును వ్రాసిరి.

స్వరూప స్వభావములు

(శ్రీ) మిన్నికంటి గురునాధశర్మగారు సోదరకవుల శతావధాన గ్రంథములకు వ్రాసిన 'పరిచయము' ననుసరించి వ్రాయుచున్నాను.

"వేంకటసుబ్బరాయ కవి మిక్కిలి చక్కని వాడు. జాళువా పసిఁడి చాయ మేను, పాలుగారు మొగము, చెంపకు చేరెడు కన్నులు-కంగున మ్రోగాయు కంఠధ్వని. మెలి తిరిగిన మీసములు మిల మిలలాడ, చిఱునవ్వు కాంతులు చిందులాడ, నిద్దంపు చూపులు నిగ నిగలాడ, హస్తకంకణము నందలి

యున్నవ గంట అల్లలనాడ, స్నిగ్ధ గంభీర నిర్ఘోషముగ వీరు
వ్యసంగములు చేయునవ్వుడు, శ్రోతలు - తన్మయులై విను
చుందురు"

-అనుష్ఠాన పరత్వము-

వేంకటసుబ్బరాయ కవి గారిట్టి సౌందర్య వంతులయ్యు, యౌవనమున బ్రహ్మచర్య వ్రతదీక్ష సాగించిరి - సంధ్యావంద నాది నిత్య కర్మల నెప్పుడు నేమఱువారు కారు - వారు గొప్ప జపిలులు - వారేదో మంత్రజపము వలననే, ఇట్టి లోకోత్తర మైన ధారణాశక్తి, కవితాశక్తి గలిగి యుండిరని యందఱి నమ్మకము-యౌవనమున సౌందర్యవంతులై శృంగారరసమును వ్యవంచింప చేయుగల కవులైనను, వ్యవరాఖ్యునివలె, వారు నియమ పరతంత్రులగుటచేత -

గీ॥ "వాని చక్కదనము వైరాగ్యమునఁ జేసి
కాంక్షసేయు జార కామినులకు
భోగబాహ్యమయ్యె"

అని పెద్దన నూక్తికి కార్కాణమై నిలిచిరి -

వేంకట సుబ్బరాయకవిగారు తమ జీవితమున పై నియమములన నుష్ఠించుట చేతనే-ఆశుకవిత లభ్యమైనదని, యొకసారి వారే తెలిపియున్నారు.

వారు బావట్లలో శతావధానము చేయుచుండగా నొకరు ఆశుకవిత్వ మీ జన్మమున మీకెట్లు సంభవించినది? అని ప్రశ్న వేసిరి. అపుడు సోదరకవులిట్లు సమాధానము చెప్పిరి.

సీ. తనకన్న పెద్దలౌ ఘనమతులను గాంచి
గౌరవించిన పుణ్యకర్మ మొకటి
విద్యార్థులకు నర్హ విద్యలనెఱిగించి
కైకొన్నదౌ పుణ్యకర్మమొకటి
తల్లిదండ్రులకన్న దైవముల్ లేరంచు
గణుతిచేసిన పుణ్యకర్మమొకటి
అల శారదాదేవి నతిభక్తిగొలుచుచుఁ
గైజోతలిడు పుణ్యకర్మమొకటి

గీ. కలసిమెలసిన నీభువిగలుగు వేళ
నాశుకవనము లభియించు నందురట్టి
కవిత యనమాటమాత్రంబె చవులుగురిసి
సరసులకు వశ్యమంత్రమై సారునించు.

సోదరకవుల ఆశుకవితాశక్తి కైవదత్తము,

దాతృత్వము

సోదరకవులకు నిష్టాపరత్వమేగాక దాతృత్వము నుండెడిది. అది కవులలో నా కాలమందేగాక యీ కాలమందును లేదు. వేలు గడించుచున్నను కవులకు దాతృత్వము పూజ్యము. ఒకసారి

వేంకట సుబ్బరాయ కవిగారికి జ్వరము నయముచేసినందుకు వైద్యుడు వీల్చారి కాపురస్థుడగు వినుకొండ రామాచార్యుల గారికి నూతన వస్త్రములు బంగారు ముద్రలు పెట్టిరి. దీనిని కేవలము వైద్యకట్నమనలేము. ఇది వారి యౌదార్య గుణమును వెల్లడించును. వీరు కొందఱు శిష్యులకుఁ జదువుచెప్పిరి. ఓంకారము గురవరాజను శిష్యునింటనే యుంచుకొని చదువు చెప్పిరి. వీరిని చూచుటకు వచ్చువారి కింటనే భోజనాది సదుపాయములు.

సుబ్బరాయ కవిగారు తన నలువదియేఁటవ యేట 29-3-1932 తేదిని కీర్తిశేషుడయ్యెను. ఆసందర్భమున, శ్రీ మిన్నికంటి గురునాథశర్మ గారు వ్రాసిన పద్యములను రెండింటి నుదాహరించుచున్నాను.

సీ. కచ్చేనేకాని నిక్కమునకు నీసాంది
తికి జిచ్చవడకున్న ధీరుఁ డెవఁడు
వాదంబునకెగాని వాస్తవంబునకు నీ
యాశువుం గని తృప్తినందఁ డెవఁడు
ఆరసికతంగాని, యఖిలాంధ్ర విషయంబు
నందు నిస్మేచ్చని యాతఁ డెవఁడు
చాటునఁనేగాని, సమ్ముఖమున నము
స్కారంబనని ధైర్యశాలి యెవఁడు

గీ॥ అమ్మహామహోపాధ్యాయు నంతవాని
నాశుకవితలో నలరించి "యాశుకవి శి
ఖామణి" యటన్న బిరుదంబు గాంచినట్టి
నుబ్బరాట్కవి కీర్తి శేషుండవైతె -

క॥ అప్పకవికున్న భావము
తప్పని చెప్పుటకు నాశుధార తలఁచియే
కొప్పరపుంగవియై తా
నప్పని దీర్చుకొనిపోయె నాంధ్యులు వగవన్ -

సోదరుడగు వేంకటరమణ కవియు, నావెనుక మరియొక సోదరుడగు బుచ్చిరామ కవితో కలిసి, యాశుకవితా సభలు పాగించి తే 21-3-1942 గతించెను -

అయినను సోదరకవుల యశస్సు నేటి వఱకు నిలిచియే యున్నది -

-బుచ్చిరామకవి-

బుచ్చిరామకవి క్రీ. శ. 1892లో జన్మించి, చిన్నతనమున యాశుకవితావధానములు చేయదగిన సామర్థ్యము సంపాదించెను - అయినను, సోదరకవులవధాన సభల కేగునపుడు పాడి పంటగల, తమ యింటివద్ద రక్షణగా సోదరు డుండవలెనని యాతని కొప్పరములో నివసింపజేసినారు. పంగిడిగూడెము

శతావధాన సందర్భమున-బుచ్చిరామకవి ప్రసంగము రాగా సోదరకవులిట్లు చెప్పినారు.

.మ. ప్రకటప్రజ్ఞ శతావధానములొనర్పంగా మహాశుప్రబం
ధకవిత్వంబున బండితస్తుతుల నొందంగాదగెన్ బుచ్చిరా
మకవిఖ్యాతుడు మత్సహోదరుడు-క్షేమస్ఫూర్తియై గేహర
క్షకునేడుండెను ధామసీమనయవాసా!బాలకృష్ణాహ్వయా

బుచ్చిరామకవి-క్రీ. శ. 1954, మద్రాసున-ఆంధ్రమహా సభలో, సోదరకవుల యాశుకవిత్వమును స్మరింపజేయు నాశు కవిత జెప్పిసమ్మానమును బడసెను-మఱి రెండు మూడు సంస్థల వారిచే, గౌరవింపబడెను. అప్పటికి, సోదర కవులు మదరాసులో నలువదేండ్లక్రింద చేసినప్పుడున్న వారిలో వృద్ధులలో జీవించియుండు టచే-వీరికా సత్కారాదికము జరిగినది. (1) వీరు 29-5-1956 లో గతించిరి.

కొప్పరపు సీతారామ ప్రసాదరావు

ఈతడు వేంకట సుబ్బాయకవిగారి యేకైక పుత్రుడు ఈతడు 21-2-1950 తేదీని గుంటూరిలో అష్టావధానముచేసి

---

1 ఆనాడు నేను మదరాసులో విశ్వ విద్యాలయప్రమున - ఆంధ్రభాషా శాఖాధ్యక్షుడనుగా నుండెడివాడను-బుచ్చిరామ కవిగారి సభలన్నిం టికి నేనే యధ్యక్షుడనై కొప్పరపు సోదరకవుల ప్రతిభా విశేషములను గూర్చి యుపన్యసించితిని.

తనతండ్రి కీర్తిని నిలిపెను. ఈ విషయము నింతకుముందే ప్రస్తా
వించితిని. చూ. అయిదవ ప్రకరణము.

వేంకటరమణ కవిగారి పుత్రుఁడు మల్లి కార్జునరావు చిన్న
తనమునఁ నే అవధానము లొనర్చుచు సీతారామ ప్రసాదుతో
కలిసి జంటకవులుగా ప్రవర్తించిరి. కాని దైవమోర్వక మల్లికా
ర్జునరావును చిన్నతనమందే కొనిపోయెను.

ఆంధ్ర మహాజనుల యాదరాభిమానములున్నచో కొప్ప
రపు సోదర కవుల విపుల జీవిత చరిత్రను – కవితా సమీక్షను
నందింప గలనని విన్నవించుచు, నీ యాశుకవి చక్రవర్తుల
యద్భుత చరిత్రము ముగించుచున్నాను.

కొప్పరపు సోదరకవు లాంధ్ర వాఙ్మయాకాశమునజ్యోతి
ర్మయులై ప్రకాశించుచున్నారు.



జూపిటర్ ప్రింటింగు ప్రెస్, ఆరండల్ పేట, గుంటూరు-2 ఫోన్ 21907

మనవి

ఈ గ్రంథము పలువురి ధన సహాయముతో ముద్రిత మైనది. ఈ గ్రంథ ప్రతుల మూలమున లభించు ద్రవ్య మును శ్రీ కొప్పరపు సోదర కవుల తైలవర్ణ చిత్రములను కొప్పరపు కవులకు పెట్టని దుర్గమని నాఁడు ప్రసిద్ధి వహిం చిన గుంటూరు పట్టణమున నెలకొల్పుటకును ఉత్తరోత్తర వారి రచన లేవైన లభించిన యెడల వానిని ముద్రించు టకును వినియోగింప నెంచితిమి గనుక ప్రభుత్వము వారు గ్రంథాలయాధ్యక్షులు, అభిమానవంతులు, మాకృషికి సాధ్యమైనంత వరకు తోడ్పడ ప్రార్థితులు.

ప్రకాశకులు.

విజ్ఞప్తి

1963 సంవత్సరమున కొప్పరపు కవుల శతావధానముల నెల్ల నొకచో చేర్చి ముద్రించితిని. అప్పటికి సంగము జాగర్లమూడి శతావధానము నాకు లభింపలేదు. దాని నివల శ్రీ కోగంటి దుర్గామల్లికార్జునరాయకవిగారు శ్రీ కొత్త భావయ్య చౌదరిగారి వద్దనుండి ఆ శతావధాన పద్యములు సేకరించి ప్రకటించి వాఙ్మయమున కెంతయో మేలుచేసిరి. అందు సీసపద్యములే పది గలవు. పృచ్ఛకులు 52 మంది. ఇది కొప్పరపు కవుల ధారణాశక్తి యెంతగలదో వెల్లడించును. ఈ అవధానమున వివిధ వృత్తములేగాక ఒకదండకమును గలదు. ఈ అవధానము 18-5-1910 జరిగినది. ఆ పద్యముల విమర్శకాగ్రేసర శ్రీ కొత్త భావయ్య చౌదరిగారు నేటివఱకు తమకడ జాగ్రత్తగానుంచి ప్రకటింపఁజేసిరి. వీరి సహృదయత ఎంతయు కొనియాడఁదగినది. కొప్పరపు సోదర కవులు హైదరాబాదు మున్నగుచోట్ల జరిపిన సంపూర్ణ శతావధాన పద్యము లెవరికడనైన నున్నచో వారు వెల్లడించిన భాష కెంతయో తోడ్పడిన వారగుదురు. ఇట్టి సోదర కవుల జీవిత చరిత్ర లేకపోయెనే యని నేను చాల చింతించుచుండ శ్రీనిడదవోలు వేంకటరావుగారు నియోగి సంస్వస్వము ఉపోద్ఘాత ఖండమున వ్రాసినది కంటఁబడినది. నేను వెంటనే వారికి కొప్పరపు కవుల శతా

వధానము జరిగి జీవిత చరిత్ర వ్రాయఁ గోరితిని. వారు దయతో వ్రాసి వంపిరి వారికెంతయు కృతజ్ఞుఁడను.

గ్రంథ మచ్చొత్తించుటకు విరాళము లొసంగిన యుదార హృదయులకు నమస్కారములు.

ఎనుబదేఁడ్లకు పైబడిన వయస్సును నేత్రావరోధ మును లెక్కసేయక విరాళములు సేకరించి యచ్చొత్తించి ప్రకటింప గలిగితిని. ఉభయభాషాప్రవీణాద్యనేక బిరుదాం చితులగు బ్రహ్మశ్రీ మిన్నికంటి గురునాథశర్మగారి అంద దండలు లేనిచో నేనీ పుస్తకమును ప్రకటింపగలిగియుండెడి వాడనుగాను, వారు వెనుక కొప్పరపు కవుల శతావధాన ముల ప్రకటించుటలోను ఎంతయో తోడ్పడిరి. ఈ గ్రంథ మును ప్రకటించుటలోను నూతనాంశముల నెన్నిటినో చేర్చియు ప్రూఫులు దిద్దియు ఎన్నివిధాలనో సాయపడిరి. వారి పని మానుకొనియు నాకు చేదోడువాదోడుగా నుండిరి. వారి ఋణము నేను తీర్చుకోలేను. ఒక్క నమస్కారము చేసెదను.

నేను కోరినంతనే "ఒకటి రెండు మాటలు" వ్రాసి యిచ్చిన శ్రీ గుండశరపు లక్ష్మీనారాయణ M. A. గారికి, నా నమస్కారములు.

ఇట్లు

పెనుగుదురుపాడు
15—3—1973


విధేయుడు,
కుంటముక్కల వేంకట జానకీ రామశర్మ.

విన్నపము

హైదరాబాదు నియోగి మహాసభవారి పక్షమున ప్రకటితమైన నియోగి సర్వస్వము ఉపోద్ఘాత ఖండము ప్రథమ భాగములో కొప్పరపు సోదర కవులం గూర్చి అతిసంగ్రహముగా దెలిపితి దానిని శ్రీ కుంటముక్కల వేంకట జానకి రామశర్మగారు తిలకించి సోదర కవుల శతావధానములు నాకంపి విపులముగా వారిచరిత్రను వ్రాయవలసినదనియు, నేను దానిని ముద్రింపింతుననియు పద్యములతో జాబు వ్రాసిరి. అందు చివరి పద్యము

ఆ॥ నీవు లక్ష్మికాంత నిలయంబు ధనధాన్య
పుత్ర పౌత్ర మిత్ర భోగభాగ్య
భృత్య బంధు వితతి నిత్యకళ్యాణము
పచ్చతోరణమయి ప్రబలుగాత

అని వ్రాసిరి. నేను వారి యాదేశానుసారము దీనిని వ్రాసితి. వారు ఆంధ్ర భగవద్గీత పద్యకావ్యము సావిత్రి సత్యవతీయ నాటకమును వ్రాసిరి.



BCJ

PJSA115B126

BC

మువసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	PJSA115B126
పుస్తకం పేరు	కొప్పరపుసోదరకవులచరిత్ర
తారీఖు	27 March 2025
ముందు అట్ట	
వెనుక అట్ట	
మొత్తం పేజీలు	163
పెద్ద సైజు పేజీలు	
ఖాకీ పేజీలు	
లేవి పేజీలు	1 to 4
తయారు చేసినది	
పేజీలు విడదీసినది	
స్కాన్ చేసినది	prathyusha
పరీక్ష చేసినది	
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good